ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ fb.com/vaartha
Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
15-3-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 44 పేజీలు: 10+4 వెల: 6.50

గొర్రెల కుంభకోణం కేసు: మరో ఇద్దరు ఉద్యోగుల అరెస్ట్ 2లో

18 ఓటిటిలపై కేంద్రం నిషేధం 5లో

## యేడాదిలో పెరిగిన భారతీయుల సగటు ఆయుష్షు

### ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి సూచి నివేదిక



**న్యూఢిల్లీ, మార్చి 14:** 2022లో భారతీయుల సగటు ఆయుర్దాయం ప్రస్తుతం 67.7 సంవత్సరాలని, ఇది అంతకుముందు యేడాది సగటు ఆయుర్దాయం 62.7 సంవత్సరాలని ఐక్యరాజ్య సమితి మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ) పేర్కొంది. అలాగే 12 నెలల కాలంలో దేశంలో స్థూల జాతీయ ఆదాయం 6.3 శాతం వృద్ధి చెంది 6,951 డాలర్లకు పెరిగిందని ఆ నివేదికలో పేర్కొన్నారు. అలాగే పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య కూడా హెచ్‌డిఐ అంచనా వేసిన దానికంటే 12.6 శాతానికి పెరిగిందని ఆ నివేదికలో పేర్కొన్నారు. మొత్తంమీద.. మానవ అభివృద్ధి సూచిక 2022లో 0.644గా స్కోరు నమోదైంది. 2023-24లో 'బ్రేకింగ్ ది గ్రిడ్‌లాక్: రీఇమేజినింగ్ కోఆపరేషన్ ఇన్ పోలరైజ్డ్ వరల్డ్' నివేదిక ప్రకారం ఐక్యరాజ్య సమితిలోని 193 దేశాల్లో భారత్ 134 ర్యాంక్‌గా నిలిచింది. తద్వారా మధ్యస్థ మానవ అభివృద్ధి కేటగిరిలో పైవిధంగా స్థానాలు దక్కించుకుంది.

దేశ మానవ అభివృద్ధి సూచిక 2022లో అంతకుముందు సంవత్సరంకన్నా గణనీయంగా పెరుగుదల కనిపించింది. ఇది అంతకుముంద సంవత్సవాల్లో నిలకడగా ఉండింది. 1990లో భారదేశ మానవ అభివృద్ధి సూచిక 0.434గా ఉండగా మూడు దశాబ్దాల తర్వాత 2022 సంవత్సరం నాటికి సానుకూల మార్పు చెంది 48.4 శాతంగా నమోదు చేసింది. మానవ అభివృద్ధికి సంబంధించి ప్రాధనంగా మూడు కోణాలు.. సుదీర్ఘ, ఆరోగ్యకర జీవన విధానం, విద్యకు గల సానుకూల అవకాశాలు, మెరుగైన జీవన ప్రమాణాలపై హెచ్‌డిఐ సగటు విజయాల అంచనాలను సూచిస్తుంది.

గత కొన్నేళ్లుగా మానవ అభివృద్ధిలో భారతదేశం అద్భుతమైన ప్రగతిని సాధించింది. 1990 నుంచి జీవించే ఆయుర్దాయం జననాలరేటు 9.1గా నమోదైంది. అలాగే పాఠశాలకు వెళ్లే బాలల సంఖ్య కూడా 4.6 సంవత్సరాలకు పెరిగిందని ఐక్యరాజ్య సమితి దేశ అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన ప్రతినిధి కైట్లిన్ వియెసెన్ తెలిపారు. అలాగే దేశ స్థూల జాతీయ ఆదాయం కూడా దాదాపు 287 శాతానికి పెరిగిందన్నారు.



గురువారం వన్ నేషన్, వన్ ఎలక్షన్ నివేదికను రాష్ట్రపతి ముర్ముకు అందజేస్తున్న రామ్‌నాథ్ కోవింద్. చిత్రంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, అజాద్

## 'జమిలి' జటిలమే!

### రాజ్యాంగంలోని ఐదు ఆర్టికల్స్‌కు సవరణ అవసరం

**ఉమ్మడి ఓటర్ల జాబితా కూడా ఉండాలి**

**రాష్ట్రపతికి సమర్పించిన నివేదికలో కోవింద్ కమిటీ**

**న్యూఢిల్లీ, మార్చి 14:** 'ఒకే దేశం..ఒకే ఎన్నికలు' పేరిట దేశంలో అన్ని రకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ నేతృత్వంలోఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను >>2

# 100 రోజుల్లో '5' పూర్తి



### ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంపు

### ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

### 200 యూనిట్లలోపు విద్యుత్ ఫ్రీ

### ఆర్థిక, ఇరిగేషన్‌పై శ్వేత పత్రాలు

### ఇదీ కాంగ్రెస్ విజయయాత్ర: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి14:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి శుక్రవారం(మార్చి 15) నాటికి వంద రోజులు పూర్తవుతున్నాయి. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి డిసెంబర్ 7వ తేదీన అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు వంద రోజుల పాలన సాగింది. ఈ సందర్భంగా సిఎం కార్యాలయం ఓ నోట్‌ను విడుదల చేసింది. రేవంత్ సిఎంగా బాధ్యతలు తీసుకున్న తొలిరోజున ప్రగతి భవన్ ముందున్న కంచెను తొలగించి మహాత్మాగాంధీ జ్యోతిభా పూలే వేదికగా ప్రజావాణి కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రతివారంలో రెండు రోజులు ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు చెప్పుకునే అవకాశం కల్పించింది. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కంకణం కట్టుకుంది. విధ్వంసానికి గురైన వ్యవస్థలను ఒక్కటొక్కటిగా చక్కదిద్దుతూనే మొదటి వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేసింది. డిసెంబర్ 28 జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టింది. గ్రామ సభల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అధికారం చేపట్టిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించింది. ఇప్పటికే దాదాపు 23 కోట్ల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. మహాలక్ష్మి పథకంలో కేవలం రూ.500లకు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే పథకాన్ని అమలు చేసింది. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత గృహ విద్యుత్‌ను అందించే గృహ జ్యోతి పథకం ప్రారంభించింది. 200యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికీ జీరో బిల్లు జారీ చేసింది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించింది. రూ.22,500 కోట్లతో 4,50,000 ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అర్హులైన నిరుపేదలకు సొంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు రూ.5లక్షల ఆర్థిక సాయం అందించనుంది. గూడు లేని వారికి ప్రభుత్వ >>2


## రాష్ట్రంలో ప్రధాని రెండు రోజుల పర్యటన

### నేడు మిర్జాలగూడ నుంచి మల్కాజిగిరి క్రాస్ రోడ్ వరకు రోడ్ షో



**హైదరాబాద్, మార్చి 14 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలంగాణలో రెండు రోజులు పాట పర్యటించారు. ఈ పర్యటనకు సంబందించిన షెడ్యూల్ ఖరారు అయింది. శుక్రవారం, శనివారం రాష్ట్రంలో పర్యటించి పార్టీ శ్రేణుల్లో జోష్ నింపనున్నారు. లోకసభ ఎన్నికల ప్రచారం కోసం శుక్రవారం రాష్ట్రానికి రానున్నారు. కేరళ నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానశ్రయానికి శుక్రవారం సాయంత్రం 4.50గంటలకు ప్రధాని చేరుకోనున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా మల్కాజిగిరికి వెళ్లనున్నారు సాయంత్రం 5.15గంటల నుంచి 6.15గంటల వరకు మిర్జాలగూడ నుంచి మల్కాజిగిరి వరకు 1.2 కిలోమీటర్ల మేర మోడి రోడ్ షో నిర్వహించనున్నారు. రోడ్ షో అనంతరం రాజ్‌భవన్‌కు చేరుకుని బస చేయనున్నారు. కాగా మల్కాజిరిగిలో రోడ్ షోకు సంబంధించి పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మిర్జాలగూడ నుంచి మల్కాజిగిరి క్రాస్ వరకు గంటకుపైగా రోడ్ షో నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 10.45 >>2

## కొత్త ఎన్నికల కమిషనర్లుగా సుఖ్‌బీర్ సంధూ, జ్ఞానేశ్ కుమార్



**న్యూఢిల్లీ, మార్చి 14:** కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రధాని మోడీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ గురువారం సమావేశమైంది. కొత్త ఎన్నికల కమిషనర్ల ఎంపికపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రాకముందే, కమిటీ సభ్యుల్లో ఒకరైన కాంగ్రెస్ నేత అధీర రంజన్ చౌధరి పేర్లను బయటపెట్టారు. ఈసీలుగా మాజీ అధికారులు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్‌ను ఎంపిక చేసినట్లు మీడియాకు వెల్లడించారు. నూతన ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంశాఖ కార్యదర్శి, సిబ్బంది, శిక్షణ వ్యవహారాలశాఖ కార్యదర్శి సభ్యులుగా ఉన్న సెర్చ్ కమిటీ ప్రతిపాదిత పేర్లతో జాబితాను రూపొందించింది. అనంతరం మోడీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ సమావేశమై దీనిపై చర్చించింది. ఈ భేటీ అనంతరం అధిర్ మీడియాతో మాట్లాడుతూ 'కమిటీలో ప్రభుత్వానికే మెజార్టీ ఉంది. తొలుత నాకు 212 పేర్లను పంపించారు. సమావేశానికి 10 నిమిషాల ముందు ఆరుగురు పేర్లను చెప్పారు. చివరకు పంజాబ్‌కు చెందిన సంధూ, కేరళకు చెందిన జ్ఞానేశ్‌ను ఎంపిక చేశారు. ఇది ఏకపక్షమని నేను చెప్పను. కాకపోతే ఈసీల ఎంపికకు అనుసరిస్తున్న ప్రక్రియలో లోపాలున్నాయి. ఎంపిక కమిటీలో సిజెఐ సభ్యులుగా ఉండాలి' అని ఆయన పేర్కొన్నారు. గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ఎన్నికల సంఘంలో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. ఇదిలా ఉండగా, ' కేంద్ర ఎన్నికల కమిషనర్', 'ఎన్నికల కమిషనర్'ల నియామక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని మినహాయించడాన్ని సవాల్‌చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరపనుంది.




## 'బాండ్ల'లో సింహభాగం బిజెపిదే

### వెల్లడించిన ఎన్నికల కమిషన్

**న్యూఢిల్లీ, మార్చి 14:** ఎలక్టోరల్ బాండ్లు ఏపార్టీకి ఎవరెవరు ఇచ్చారన్న పారదర్శక వివరాలు వెల్లడికావాల్సిందేనని అభిప్రాయపడిన సుప్రీంకోర్టు బాండ్లను రద్దుచేస్తూ తీర్పు చెప్పడం, ఆపై ఇప్పటివరకూ వచ్చిన బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరచాలన్న ఉత్తర్వులను అనుసరించి ఎన్నికల సంఘం మొత్తంబాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లోప్రకటించింది. అత్యధికంగా గ్రాసిం ఇండస్ట్రీస్; మేఘా ఇంజనీరింగ్, పిరమల్ ఎంటర్‌ప్రైజెస్, అపోలో టైర్స్, లక్ష్మీమిట్టల్, ఎడెల్విసిస్, పివిఆర్, కెవెంటర్, సులావైన్, వెల్‌స్పన్, సన్‌ఫార్మా వంటి సంస్థలుఎక్కువగా ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసినట్లు వెబ్‌సైట్ వివరాలను బట్టి తెలుస్తోంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించి భారతీయ స్టేట్‌బ్యాంకు నివేదించిన ఎన్నికల బాండ్ల పూర్తి వివరాలను ఎన్నికల సంఘం గడువులోపే వెల్లడిస్తుందని సిఇసి రాజీవ్‌కుమార్ వెల్లడించిన సంగతి తెలిసిందే. అనుకున్నట్లుగానే గురువారం మొత్తం బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. బాండ్లలో అత్యధికంగా భారత రాష్ట్రసమితి, ఎఐఎడిఎంకె,భారతీయ జనతాపార్టీ, అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు,మహారాష్ట్రలోని శివసేనరాజకీయ పార్టీ,తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, డిఎంకె పార్టీ, జనతాదళ్ సెక్యూలర్, శరద్‌పవార్ ఎన్సీపీ, అఖిలభారత తృణమూల్‌కాంగ్రెస్ పార్టీ, సమాజ్‌వాదిపార్టీ అధ్యక్షుడు,ఆమ్ ఆద్మీపార్టీ వంటి ప్రముఖ పార్టీలన్నింటికీ అందాయి. వీటిలో ఎక్కువగా ఎబిసి ఇండియా, అక్రోపోలీస్ మెయింటెనెన్స్, ఎస్సెల్ మైనింగ్, హైస్ట్రీట్ క్రూయిసెస్, ఇన్నోసెంట్ మర్చండైజ్, మేఘా ఇంజనీరింగ్,ఎంఎస్‌పిఎల్ లిమిటెడ్, ఓంకార్ వెంచర్స్, పటేల్ హైవే మేనేజ్‌మెంట్, ఫిహెచ్‌ఎల్‌ఫిన్‌వెస్ట్, పిరమల్ ఎంటర్‌ప్రైజెస్, పిరమల్ కానయపిటల్ హౌసింగ్ ఫైనాన్స్, టెక్స్‌పోర్ట్ క్రియేషన్స్, స్కైవరల్డ్ డవలపర్స్ వంటివి ఉన్నాయి. పెర్ల్‌గ్లోబల్ ఇండస్ట్రీస్, ప్రేమ్‌చంద్‌గోధా, పిఆర్ఎల్ డెవలపర్స్,వర్ధమాన్ టెక్స్‌టైల్స్,ముత్తూట్ ఫైనాన్స్,పెగాసస్ ప్రాపర్టీస్, సుప్రీం ఇండస్ట్రీస్,వేదాంత లిమిటెడ్,బజాజ్ ఆటో, బజాజ్‌ఫైనాన్స్,భారతి ఎయిర్‌టెల్ లిమిటెడ్, ఫినోలెక్స్ కేబుల్స్,లక్ష్మీనివాస్ మిట్టల్,నవయుగ ఇంజనీరింగ్‌కంపెనీ,ఎడెల్వీస్‌గ్రూప్‌సంస్థలు ఎక్కువగా ఎన్నికలబాండ్లు కొనుగోలుచేసినట్లు తేలింది. బాండ్లకొనుగోళ్లలో ఎక్కువగా మెగా ఇంజనీరింగ్ సంస్థ కొనుగోలుచేస్తే పార్టీలపరంగా అత్యధికంగా 80% బాండ్లు భారతీయ జనతాపార్టీకే వెళ్లాయి. బాండ్ల మొత్తంలో పదివేల రూపాయలనుంచి లక్ష రూపాయలు,పదిలక్షలు, 20 లక్షలు, కోటిరూపాయల చొప్పున కూడా కొన్ని సంస్థలు కొనుగోలుచేసాయి. బాండ్లకొనుగోళ్లు కూడా ఎక్కువగా 2019 ఏప్రిల్ 12వ తేదీనుంచి అదే నెల 16వ తేదీవరకూ అత్యధికంగా ఎస్‌బిఐ బాండ్లను జారీచేసినట్లు నివేదికలను బట్టి తెలుస్తోంది.

## టెట్ నోటిఫికేషన్ జారీ

**27 నుంచి ఏప్రిల్ 10 వరకు దరఖాస్తుల స్వీకరణ**


**మే 20 నుంచి జూన్ 3 వరకు పరీక్ష**

**సీబీటీ విధానంలో పరీక్ష నిర్వహణ**

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)కు నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. టెట్-2024కి సంబంధించిన పూర్తి వివరాలు ఈ నెల 20 నుంచి పాఠశాల విద్య శాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని పాఠశాల విద్య కమిషనర్ గురువారం ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. పరీక్షను సీబీటీ విధానంలో నిర్వహించనున్నారు పరీక్షలను మే 20 నుంచి జూన్ 3 వరకు నిర్వహించనున్నట్టు కమిషనర్ పేర్కొన్నారు. టెట్ నోటిఫికేషన్ జారీ కంటే కొద్ది గంటల ముందుగానే గురువారం రాష్ట్రంలో టెట్ పరీక్షను నిర్వహించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కొద్ది రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇకపై రాష్ట్రంలో ఏడాదికి రెండుసార్లు టెట్ పరీక్షను నిర్వహిస్తామని చెప్పిన మాట ప్రకారం రాష్ట్రంలో టెట్ నిర్వహణకు రాష్ట్ర సర్కార్ ఆమోదం తెలుపుతున్నట్టు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. టెట్ పరీక్షకి సంబంధించిన నోటిఫికేషన్ నేడు(శుక్రవారం) జారీ చేయాలని భావించినప్పటికీ ..కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను నేడు(శుక్రవారం) చేస్తున్నందున గురువవారం సాయంత్రమే టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. టెట్ పరీక్షను మే నెలల 20 నుంచి జూన్ 3 మధ్యలో నిర్వహించాలని నిర్ణయించారు. టెట్ పరీక్షను నిర్వహించిన అనంతరం జులై 17 నుంచి 31 వరకు డీఎస్‌సీని నిర్వహిస్తారు. డీఎస్‌సీ కంటే ముందుగానే టెట్‌ను నిర్వహిస్తే డీఎస్‌సీ రాసే వారికి ఉపయోగకరంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో డీఎస్‌సీ కంటే ముందుగానే టెట్‌ను నిర్వహిస్తున్నారు.

## మరో ఇద్దరు బిఆర్ఎస్ అభ్యర్థులు





### మల్కాజ్‌గిరి-రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్-ఆత్రం సక్కు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి14:** రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం బిఆర్ఎస్ మరో రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానానికి పార్టీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డిని,ఆదిలాబాద్ లోక్‌సభ స్థానానికి ఆత్రం సక్కును ఖరారు చేశారు. ఈ మేరకు పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వీరిద్దరి పేర్లను ప్రకటించారు. గురువారంనాడు ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గం ముఖ్యనేతలతో అధినేత సమావేశమయ్యారు. చర్చల అనంతరం అభ్యర్థిని ప్రకటించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ నుంచి నగేశ్ పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఈసారి టిక్కెట్ ఆత్రం సక్కుకు ఇస్తామని కెసిఆర్ గతంలోనే హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో నగేశ్ బజెపిలో చేరి టిక్కెట్ దక్కించుకున్నారు. దీంతో ఆత్రం సక్కుకు మార్గం మరింత క్లియర్ అయింది. మల్కాజ్‌గిరి నియోజకవర్గం నుంచి బిజెపి తరఫున మాజీ మంత్రి ఈటల రాజేందర్ పోటీ చేస్తున్నారు. ఉప్పల్ టికెట్ దక్కకపోవడంతో లక్ష్మారెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 11 లోక్‌సభ స్థానాలకు బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించినట్లయింది.

## ఇంకా తేలని 'గెలుపు గుర్రాలు'

### కాంగ్రెస్ ఎంపి అభ్యర్థుల ఎంపికకు ఆచితూచి అడుగులు

**హైదరాబాద్, మార్చి 14,ప్రభాతవార్త :** తెలంగాణలో లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ ఆచితూచి అడగులు వేస్తున్నది. బరిలో నిలిపే అభ్యర్థిపై నాయకులలో భిన్నాభిప్రాయం ఉండకుండా ఏకాభిప్రాయసాదన కోసం నేతలతో చర్చలు జరుపుతున్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షితోపాటు అఖిలభారత కాంగ్రెస్ రోహిత్‌చౌదరి,మన్సూర్అలీఖాన్, విష్ణునాగ్‌లు అన్నిచోట్ల గెలుపు గుర్రాలను బరిలో నిలిపేందుకు ప్రయత్నాలు చేసున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 13 నుంచి 14 పార్లమెంటు సీట్లుగెలుచుకోవాలని ఏఐసిసి ఆశిస్తున్నది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కూడాఏఐసిసి నమ్మకాన్నినిలుపుకొనేందుకు బిఆర్ఎస్,బిజెపితో సహా ఏ రాజకీయ పార్టీ నుంచి నేతలు వచ్చినా వెంటనే ఆహ్వానం పలుకుతున్నారు. హైదరాబాద్ పరిధిలో అసెంబ్లీసీట్లు గెలుచుకోని కాంగ్రెస్ ఎలాగైనా ఇక్కడ లోక్‌సభ ఎన్నికల్లో పట్టుసాధించాలని యోచిస్తున్నది. ఇతర పార్టీల నుంచి వచ్చే బలమైన అభ్యర్థులను అవసరమైతే అభ్యర్థిగా నిలుపాలని కూడా టిపిసిసి వ్యూహ రచన చేసున్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చి మూడు నెలలు అయింది. గ్యారెంటీలు అమలు చేయడంతో ప్రస్తుతం కాంగ్రెస్‌కు వాతావర్ణం అనుకూలంగా ఉందని నమ్ముతున్న అనేక మంది నాయకులు సులభంగా గెలిచి లోక్‌సభ గుమ్మం తొక్కవచ్చని పోటీ పడుతూ ముందుకు వస్తున్నారు. కాంగ్రెస్‌లో ప్రజాస్వామిక భావాజాలం అధికంగా ఉండటంతో ఎంపిక చేసిన ప్రతి అభ్యర్థివిషయంలో భిన్నాభిప్రాయం వ్యక్తం అవుతున్నది. గాంధీభవన్‌లో బుధవారం అభిప్రాయాలు తీసుకున్న దీపాదాస్ మున్షి జూబ్లిహిల్స్‌లోని సిఎం ఇంటిలో సమావేశమైనారు. టిపిసిసి అధ్యక్షుడు సిఎం రేవంత్‌రెడ్డి దీపాదాస్ ఇద్దరు కలిసిఏదీ ఏమైనా ప్రత్యర్థులనుచిత్తుచేసే అభ్యర్థులను ఎంపిక చేయాలని నిర్ణయించినట్లుతెలిసింది. అసెంబ్లీ సెగ్మెంట్లస్థాయి నాయకులతో మంతనాలు జరిపి ఏకాభిప్రాయం కోసం చివరి వరకు ప్రయత్నం చేయాలని ఇక సునీల్‌కనుగోలు చేసే ఫ్లాష్ సర్వే ఆధారంగానే టికెట్లు కేటాయించాలని కీలకమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. వచ్చే రెండు మూడురోజులలో జరగబోయేన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి ముందు ఫ్లాష్‌సర్వే వివరాలు పెట్టి నిర్ణయం తీసుకొనే అవకాశం వాతావర్ణం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘానికి కల్పించనున్నారు. తెలంగాణకు సంబంధించి ఇప్పటి వరకు నల్లగొండ, మహబూబ్‌నగర్, జహీరాబాద్ నియోజకవర్గాల అభ్యర్థులను మాత్రమే ప్రకటించారు. మిగిలిన స్థానాలకు ఎంపిక కోసం వేగిరతరం చేస్తున్నారు.

34 మందితో టిడిపి రెండో జాబితా 9లో



ఎంపి అభ్యర్థిగా పేరు ప్రకటించిన అనంతరం ఇంటికి వచ్చిన గడ్కరీకి నాగ్‌పూర్‌లో స్వాగతం పలుకుతున్న కుటుంబసభ్యులు

## గొర్రెల కుంభకోణం కేసు... మరో ఇద్దరు ఉద్యోగుల అరెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి14:** గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో మరో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. రంగారెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప, అసిస్టెంట్ కృష్ణయ్యలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు ప్రభుత్వ అధికారులను ఏసీబీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

# 100 రోజుల్లో '5' పూర్తి

>> స్థలంతో పాటు ఆర్థిక సాయం అందిస్తుంది. మూడు నెలల్లో 29,384 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది, ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించింది. వీటికి అదనంగా సింగరేణిలో 441 మందికి కారుణ్య నియామకాలు కల్పించింది. టిఎస్పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేసింది. గత పాలకవర్గాన్ని తప్పించి కొత్త చైర్మన్‌ను, బోర్డు సభ్యులను నియమించింది. యుపిఎస్సీ తరహాలో టిఎస్పీఎస్సీ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేస్తోంది. ఉద్యోగ నియామకాలతో పాటు జాబ్ క్యాలెండర్ అమలుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3 డైరెక్ట్ రిక్రూట్మెంట్‌పై దృష్టి పెట్టింది. 563 పోస్టులతో గ్రూప్1 కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా మెగా డిఎస్సీని ప్రకటించింది. 11062టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలో ఆర్థిక స్థితిగతులపై ప్రభుత్వం శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. విద్యుత్ విభాగంలో జరిగిన అవినీతి అక్రమాలు అవకతవకలను అసెంబ్లీలోనే వెల్లడించింది. ఇరిగేషన్ విభాగంపై శ్వేతపత్రాలను విడుదల చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన ఘటనపై విజిలెన్స్ విచారణ చేపట్టడంతో పాటు నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని కేంద్ర జలసంఘానికి లేఖ రాసింది. ముఖ్యమంత్రి, మంత్రులతో పాటు అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించి కుంగిన పియర్లను పరిశీలించింది. సిఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు కేంద్ర రక్షణ శాఖ స్పందించి కంటోన్మెంట్ ఏరియాలో రక్షణ శాఖ భూములపై కారిడార్ల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మెహిదీపట్నంలో స్కైవాక్ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న రక్షణ భూముల అప్పగింతకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. హైదరాబాద్-రామగుండం రాజీవ్ రహదారిపై రూ.2232 కోట్లతో భారీ ఎలివేటెడ్ కారిడారుకు మార్చి 7వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అల్వాల్ సమీపంలో శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వైపు జాతీయ రహదారి 44పై రూ.1580 కోట్లతో డబుల్ డెక్కర్ కారిడార్ నిర్మాణానికి మార్చి 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కండ్లకోయ వద్ద పునాది రాయి వేశారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్2 విస్తరణకు పరూక్ నగర్ వద్ద ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఫేజ్2లో మొత్తం 70 కిలోమీటర్ల కొత్త మెట్రో రైలు మార్గాన్ని నిర్మిస్తారు. రూ.2700 కోట్లతో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఐటీఐలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు, టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో పెట్టుబడులను ఆకర్శించటంలో తెలంగాణ కొత్త రికార్డు సృష్టించింది. దాదాపు రూ.40,232 కోట్ల పెట్టుబడులు, 30వేల ఉద్యోగాల కల్పనకు భరోసా ఇచ్చింది. 300య ఎకరాల్లో జీనోమ్ వ్యాలీ ఫేజ్2 త్వరలోనే ప్రారంభిస్తామని బయో ఆసియో 2024 సదస్సులో సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వికారాబాద్, మెదక్, నల్లగొండ జిల్లాల్లో గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లు ఏర్పాటుకు సన్నద్ధత ప్రకటన. నేరుగా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వినూత్నంగా రైతు నేస్తం కార్యక్రమం చేపట్టింది. ధరణి సమస్యల పరిష్కారానికి ఐదుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు. మూసీ నది పునరుజ్జీవనానికి డిజైన్లు, ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం. హైదరాబాద్‌లో డ్రగ్స్ చలామణిపై ఉక్కుపాదం. నార్కోటిక్స్ నియంత్రణ, టిఎస్‌నాబ్‌ను గ్రేహౌండ్స్, అక్టోపస్ తరహాలో పటిష్టం. సింగరేణి ఉద్యోగులకు కోటీ రూపాయల ప్రమాద భీమా వర్తించేలా ఏర్పాట్లు. బంజారాహిల్స్‌లో బాబు జగజీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవం. ఎల్బీనగర్‌లో బైరామల్‌గూడ ఫ్లై ఓవర్ ప్రారంభం. ఉప్పల్ సమీపంలో నల్లచెరువు సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, హైకోర్టు నూతన భవనానికి 100 ఎకరాల స్థలం కేటాయింపు. పారిశ్రామిక అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ 2050, వికారాబాద్‌లో ఇండియన్ నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు. ఒక్కో నియోజకవర్గానికి రూ.10 కోట్ల చొప్పున నియోజకవర్గాల అభివృద్ధికి రూ.1190 కోట్లు విడుదల. గద్దర్ విగ్రహం ఏర్పాటు, గద్దర్ అవార్డు ప్రకటన. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన. హుస్సేన్‌సాగర్ చుట్టూ దుబాయ్ మోడల్ టూరిజం స్పాట్ ఏర్పాటు. స్వయం సహాయ సంఘాలకు చేయూతగా కొత్త కార్యక్రమాలు. వచ్చే ఐదేండ్లలో కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేసే మహిళా శక్తి పథకం ప్రారంభం. వాహనాల రిజిస్ట్రేషన్ల నెంబర్‌లో ఉండే టిఎస్‌ను టీజీగా మార్చటం. 100 కొత్త బస్సుల ప్రారంభం, రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ అమలు. అవుటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లపై సమగ్ర విచారణ. గొర్రెల పంపిణీ పథకం, చేపపిల్లల పెంపకం పథకాలపై విజిలెన్స్ విచారణకు ఆదేశం, ధరణీ పోర్టల్ ఏజెన్సీపై విచారణ, మిషన్ భగీరథ విలేజ్ లెవల్ ఇంట్రా పైపులైన్లు, గ్రామాల్లో పనులపై విచారణ. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబి అధికారుల పాత్రపై విచారణ. వాణిజ్య పన్నుల శాఖ పరిధిలో రూ.వందల కోట్లకు పైగా వ్యాట్ ఎగవేత. విచారణకు ఆదేశంచిన రేవంత్ సర్కార్.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:14/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 131730
2nd Prize Rs.7000/- 88427
3rd Prize Rs.3500/-
01946 04530 23265 28625 61572
63114 65020 68738 70906 96737
4th Prize Rs.200/-
0862 3122 3330 3597 4046 4102 6312
6656 6891 9527
5th Prize Rs.100/-
0159 1785 2695 2792 4312 4971 5882
7401 8102 9883
6th Prize Rs.50/-
0286 1701 2844 4229 5390 7235 9340
0337 1757 2849 4251 5534 7303 9450
0401 1916 2856 4276 5660 7404 9575
0469 1966 3042 4399 5700 7614 9619
0669 1975 3098 4520 5809 7924 9657
0694 2001 3211 4693 5835 8029 9686
0815 2054 3218 4741 5856 8164 9732
0821 2065 3397 4844 5898 8209 9745
0951 2081 3520 4900 6004 8409 9932
1024 2117 3610 5057 6146 8457 9962
1124 2119 3714 5083 6480 8462
1130 2160 3745 5155 6523 8644
1235 2191 3857 5193 6694 8791
1336 2195 3981 5195 6870 9189
1647 2201 4117 5367 6953 9296

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 938514
2nd Prize Rs.7000/- 36844
3rd Prize Rs.3500/-
13439 21372 30406 30599 39653
64531 69137 91783 94900 99137
4th Prize Rs.200/-
2204 3401 3444 4440 5033 5377 5382
5406 5808 8020
5th Prize Rs.100/-
1185 1692 2197 3783 5758 7029 7119
7194 7556 9030
6th Prize Rs.50/-
0043 1345 3012 5233 6625 7762 9274
0211 1358 3251 5258 6786 7821 9368
0269 1494 3528 5400 6813 8038 9442
0428 1501 3610 5428 6849 8160 9494
0471 1630 3718 5478 6916 8208 9568
0500 1685 4044 5653 6966 8440 9765
0673 1694 4058 5698 7125 8727 9819
0675 1790 4424 5773 7131 8738 9862
0704 1837 4512 5815 7202 8792 9924
0836 2224 4583 5890 7255 8896 9966
0893 2337 4628 5928 7291 8904
1029 2378 4651 5959 7305 8918
1110 2411 4695 6347 7521 9052
1136 2472 4720 6479 7715 9111
1312 2906 4869 6490 7728 9212

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:14/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 831425
2nd Prize Rs.7000/- 36256
3rd Prize Rs.3500/-
00499 09249 22054 40303 45257
71887 88356 90961 96484 97247
4th Prize Rs.200/-
0503 1500 1609 1677 2044 5423 6441
6539 7014 8941
5th Prize Rs.100/-
3075 3346 3453 3641 4165 5207 6134
6829 8310 8340
6th Prize Rs.50/-
0168 1993 3492 4732 6088 7419 9415
0389 2015 3643 4897 6205 7628 9432
0459 2018 3684 5041 6468 7694 9495
0537 2086 3704 5086 6488 7848 9512
0720 2331 3744 5146 6596 7992 9687
0756 2513 3791 5188 6690 8066 9725
0974 2618 3887 5231 6700 8140 9727
1037 2681 4239 5462 6722 8170 9860
1344 2684 4390 5484 6944 8196 9863
1446 2817 4413 5549 6956 8216 9972
1467 2939 4450 5617 6989 8274
1479 2952 4529 5723 7172 8308
1685 3120 4639 5770 7340 8672
1837 3173 4661 5788 7348 8722
1863 3338 4719 5821 7375 8820

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 354247
2nd Prize Rs.7000/- 76451
3rd Prize Rs.3500/-
07017 09032 24339 26541 41961
64066 69254 73356 75439 94398
4th Prize Rs.200/-
0041 0866 1662 2008 2241 3984 5495
6486 7057 7266
5th Prize Rs.100/-
0154 2751 3559 4099 4642 4806 5150
6103 9149 9195
6th Prize Rs.50/-
0018 1529 3464 5499 6646 8262 9395
0022 1685 3579 5747 6690 8311 9408
0075 1718 3617 5785 6832 8343 9485
0284 1725 3730 5868 6837 8372 9594
0411 1759 4030 5891 6958 8421 9660
0651 2101 4216 5983 7173 8442 9747
0852 2134 4238 5984 7283 8462 9830
0888 2179 4474 6146 7470 8546 9912
0914 2456 4527 6148 7542 8608 9939
1072 2598 4641 6356 7556 8626 9995
1179 2787 4771 6369 7628 8747
1290 3169 4775 6433 7645 8792
1341 3173 4897 6517 7867 8897
1492 3232 5020 6556 8004 8907
1524 3397 5391 6600 8121 9219

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:14/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 519116
2nd Prize Rs.7000/- 34933
3rd Prize Rs.3500/-
22481 30864 46380 57428 58396
68639 72239 80698 94156 96902
4th Prize Rs.200/-
0818 1135 2986 6478 6588 7961 8246
9503 9565 9790
5th Prize Rs.100/-
1240 1711 2788 3120 6009 6069 6991
8278 8476 9737
6th Prize Rs.50/-
0066 1243 3419 4737 5866 7059 8915
0132 1518 3469 4768 6010 7087 8923
0189 1742 3502 4812 6026 7113 8927
0239 2031 3714 4952 6085 7129 8954
0331 2171 3861 4996 6086 7241 9171
0400 2534 4108 5158 6118 7336 9334
0423 2543 4110 5199 6190 7947 9635
0441 2552 4127 5212 6414 8011 9817
0449 2585 4208 5239 6476 8027 9920
0598 2689 4354 5261 6528 8207 9944
0790 2729 4355 5572 6692 8298
0987 2823 4404 5649 6781 8575
1068 2837 4457 5659 6872 8710
1098 2872 4558 5687 6906 8850
1111 3375 4720 5811 7012 8858

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 449337
2nd Prize Rs.7000/- 61655
3rd Prize Rs.3500/-
00807 14867 14974 18228 25060
53125 53291 60839 70277 72625
4th Prize Rs.200/-
0166 0417 0632 1804 2547 5386 6738
7585 7620 9191
5th Prize Rs.100/-
0990 1151 2008 2023 2964 4600 6454
6929 9120 9865
6th Prize Rs.50/-
0126 1666 3414 4549 5842 6987 8536
0260 1731 3556 4585 5895 7147 8717
0672 1770 3594 4675 5954 7283 8997
0682 1777 3621 4772 6008 7286 9070
0751 1946 3724 4996 6093 7342 9329
0763 2097 3786 5006 6191 7356 9531
0949 2107 3944 5052 6229 7789 9709
1004 2133 4076 5320 6292 7792 9750
1121 2140 4077 5449 6360 7836 9879
1284 2194 4279 5480 6464 7932 9989
1366 2813 4332 5563 6564 7973
1415 2984 4409 5565 6578 7986
1458 3109 4446 5570 6749 8123
1459 3284 4452 5655 6803 8269
1623 3374 4471 5691 6869 8362

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:14/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 669176
2nd Prize Rs.7000/- 71473
3rd Prize Rs.3500/-
03944 04046 14463 16013 21623
27965 51938 62106 78518 85551
4th Prize Rs.200/-
0767 1471 2560 2699 8842 8995 9076
9095 9626 9819
5th Prize Rs.100/-
0769 1364 1677 2430 4044 4121 5305
5879 6511 8540
6th Prize Rs.50/-
0124 1605 3992 5296 6260 7431 8671
0208 1628 4019 5308 6287 7522 8727
0209 1732 4249 5334 6309 7569 8789
0389 2083 4292 5378 6434 7842 8946
0440 2169 4323 5416 6509 7953 9079
0601 2293 4620 5443 6594 8065 9098
0634 2571 4791 5536 6636 8093 9185
0642 2652 4821 5567 6653 8108 9194
0654 2675 4826 5619 6656 8215 9221
0755 2679 4839 5637 6760 8260 9396
0800 2715 4993 5718 6939 8291
1086 2811 5048 6091 7167 8390
1114 3273 5077 6186 7220 8392
1279 3290 5230 6210 7256 8506
1289 3501 5293 6235 7280 8654

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 795641
2nd Prize Rs.7000/- 12069
3rd Prize Rs.3500/-
13639 31777 32743 45626 50947
55845 57487 60741 70336 83088
4th Prize Rs.200/-
0485 3594 5313 6710 7134 7780 7974
8822 9721 9976
5th Prize Rs.100/-
1695 1767 3041 3129 3978 4583 4929
5016 5728 8035
6th Prize Rs.50/-
0052 1764 2937 4663 6302 7912 9202
0157 1855 3137 4921 6607 8015 9255
0239 1900 3346 5067 6842 8042 9303
0297 1915 3545 5128 6996 8137 9426
0491 1964 3567 5158 7001 8174 9478
0652 2044 3815 5346 7062 8182 9526
0676 2205 3923 5675 7138 8257 9542
0746 2276 3925 5783 7232 8272 9884
1035 2287 4001 5896 7341 8369 9895
1064 2452 4132 5949 7422 8395 9987
1286 2472 4393 5982 7423 8429
1291 2545 4422 6159 7517 8628
1374 2682 4474 6189 7636 8744
1418 2780 4598 6248 7836 8924
1537 2928 4651 6260 7876 9160

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:14/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 232607
2nd Prize Rs.7000/- 53741
3rd Prize Rs.3500/-
18675 34929 40856 42626 66190
69826 72925 76418 77762 97926
4th Prize Rs.200/-
0622 0647 3769 3771 3948 4734 5377
7940 9557 9984
5th Prize Rs.100/-
0104 0713 1422 1647 3478 6546 6611
6887 8006 9053
6th Prize Rs.50/-
0067 1368 2659 4219 5461 7057 8635
0081 1468 2757 4301 5563 7103 8718
0088 1509 2822 4421 5940 7173 8819
0135 1680 2879 4498 6048 7179 9100
0142 1720 3063 4578 6151 7210 9230
0193 1726 3127 4586 6423 7268 9375
0420 1773 3170 4785 6479 7315 9499
0501 1868 3394 4811 6620 7441 9506
0505 2154 3467 4855 6738 7478 9855
0797 2195 3545 5025 6760 7506 9912
0822 2474 3607 5029 6795 7573
0845 2477 3677 5102 6879 7596
0968 2482 3760 5178 6940 8226
1273 2587 3822 5233 6943 8492
1363 2620 3934 5261 6946 8558

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 437142
2nd Prize Rs.7000/- 63489
3rd Prize Rs.3500/-
17877 23758 26916 27037 27085
48084 60503 73356 81583 98046
4th Prize Rs.200/-
4634 4670 4779 6028 6208 6280 6473
6707 7405 8284
5th Prize Rs.100/-
1185 1547 2517 2605 4127 5134 5298
5672 6031 9118
6th Prize Rs.50/-
0056 2224 3243 4698 6525 7652 8875
0469 2227 3293 4764 6713 7765 9069
0567 2304 3312 4905 6926 7793 9224
0596 2400 3347 5012 6975 7836 9367
0703 2662 3479 5050 6981 8027 9441
0704 2788 3481 5058 6991 8028 9562
0710 2790 3490 5079 7014 8100 9622
0796 2814 3869 5155 7106 8146 9757
1100 2912 3965 5222 7200 8152 9829
1137 2960 3981 5372 7259 8325 9934
1196 2976 4292 5463 7269 8386
1251 3014 4353 5656 7274 8453
1692 3122 4362 5973 7338 8463
1861 3161 4364 6126 7559 8803
2036 3164 4458 6275 7590 8850

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:14/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 952903
2nd Prize Rs.7000/- 63896
3rd Prize Rs.3500/-
17842 28520 39238 39631 52422
63389 85171 85548 85869 96748
4th Prize Rs.200/-
1771 2320 3964 4003 4221 7641 7725
8272 8794 9803
5th Prize Rs.100/-
0399 2008 2587 3763 4407 5586 6997
8366 9000 9251
6th Prize Rs.50/-
0147 1192 2511 4377 5995 7337 8288
0162 1290 2625 4454 6019 7342 8405
0203 1293 2668 4602 6134 7404 9192
0231 1299 2918 4615 6201 7617 9425
0267 1349 3007 4764 6214 7644 9777
0354 1592 3163 4777 6367 7688 9841
0581 1953 3183 4785 6475 7713 9890
0596 2017 3400 4808 6624 7757 9926
0683 2073 3625 4980 6644 7771 9945
0806 2077 3682 5021 6703 7815 9966
0919 2130 3704 5523 6731 7963
1058 2187 3898 5541 6857 7966
1103 2267 3972 5642 7029 8130
1128 2435 4244 5841 7078 8215
1171 2479 4280 5864 7085 8264

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 262637
2nd Prize Rs.7000/- 95134
3rd Prize Rs.3500/-
16768 27202 38805 49291 51123
62414 73258 84324 84661 95376
4th Prize Rs.200/-
0414 0475 1122 2239 3009 6792 7353
7930 8750 9765
5th Prize Rs.100/-
0216 0390 1512 1845 1899 4700 7442
8104 9713 9872
6th Prize Rs.50/-
0190 2096 3456 4482 6708 7697 9010
0222 2224 3488 4496 6833 7777 9025
0336 2405 3740 4856 6877 7804 9215
0484 2505 3900 5011 7006 7853 9384
0587 2537 3939 5173 7029 7867 9432
0621 2599 3946 5178 7245 8058 9500
0669 2700 3984 5367 7250 8072 9549
0670 2732 3993 5591 7260 8134 9576
0804 2802 4005 5722 7416 8313 9617
1056 2803 4104 5807 7483 8463 9926
1416 2990 4173 6454 7527 8535
1517 3003 4222 6484 7587 8587
1653 3093 4278 6586 7621 8608
1725 3201 4280 6647 7629 8909
1898 3337 4444 6692 7638 8984

# మల్కాజ్‌గిరి బరిలో జితేందర్, నరేంద్ర చౌదరికి ఖమ్మం సీటు?

### స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి మంతనాలు జరిపిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి14:** లోక్‌సభ ఎన్నికలలో అత్యధిక సీట్లు సాధంచాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అత్యంత వేగంగా పావులు కదుపుతున్నది. దీనిలో భాగంగా బిజెపికి చెందిన కీలక నేత, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎన్టీటీవీ ఛానల్ చైర్మన్ నరేంద్ర చౌదరిలను బరిలోకి దింపాలని భావిస్తున్నది. జితేందర్‌రెడ్డి మహబూబ్‌నగర్ టికెట్ ఆశించారు. ఆ స్థానంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె ఆరుణకు టిక్కెట్ ఇవ్వడంతో అసంతృప్తి చెందారు. ఈ నేపథ్యంలో జితేందర్‌రెడ్డి గురువారం సిఎం రేవంత్‌రెడ్డి కలిసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించినట్లు సమాచారం. ఈ సమయంలో మల్కాజ్‌గిరి సీటు ఆయనకు ఆఫర్ చేశారని ప్రచారం జరిగింది. ఇక ఖమ్మం నుంచి నరేంద్ర చౌదరిని దించాలని భావిస్తున్న కాంగ్రెస్ ఈ మేరకు ఆయనతో మంతనాలు జరిపినట్లు సమాచారం. ఈ మేరకు రేవంత్ స్వయగా నరేంద్ర చౌదరి నివాసానికి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానించినట్లు సమాచారం.

# 'జమిలి' జటిలమే!

>> గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం కోవింద్ సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. జమిలి ఎన్నికలపై 18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందచేశారు. దాదాపు 191 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. పలు రంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. ప్రజల నుంచి కూడా సలహాలు, సూచనలు స్వీకరించింది. అనంతరం నివేదికను రూపొందించింది. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ తమ నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. మూడుస్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని అందులో పేర్కొన్నట్లు తెలిసింది. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లుగా బలంగా ప్రచారం చేస్తున్న మోడీ ప్రభుత్వం 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ చైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమించింది. కేంద్రమంత్రి అమిత్ షా, లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ ఎన్‌కె సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది.

'ఒకే దేశం..ఒకే ఎన్నిక' అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిపింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని లా కమిషన్ సూచించే అవకాశం ఉందని తెలిసింది. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వానికి అందచేయవచ్చని తెలుస్తోంది. అసెంబ్లీపార్లమెంటు ఎన్నికలు జరిగిన వందరోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా నిర్వహించాలని సూచించింది. అన్ని ఎన్నికలకు ఒకే ఓటర్ల జాబితా ఉండాలని సూచించింది. అలాడే వోటర్ ఐడి కార్డుల్లోకూడా ఎలాంటిమార్పులు లేకుండా అన్ని ఎన్నికలకు ఒకే ఓటరుకార్డు ఉండాలనిసూచించింది. రాష్ట్రశాసనసభ, లోక్‌సభ రాజ్యసభ ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం బాధ్యత వహిస్తుందని, స్థానిక సంస్థలు మున్సిపాలిటీలు, జిల్లాపంచాయత్ ఎన్నికలకను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుందని తెలిపారు. గత ఏడాది సెప్టెంబరు 2వ తేదీ కేంద్రం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ ఛైర్మన్‌గా ఈకమిటీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే.

## రాష్ట్రంలో ప్రధాని రెండు రోజుల పర్యటన

>> గంటలకు రాజ్‌భవన్ నుంచి బేగంపేట విమానశ్రయం చేరుకుని అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నాగర్‌కర్నూల్ చేరుకుని 12గంటల నుంచి 12.45గంటలకు బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిం చే బహిరంగ సభల్లో పాల్గొంటన్నారు. బహిరంగ సభ పూర్తయిన తరువాత మధ్యాహ్నం 1గంటలకు నాగర్‌కర్నూల్ నుంచి హెలికాప్టర్‌లో కర్ణాటకలోకి గుల్బార్గాకు వెళ్లనున్నారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి ఈనెల 5,6 తేదీలలో పర్యటించిన సంగతి తెలిసిందే, తాజాగా శుక్ర, శనివారాల పర్యటన తరువాత మరోసారి ఈనెల 18వ తేదిన రాష్ట్రానికి వస్తున్నారు. జగిత్యాలలో బహిరంగ సభలో పాల్గొని పార్టీ శ్రేణులను ఉత్తేజపరచనున్నారు. ఒక్క నెలలోనే ప్రధానమంత్రి నరేంద్రమోడి ఐదు రోజుల పాటు తెలంగాణ పర్యటనతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొననుంది.

# వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను

### బిఆర్‌ఎస్‌ను వదిలేదిలేదు.. డికె శివకుమార్‌తో మల్లారెడ్డి భేటీ, పార్టీ మారుతారని చర్చ



గురువారం బెంగళూరులో కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌తో భేటీ అయిన మాజీ మంత్రి మల్లారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి14:** మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి కీలక ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని తెలిపారు. తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని పేర్కొన్నారు. ఐదేళ్ల బిఆర్‌ఎస్‌ను వదిలేది లేదని తేల్చి చెప్పారు. ప్రస్తుతం తన వయస్సు 71 సంవత్సరాలని... ఈ సమయంలో పార్టీ మారే అవకాశం లేదన్నారు. ఈ ఐదేళ్ల ప్రజా సేవ చేసి, రాజకీయాల నుంచి వైదొలుగుతానని మల్లారెడ్డి తెలిపారు. ఇదిలా ఉంటే, బెంగుళూరులో కర్ణాటక డిప్యూటీ సిఎం, కాంగ్రెస్ నేత డికె శివకుమార్‌ను మల్లారెడ్డి కలిశారు. తన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి, తనయుడు భద్రారెడ్డి కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో మల్లారెడ్డి పార్టీ మారుతున్నారంటూ మళ్లీ ప్రచారం జరిగింది. దీనిపై మల్లారెడ్డి స్పందించారు. ఓ ప్రైవేటు కార్యక్రమంలో ఆయనను కలిశానని కర్ణాటక కాంగ్రెస్ నేతను కలవడంలో ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని తెలిపారు. డికె శివకుమార్ తనకు స్నేహితుడని... బిజినెస్ పనుల మీద ఆయనను కలిసినట్లుగా చెప్పారు. యూనివర్సిటీ కొనుగోలు విషయంలో తనను మధ్యవర్తి తీసుకెళ్లాడని... ఇందులో ఎలాంటి రాజకీయం లేదని మల్లారెడ్డి పేర్కొన్నారు. అధిష్టానం అవకాశం ఇస్తే మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి తన కుమారుడు భద్రారెడ్డి పోటీ చేస్తారని ఇటీవల మల్లారెడ్డి చెప్పారు. కానీ ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో తన కుటుంబం నుంచి లోక్‌సభ ఎన్నికల్లో ఎవరూ పోటీ చేయడం లేదని ప్రకటించారు. ఇప్పుడు ఏకంగా రాజకీయాలు విరమించుకుంటానని చెప్పడం గమనార్హం.

## పెట్రోలు డీజిల్‌ధరలు లీటరుకు రూ.2 తగ్గింపు

**న్యూఢిల్లీ, మార్చి 14:** ఎన్నికల వేళ కేంద్రం వాహనదారులకు ఊరటనిచ్చింది. పెట్రోలు డీజిల్‌ధరలను రెండురూపాయలు చొప్పున తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. కేంద్ర పెట్రోలియం శాఖమంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరీ ఈమేరకు ట్వీట్‌చేసారు. సవరించిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమలులోకి వస్తాయి. చమురు మార్కెటింగ్‌కంపెనీలు పెట్రోలు డీజిల్‌ధరలను దేశవ్యాప్తంగా సవరిస్తున్నట్లు సమాచారం ఇచ్చాయని పెట్రోలియం మంత్రి తెలిపారు. డీజిల్‌తో నడిచే 58 లక్షల గూడ్స్ వాహనాలు, ఆరుకోట్ల కార్లు, 27 కోట్ల ద్విచక్రవాహనాల నిర్వహణ ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. లీటరు పెట్రోలుపై రెండురూపాయలు తగ్గింపు నిర్ణయంతో ఢిల్లీలోపెట్రోలుఏధర 94.72రూపాయలు, ముంబయిలో 104.21 రూపాయలు, కోల్‌కత్తాలో 103.94 రూపాయలు, చెన్నైలో 100.75 రూపాయలు చొప్పున ఉంటాయి. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో లీటరు పెట్రోలు 109.66 రూపాయలుగా ఉంటే తగ్గించిన ధరలతో 107.66 రూపాయలుగా ఉంటాయి. హైదరాబాద్ ధరలు ఎక్కువగా 109.83 రూపాయలు, రూ.109.66 రూపాయలమధ్యనే హెచ్చుతగ్గులుంటుంటాయి. అలాగే డీజిల్‌ధరలు ఢిల్లీలో 87.62, ముంబయిలో 92.15, కోల్‌కత్తాలో 90.76, చెన్నైలో 92.34 చొప్పున ఉంటాయి. పెట్రోల డీజిల్‌ధరల తగ్గింపుతో ప్రధానిమోడీ తనకు ఎల్లప్పుడూ కోట్లాది భారతీయుల సంక్షేమం, సౌలభ్యమేముఖ్యమని మరోసారి నిరూపించుకున్నారని కేంద్రమంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరీ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 15-03-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
షష్ఠి రా 10:10, కృతిక సా 4:08
వ,ఉ 08:06 -09:41,
దు:ఉ 08:48 - 09:36,2) మ 12:49-1:37
శుభసమయం ఉ.6:00-7:00,
రాహుకాలం - సా. 10:30-12:00 వరకు.

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**వృషభ:** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు.

**మిథునం:** ఎంత శ్రమించినా ఫలితం ఉండదు. శుభకార్యాలు ఘనంగా చేస్తారు. శిరో వేదన కలుగును.

**కర్కాటకం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుతాయి. సంబంధాలు కుదురుతాయి.

**సింహం:** బంధువుల ఒత్తిడి మరింత పెరుగుతుంది. విలువైన వస్తువులు జాగ్రత్త.

**కన్య:** ఎంత శ్రమించినా ఫలితం ఉండదు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల:** పెట్టుబడులకు తగిన లాభాలు అందుతాయి. ప్రయాణాలలో అసౌకర్యం.

**వృశ్చికం:** నూతన కార్యక్రమాలు ప్రారంభించిన విజయవంతంగా పూర్తి చేస్తారు. పరీక్షల్లో విజయం.

**ధనుస్సు:** కొత్త మిత్రులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. ధన లాభం.

**మకరం:** చిత్ర విచిత్రమైన సంఘటనలు చోటుచేసుకుంటాయి. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**కుంభం:** విలువైన వస్తువులు, ఆభరణాలు, కొనుగోలు చేస్తారు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి.

**మీనం:** అనుకోని అతిథులు కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. సంబంధాలు కుదురుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పార్టీ వ్యవహారశైలి నచ్చలేదు

### బిఆర్‌ఎస్‌కు ఇనగాల పెద్దిరెడ్డి రాజీనామా


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి14:** బిఆర్‌ఎస్‌కు మాజీ మంత్రి ఇనగాల పెద్దిరెడ్డి రాజీనామా చేశారు. పార్టీ వ్యవహార శైలి నచ్చకపోవడంతోనే రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాజీనామా లేఖను తమ అనుచరులతో తెలంగాణ భవన్‌కు పంపించినట్లు సమాచారం. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేయాలని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామి కావాలి అని మీరు ఆహ్వానిస్తే జూలై 27.. 2021 రోజున మీ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగిందని వివరించారు. తర్వాత జరిగిన పరిణామ క్రమంలో మీరు నిర్ణయించిన పార్టీ అభ్యర్థి కోసం పనిచేశారని వెల్లడించారు. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో హుస్నాబాద్, హుజురాబాద్ రెండు నియోజకవర్గాల ఇన్ చార్జీగాపార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పనిచేశానని అన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, రాజకీయాలపై సుదీర్ఘ అనుభవం కలిగిన నాకు సముచిత గౌరవం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నా మనోభావాలు, ఆత్మ గౌరవం దెబ్బతినే విధంగా ఉన్న పార్టీ అధిష్ఠాన వ్యవహార శైలి నచ్చక, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. నా ఆత్మీయులు, శ్రేయోభిలాషులతో చర్చించి వారి అభిప్రాయాలకు అనుగుణంగా భవిష్యత్తు నిర్ణయం ప్రకటిస్తానని తెలిపారు. దాదాపు 30 నెలల పాటు పార్టీ లోపని చేసినప్పుడు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## పలువురు అధికారుల బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి14:** ప్రభుత్వం పలువురు అధికారులను బదలీ చేసింది. తాజాగా ప్రణాళిక శాఖ సంయుక్త కార్యదర్శిగా సిహెచ్ శివలింగయ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్గా అశ్వినీ తాజీ వాకడేను నియమించారు. అలాగే విద్య, మౌలిక సదుపాయాల వీసీ, ఎండీగా మల్లయ్య భట్టును ప్రభుత్వం నియమించింది. సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్‌గా మల్లయ్య భట్టుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

# ఆకాంక్ష నుండి స్ఫూర్తిదాయకం వరకు

## పరివర్తనంచెందే ప్రయాణం





ప్రభుత్వ కార్యక్రమాలు మరియు పథకాల కలయిక ద్వారా దేశవ్యాప్తంగా గుర్తించబడిన అత్యంత వెనుకబడిన జిల్లాలను వేగవంతం చేయాలనే లక్ష్యంతో 2018లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ద్వారా ఆకాంక్షాత్మక జిల్లాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మానవ అభివృద్ధి సూచికను మెరుగుపరచడం, పౌరుల జీవన ప్రమాణాలను పెంచడం మరియు అందరినీ కలుపుకొని పోయేలా చేయడం వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించిన నయా భారత్‌ను ఈ చొరవ ఊహించింది. యుపిలోని 8 జిల్లాలు ఆకాంక్షాత్మక జిల్లాలుగా గుర్తించబడ్డాయి. వీటిలో బలరాంపూర్, సిద్ధార్థనగర్, సోనేభద్ర, చందౌలీ, ఫతేపూర్, చిత్రకూట్, బహ్రైచ్ మరియు శ్రావస్తి ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఒక వివరణాత్మక వర్క్‌ప్లాన్ ద్వారా మరియు గుర్తించబడిన జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేసింది. ఉత్తరప్రదేశ్ ఒక అడుగు ముందుకు వేసి, ఆకాంక్షాత్మక జిల్లాల నమూనాపై 100 ఆకాంక్షాత్మక బ్లాకులను గుర్తించడం మరియు సామాజిక ఆర్థిక రంగంలో అభివృద్ధిని తీసుకురావడానికి కృషి చేయడం ద్వారా దేశంలో మొదటి రాష్ట్రంగా ముందంజ వేసింది. మెరుగైన శాంతిభద్రతలు, ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాల ఫలితంగా ఈ జిల్లాలు ప్రధాన స్రవంతిలో చేర్చబడడమే కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాయి.

"ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. సంబంధిత వ్యక్తులందరూ సానుకూల దృక్పథంతో పని చేయాలి. ప్రజల సహకారంతో, కార్యక్రమం యొక్క లక్ష్యాలను సాధించవచ్చు మరియు దీనికి వనరుల కొరత ఉండదు"

**యోగి ఆదిత్యనాథ్**
ముఖ్యమంత్రి, ఉత్తరప్రదేశ్

### GBC 4.0

| లక్ష్యం (రూ.కోట్లలో | అచీవ్‌మెంట్ (రూ.కోట్లలో | శాతం |
|---|---|---|
| 1,53,400 | 1,57,651 | 102 |

### అతిగా సాధించబడిన లక్ష్యం

| జిల్లా | లక్ష్యం (రూ.కోట్లలో) | అచీవ్‌మెంట్ (రూ.కోట్లలో) | శాతం |
|---|---|---|---|
| సోనభద్ర | 100000 | 1,21,221 | 121 |
| చందౌలీ | 20000 | 23,458 | 117 |
| ఫతేపూర్ | 1,600 | 1,687 | 105 |
| బహ్రైచ్ | 2,500 | 2,549 | 102 |

"మేము అపారమైన అవకాశాల యుగంలో జీవిస్తున్నాము, ఇది అవకాశాలను సృష్టిస్తుంది. మేము జిల్లాలలో ఇప్పటికే ఉన్న ఆకాంక్షలను గుర్తించి, ఆకాంక్షాత్మక జిల్లాలను మార్చడానికి అలల ప్రభావాన్ని సృష్టించడానికి వాటిని మార్చాలి. సామాజిక న్యాయం పట్ల మన నిబద్ధతకు ఈ 115 జిల్లాల్లోని ప్రతి గ్రామం అభివృద్ధి కీలకం"

**శ్రీ నరేంద్ర మోదీ**
గౌ॥ ప్రధాన మంత్రి

### మేజర్ ఇన్వెస్టర్ కంపెనీలు

టొరెంట్ పవర్ (సోనేభద్ర) రూ.22800 కోట్లు

గ్రీన్‌కో గ్రూప్ (సోనేభద్ర) రూ.17182 కోట్లు

JSW PSP సిక్స్ లిమిటెడ్ (సోనేభద్ర) రూ.8000 కోట్లు

ఇండియా గ్లైకాల్ (సోనేభద్ర) రూ.4000 కోట్లు

వరుణ్ బెవరేజెస్ లిమిటెడ్ (చిత్రకూట్) రూ.496 కోట్లు

టుస్కో లిమిటెడ్ (చిత్రకూట్) రూ.47 కోట్లు

ACME క్లీన్‌టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (చందౌలి) రూ.9450

### బలరాంపూర్

UPGIS-2023

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 194 | 1402 |

GBC-4.0

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 58 | 438 |

ప్రభుత్వ సహకారంతో గ్రామంలోని 60 బిఘాలలో ఇటుక బట్టీని ఏర్పాటు చేశారు. రూ.31 కోట్లు పెట్టుబడి తులసిపూర్ అభివృద్ధికి కొత్త కోణాన్ని అందించే ఈ ప్రాజెక్టులో పెట్టారు. దీంతో పాటు 250 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

బ్రిజేష్ సింగ్, బలరాంపూర్

### శ్రావస్తి

UPGIS-2023

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 439 | 2422 |

GBC-4.0

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 43 | 866 |

మా కంపెనీ రూ.10 కోట్లు ఇ-రిక్షాలు మరియు వ్యవసాయ పరికరాల తయారీకి జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం నుంచి ఎంతో సహకారం అందింది. రెండు ప్రాజెక్టుల్లో కలిపి 200 మందికి ఉపాధి లభించింది.

శైలేంద్ర తివారీ, శ్రావస్తి

### సిద్ధార్థనగర్

UPGIS-2023

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 299 | 9869 |

GBC-4.0

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 110 | 441 |

GBC 4.0 ప్రభుత్వం యొక్క ప్రశంసనీయమైన చొరవ. దీన్ని అనుసంధానం చేస్తూ సిద్ధార్థనగర్ జిల్లాలో రైస్ మిల్లును ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడ వరి మార్పిడి నుండి వరి ప్యాకింగ్ వరకు పని జరుగుతుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా 80 మందికి ఉపాధి కూడా లభిస్తుంది. ఇది స్థానిక ప్రజల ఆర్థిక స్థితిని కూడా బలోపేతం చేస్తుంది.

రోహిత్ జైస్వాల్, సిద్ధార్థనగర్

### సోనేభద్ర

UPGIS-2023

| ప్రాజెక్ట్స్ | MoUs(రూ.కోట్లలో) |
|---|---|
| 101 | 182338 |

GBC-4.0

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 62 | 121277 |

ఉత్తరప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడింది. మా కంపెనీ రూ.550 కోట్లు జలవిద్యుత్ ప్రాజెక్టుకుజిల్లా యంత్రాంగం అందించిన ప్రదేశంలో పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని 600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుంది.

దేవేష్ రాయ్, సోనేభద్ర

### చందౌలీ

UPGIS-2023

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 275 | 33481 |

GBC-4.0

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 85 | 23662 |

శివగంగా ఇండస్ట్రీస్‌ను రూ. 10 కోట్లు. చందౌలీ పారిశ్రామిక ప్రాంతంలో రెండవ దశలో అధిక నాణ్యత గల ఫ్లెక్సీ ప్యాకేజింగ్ ప్రింటింగ్ మొదలైన వాటి పని ఉంటుంది. ఇది ఆ ప్రాంతంలోని స్థానిక ప్రజలకు ఉపాధిని అందిస్తుంది.

రాకేష్ జైస్వాల్, చందౌలీ

### ఫతేపూర్

UPGIS-2023

| ప్రాజెక్ట్స్ | MoUs(రూ.కోట్లలో) |
|---|---|
| 147 | 2999 |

GBC-4.0

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 82 | 1798 |

జిల్లాలో 80% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించిన సంస్థలకు జిల్లా అనువైనది. రైతులకు ప్రత్యక్ష ప్రయోజనాలు లభిస్తాయని, త్వరలోనే మొత్తం ప్రక్రియ పూర్తవుతుందన్నారు.

మనోజ్ గాంధీ, పతేపూర్

### చిత్రకూట్

UPGIS-2023

| ప్రాజెక్ట్స్ | MoUs(రూ.కోట్లలో) |
|---|---|
| 280 | 67422 |

GBC-4.0

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 88 | 7147 |

రాష్ట్ర ప్రభుత్వం చిత్రకూట్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. పెట్టుబడి రూ.500 కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో సుగంధ ద్రవ్యాలు, డ్రై ఫ్రూట్స్, మినుములు, ముతక ధాన్యాలు మొదలైన వాటి వ్యాపారం ఉంటుంది. చట్టపరమైన ప్రక్రియ పూర్తయింది. దీనివల్ల ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుంది.

ఫుల్‌చంద్ర కుష్వాహా, చిత్రకూట్

### బహ్రైచ్

UPGIS-2023

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 254 | 5171 |

GBC-4.0

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 159 | 2749 |

తొలిసారిగా రూ.150 కోట్లు బహ్రైచ్‌లో హౌసింగ్ సొసైటీ అభివృద్ధికి కేటాయించారు. బహ్రైచ్-లక్నో హైవేలోని టికోరా మలుపు దగ్గర గృహ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 300 మందికి ఉపాధి లభించింది.

రాకేష్ కుమార్ అగర్వాల్, బహ్రైచ్

### ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కార్యక్రమం 2023-24 కింద శిక్షణ

| జిల్లా | లక్ష్యం | అచీవ్‌మెంట్ |
|---|---|---|
| ఫతేపూర్ | 400 | 400 |
| సోనేభద్ర | 300 | 300 |
| శ్రావస్తి | 250 | 250 |
| చిత్రకూట్ | 200 | 200 |
| చందౌలి | 350 | 350 |
| బహ్రైచ్ | 350 | 350 |
| బలరాంపూర్ | 150 | 150 |
| సిద్ధార్థానరగ్ | 200 | 200 |

ONE DISTRICT ONE PRODUCT UTTAR PRADESH

























### 2023-24 బ్యాంకుల ద్వారా మంజూరు చేయబడిన ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కార్యక్రమం మార్జిన్ మనీ స్కీమ్ లోన్‌లు (రూ.లక్ష)

| జిల్లా | ప్రాజెక్ట్‌ల సంఖ్య | ప్రాజెక్ట్స్ మొత్తం | మార్జిన్ మనీ |
|---|---|---|---|
| బలరాంపూర్ | 23 | 550.47 | 80.97 |
| బహ్రైచ్ | 65 | 5877.42 | 613.36 |
| చందౌలి | 25 | 263.12 | 58.84 |
| చిత్రకూట్ | 17 | 189 | 43.5 |
| ఫతేపూర్ | 23 | 607.67 | 120.02 |
| శ్రావస్తి | 5 | 53 | 13.25 |
| సిద్ధార్థానరగ్ | 61 | 748.95 | 179.99 |
| సోనేభద్ర | 6 | 57 | 14.25 |

వార్త


విజయమే అంతిమ లక్ష్యమూ కాదు,
అపజయం మరణమూ కాదు.
రెండింటి కంటే ముఖ్యమైంది ధైర్యం.

-డబ్ల్యు.ఎమర్సన్

# బెడిసికొడుతున్న దౌత్యబంధం!

ఏ దేశంతో అయినా ఉన్న దౌత్యబంధం తెగిపోయేందుకు చిన్నపాటి సమస్య పెనుముప్పుగా మారుతోంది. నిన్నమొన్నటివరకూ మిత్రులుగా ఉన్నదేశాలు నేడు బద్ధశత్రువులుగా మారిపోతున్నాయి. పొరుగుననే ఉన్న పాకిస్థాన్ ఎప్పటికీ కూడామనకు శత్రువుగానే కొనసాగుతోంది. ఇక దౌత్య, వాణిజ్యరంగాల పరంగా మిత్రులుగా ఉన్నదేశాలు సైతం ఇటీవలికాలంలో దౌత్యబంధానికి విడాకులిచ్చేస్తున్నాయి. ప్రస్తుతం ఉత్తర అమెరికా దేశం కెనడాపరంగా చూస్తే ఇదేకొనసాగుతోంది. ఆ దేశంలో భారత్ నిషేధించిన ఉగ్రవాద నాయకుడు హర్‌దీప్‌సింగ్ నిజ్జర్‌స్థావరంగా పనిచేయడం ఎంతో కాలంగా అతడిని రప్పించేందుకు భారత్ కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఏడాది క్రితమే గుర్తుతెలీని వ్యక్తులు అతడిని అతిసమీపం నుంచే కాల్చిచంపారు. ఈ సంఘట అటుంచితే ఇప్పుడు నిజ్జర్ హత్య భారత్ కెనడా దేశాల బంధాన్ని దెబ్బతీస్తుందనే చెప్పాలి. ఖలిస్తానీ నేతహత్యలో భారత దర్యాప్తుసంస్థలు ఆదేశ భాషలో చెప్పాలంటేభారత ఏజెన్సీల హస్తంఉందని ఆదేశ పార్లమెంటు సాక్షిగాకెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో ప్రకటించేసారు. ఎలాంటి ఆధారాలున్నాయో చూపించాలని కొన్ని మిత్రదేశాలు కోరుతున్నా కెనడాకు మాత్రం అవేమీపట్టలేదు. ఇప్పటికీ అదేవైఖరితో కొనసాగుతోంది. అంతేకాకుండా ఆ దేశంలో రెచ్చిపోతున్న భారత్ నిషేధిత ఖలిస్తానీ వాదులను అరికట్టడంలోకూడా విఫలమవుతోంది. ఒకదశలో ఈ వాదాన్ని ఆదేశపాలకులే పెంచిపోషిస్తున్నారా అనేస్థాయిలో అక్కడ వీరిచేష్టలు కనిపిస్తున్నాయి. నిజ్జర్ హత్యపై కెనడా ప్రధాని చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత్ ఆధారాలు చూపించాలని, మరొక దేశ సార్వభౌమత్వాన్ని కించపరిచే హక్కు ఇతర దేశాలకులేదని వాదించింది. అయినా కూడా నిజ్జర్ హత్యలో భారత్‌ఏజెన్సీల పాత్రఉందంటూ కెనడా ప్రధాని అదేపనిగా పేర్కొంటుండటం చూస్తుంటే కావాలనే భారత్‌పై బురదచల్లుతున్నట్లుగా ఉంది. కెనడాకు అత్యంత మిత్ర దేశంగా ఉన్న న్యూజిలాండ్ నిలదీసింది. భారత్‌పై చేసిన ఆరోపణలకు మీవద్ద ఆధారాలున్నాయా? అని ప్రశ్నించినా అందుకు బదులు చెప్పని కెనడా పాలకులు ఖలిస్తానీ వాదులను మాత్రం పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్లుగానే కనిపిస్తోంది. రెండురోజుల క్రితమే భారత దౌత్య కార్యాలయం ఎదుట నిషేధిత ఖలిస్తానీవాదులు చేసిన నిరసన ప్రదర్శన ఇందుకు సాక్ష్యంగామారింది. బ్రిటిష్ కొలంబియాలోని ఒక గురుద్వారా వద్ద నిషేధిత ఖలిస్తానీ టైగర్ ఫోర్స్ చీఫ్, మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదనేతగా ఉన్న నిజ్జర్‌ను గుర్తుతెలీని దుండగులు హత్యచేసారు. దీనిపై కెనడా ప్రధాని చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయికూడా. అంతేకాకుండా భారత దౌత్యవేత్తను కెనడా బహిష్కరించింది. అందుకుప్రతిగా భారత్‌సైతం మనదేశంలోని కెనడా దౌత్యవేత్తలందరినీ రెండురోజుల్లో విడిచివెళ్లిపోవాలని, దౌత్య సిబ్బందితోసహా అందరూ దేశం వీడివెళ్లిపోవాలని ఆదేశించింది. పరిమితికి మించిన సిబ్బంది ఉండటంతోపాటు వారంతా భారత అంతర్గత వ్యవహారాల్లో మితిమీరిన జోక్యంచేసుకుంటున్నారని భారత విదేశాంగశాఖ చురకలు వేసింది. అందుకే బహిష్కరణ వేటు వేయకతప్పలేదని అంతర్జాతీయ సమాజానికి వివరణ కూడా ఇచ్చుకుంది. అంతేకాకుండా ఫైవ్ ఐస్‌పేరిట ఉన్నఅమెరికా, బ్రిటన్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల సమిష్టి నిఘావ్యవస్థలో ఒకదేశం నిజ్జర్ హత్యపై భారత ఏజెంట్ల పాత్ర గురించి కెనడాకు సమాచారం ఇచ్చిందన్న తాజా వార్తలు రెండుదేశాలమధ్య దౌత్యబంధాన్ని మరింత దెబ్బ తీసిందనే చెప్పాలి. అందువల్లనే ఇప్పుడు రెండు దేశాలకు మిత్రదేశంగా ఉన్న న్యూజిలాండ్ జోక్యంచేసుకుంది. ఆధారాలు చూపించాలన్న ప్రశ్నలకు ఎలాంటి జవాబులులేవు. కేవలం గుడ్డకాల్చి నెత్తినవేసిన చందంగా కెనడా వైఖరి కొనసాగుతున్నది. అంతేకాకుండా భారత్‌కు వ్యతిరేకంగా కెనడా గడ్డపై జరుగుతున్న నిరసన ఆందోళనలను కట్టడి చేయలేని స్థితిలోఉంది. ఇందుకు ప్రభుత్వంపై ఖలిస్తానీల పెత్తనం పెరిగిందా అన్నప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. సాక్షాత్తూ భారత రాయబార కార్యాలయం ఎదుటచేస్తున్న నిరసన ప్రదర్శనలనుసైతం నిలువరించలేని స్థితిలోకెనడా ప్రభుత్వం ఉందంటే భారత్‌పై విషం చిమ్ముతుందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. సహజంగానే కెనడాలో ఖలిస్తానీ వాదులు ఎక్కువ మంది ఉన్నట్లు భారత్ నిఘావేగులు ఎప్పటి నుంచో దృష్టిసారించారు. ప్రభుత్వానికి సమగ్ర నివేదికలు కూడాఇచ్చారు. అందుకు తగినట్లే నిజ్జర్ గతంలో చేసిన హెచ్చరికలు కూడా ఉన్నాయి. భారత్‌కు వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్నట్లు భారతవేగులు సమాచారం సేకరించారు. వీటన్నింటినీ కలగలిపిభారత్‌కు అప్పగించాలన్న విజ్ఞప్తినికూడా కెనడా పెడచెవినపెట్టింది. అంతేకాకుండా నేరుగా నిజ్జర్ హత్య భారత దర్యాప్తు సంస్థలపనే అంటూ అక్కసువెళ్లగక్కింది. ఇదేమీసాదాసీదా వ్యక్తులు చేసిన ఆరోపణకాదు. సాక్షాత్తూ ఒకదేశ ప్రధాని చేసిన వ్యాఖ్యలు. కాబట్టే ప్రపంచదేశాలు ఇప్పుడు కెనడా ప్రధాని వ్యాఖ్యలను పరిగణనలోనికి తీసుకుని ఆధారాలు కోరుతున్నాయి. ఏదిఏలా ఉన్నా రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక బంధం మరింతగా మెరుగుపడాలంటే సునిశిత సమస్యలపై సంయమనంతో వ్యవహరించాల్సినఅవసరం ఎంతైనా ఉంది. అలా కాకుండా బయటి నిఘాశక్తులు సమాచారం ఇచ్చాయని పేర్కొంటూ ఒకదేశంపై ముందూ వెనుకా చూడకుండా బురదచల్లే వ్యాఖ్యలు చేయడంఅనేది ఆదేశ తొందరపాటు చర్యలు గానే భావించాల్సి ఉంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. దెబ్బతింటున్నదౌత్య బంధాన్ని చక్కదిద్దుకోకపోతే ఏదేశ ప్రతిష్ఠఅయినా అంతర్జాతీయ వేదికపై మసకబారుతుందని నిస్సందేహంగా అంగీకరించాల్సిన విషయం.

ఇతరులలో మంచిని చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.



సోక్రటీస్

ఆత్మవిశ్వాసంతో కృషి చేసే మనిషి అందుకోలేని శిఖరాలు ఉండవు.



ఆస్కార్ వైల్డ్

# ప్రజావాక్కు



### పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

వేసవిలో ఉష్ణోగ్రతలు అత్యంత తీవ్రంగా ఉండే అవకాశం ఉందంటూ వస్తున్న హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎల్-నినో కారణంగా ఆర్థిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతోపాటు, వడగాల్పుల ఉధృతి నెల తరబడి కొనసాగేఅవకాశం ఉందన్నసదరు హెచ్చరికల పట్ల ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలతో పాటు, దక్షిణ భారతదేశంలోని అనేకరాష్ట్రాల ఉష్ణోగ్రతల్లో గణనీయమైన పెరుగుదల కనబడుతూ కొన్ని ప్రాంతాలలో గరిష్ట 40 సెల్సియస్ డిగ్రీలకు చేరుకున్నట్లు, వడగాల్పులు కూడా వీస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అన్ని రంగాల్లోనూ అవసరమైన ముందస్తు ప్రణాళికలు ప్రభుత్వాలు ముందస్తుగా సిద్ధంచేసుకోవాలి. తాగునీటి నుండి పశుగ్రాసం సరఫరావరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. ఉపాధి హామీపథకంలో భాగంగా పనిచేసే కూలీలపై ప్రత్యేక దృష్టిసారించాలి. రోడ్డు పక్కన బతుకులీడ్చే వారిని ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### ముప్పును అరికట్టండి

గ్రామాలు, పట్టణాలు, నగరాలు ఎక్కడ చూసినా రోడ్లకు ఇరవైపులా ప్లాస్టిక్‌వ్యర్థాలు పెద్దఎత్తున దర్శనమిస్తున్నాయి. పర్యావరణానికి ఇవి చేస్తున్న హాని అంతా ఇంతా కాదు. రోజురోజుకు వాతావరణంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటానికిఎక్కడికక్కడ పెచ్చరిల్లుతున్న ప్లాస్టిక్‌వ్యర్థాలే కారణం. ప్లాస్టిక్ వ్యర్థాల మీద ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు సమరాన్ని ప్రకటించాలి. ప్లాస్టిక్ కవర్లు, పెట్టెలు, ప్యాకింగ్ వంటి వాటిని నియంత్రించడానికి గట్టి చర్యలు చేపట్టాలి. పనికిరాని ప్లాస్టిక్ వస్తువుల పునర్వినియోగంపైప్రజల్లో అవగాహనపెంచడానికి అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### బిటి రోడ్లు వేయాలి

జోగుళాంబ గద్వాల జిల్లా విఠలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగు కిలోమీటర్ల రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి. ఈ మార్గం గుండా చాలా మంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టి రోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. అలాగే ప్రజలు ఇబ్బందులు పడకుండా గ్రామీణ రోడ్లను బిటి రోడ్డులుగా మార్చాలి.

-అరుణ్, జోగుళాంబ, గద్వాల జిల్లా

### ఎగుమతులు పెంచాలి

భారత దేశపు విదేశాంగవిధానంలో మరో కులికితురాయ్ చేరింది. ఎకనామిక్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో ట్రేడ్ అండ్ పార్టనర్ షిప్‌అగ్రిమెంట్ కుదరడంద్వారా అసోసియేషన్‌లోని స్విట్జర్లాండ్, ఐస్‌ల్యాండ్, నార్వే లిచిన్ స్టిన్ లాంటి దేశాల మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్యం కుదరడం మన దేశపు ఎగుమతులు పెంచుకునే వెసులుబాటు ఉంటుంది అంతమాత్రమే కాదు భారత దేశం ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులు, చేనేత పరిశ్రమ ఎగుమతులు చేసేలా ప్రోత్సహించాలి. అంత మాత్రమే కాదు ఎట్టి పరిస్థితిలోను పంటల ఎగుమతులపై నిర్బంధం విధించరాదు. దేశంలో అతిపెద్ద రెండవ పరిశ్రమ అయిన చేనేత పరిశ్రమ మళ్లీ గాడిలో పడుతుంది. మహారాష్ట్ర, తెలంగాణ వంటి రాష్ట్రాలు కాటన్‌హబ్‌లుగా మారే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

### పౌరసత్వ సవరణ చట్టం

భారత విభజన మతపరంగానే ముస్లిమ్ కారణంగా అమానవీయంగా అశాస్త్రీయంగా జరిగింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌లు ఉండిపోయాయి. ముస్లిం మేధావులు నివారించినా విభజనజరిగిపోయింది. నాటి నుండిపై మూడు దేశాలు ముస్లిం పాలకులు ఆ దేశాలలో నివసించే హిందువులను మానవత్వంలో ఆదరించకపోవడంతో శరణార్థులుగా భారత్ చేరుకున్న వారికి పౌరసత్వం ఇవ్వడం తప్పవుతుందా. ఇకనైనా అందరూ మానవత్వం, వివేకం ప్రదర్శించి ప్రవర్తించాలి. వారు మారకపోతే భారత్ లౌకికరాజ్యం అనే బ్రాండ్‌ను వదలాల్సి వస్తుంది.

-డా॥ రావెళ్ల వెంకటరామారావు, ఖమ్మం

### పెరుగుతున్న అవినీతి

తెలంగాణలో నేటి ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ఆకర్షించిన వార్తలలో హెచ్‌యండిఏ అధికారి ఇంట వేల కోట్ల ఆస్తులు, ఓ అధికారిణి ఇంటబంగారు దుకాణం అన్నవి ప్రధానమైనవి. అంతలేసి ఆస్తులు జమఅవుతున్నవేళ ప్రజలకు న్యాయం చేయడానికి ఏర్పడిన ప్రజాప్రభుత్వాల పాత్ర గురించిన ఆలోచన సహజంగానే వస్తుంది. నాలుగు ట్రంకు పెట్టెలు తీసుకువచ్చి తమిళనాడు దివంగత నేత్రి నగలు పట్టుకెళ్లమని కోర్టు ఆదేశించిన వార్త కూడా పత్రికల్లో చూశాం. తెలంగాణలో కబ్జా చేసిన భూములలో భవనాలు కూల్చివేత దశకు వచ్చిన వేళ, తమను గెలిపించిన జనంతో ప్రమేయం లేకుండా ప్రభుత్వ పక్షానికి జై కొట్టగలనేతలతో ఎంతవరకో అంత వరకే ఉండాలి.

-వి.ఆర్.ఆర్.రాజు, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పెరుగుతున్న నిరుద్యోగాన్ని నియంత్రించడమెలా?

**స్వతంత్ర భారతం అనేక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినా భారత్‌లో తయారీ వంటి ఆకర్షణీయ నినాదాలిస్తున్నా తదనుగుణంగా ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా తయారీ రంగంలో మేటిగా నిలవలేక ఇంకా అనేక వస్తువులను చైనా తదితర దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఫలితంగా కోట్లాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రస్తుతం 5వస్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను వచ్చే24ఏళ్లలో అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థగా ప్రపం చంలో 3వ స్థానానికి చేర్చడమే లక్ష్యంగా సంకల్పం చెప్పు కొని ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. అయితే ఇవి లక్ష్య సాధనకు ఏమేరకు ఉపకరిస్తాయనేదే ప్రశ్న.**



ఎన్.సీతారామయ్య

ప్రపంచంలో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నా ఉరుముతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేకపోతున్నాయి. 2047 నాటికి దేశానికి స్వాతంత్య్రం సాధించి వందేళ్లు పూర్తవుతుంది. స్వతంత్ర భారతం అనేక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినా భారత్‌లో తయారీ వంటి ఆకర్షణీయ నినాదాలిస్తున్నా తదనుగుణంగా ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా తయారీ రంగంలో మేటిగా నిలవలేక ఇంకా అనేక వస్తువులను చైనా తదితర దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఫలితంగా కోట్లాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రస్తుతం 5వస్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను వచ్చే24ఏళ్లలో అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థగా ప్రపంచంలో 3వ స్థానానికి చేర్చడమే లక్ష్యంగా సంకల్పం చెప్పుకొని ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. అయితే ఇవి లక్ష్య సాధనకు ఏమేరకు ఉపకరిస్తాయనేదే ప్రశ్న. నిరుద్యోగసమస్య తీవ్ర దృష్ట్యాపాలస్తీనా వివాదంలో ఇస్లామిక్ దేశాలతో పోరాడుతున్న ఇజ్రాయెల్ దేశంలో వివిధ రంగాలలో ముఖ్యంగా నిర్మాణ రంగంలోకి పని చేయడానికి భారత యువత ఎగబడటం చూస్తే నిరుద్యోగ పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. ఇజ్రాయెల్ నిర్మాణ రంగంలో పని చేయడానికి 10వేల మందికిపైగా ప్లంబర్లు, ఎలక్ట్రిషియన్లు, కార్పెంటర్లు, పెయింటర్ల వంటి వివిధ వృత్తులవారు అవసరం కాగా, ఆ పనుల్లో చేరడానికి తొలుత 25 కోట్ల జనాభా గల అతిపెద్ద రాష్ట్రం యుపి, హర్యానా యువకులు ఎగబడ్డారు. కాగా ఇజ్రాయెల్‌తో స్నేహ సుహృద్భావ సంబంధాలు నెరపుతున్న ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం చొరవ తీసుకుని బిజెపి ఏలుబడిలోని యుపి, హర్యానాలో కార్మికుల రిక్రూట్‌మెంట్‌లో ఇజ్రాయెల్‌కు తమ సహకారాన్ని అందించింది. పాలస్తీనా సంఘర్షణలో ఇస్లామిక్ దేశాలు, ఇజ్రాయెల్ పరస్పరం బాంబు క్షిపణి దాడులకు దిగడంతో అక్కడ భీతావాహ పరిస్థితులు నెలకొన్నా అక్కడ పనిచేయడానికి మన నిరుద్యోగ యువత పోటీపడుతున్నది. ఒక్కో ఉద్యోగికి నెలకు రూ.1.40 లక్షల జీతం, రూ. 4వేల వరకు బోనస్ ఇస్తామని ప్రకటించడంతో ఎంపిక జరుగుతున్న చోట్ల తొక్కిసలాట జరుగుతున్నది. ఆకలితో మరణించడం కంటే పనిచేస్తూ ప్రాణాలు పోగొట్టుకోవడానికి యువత సిద్ధపడటం నిరుద్యోగ తీవ్రతకు నిదర్శనం. వివిధ దేశాలలో నైపుణ్యం, పాక్షిక నైపుణ్యం గల కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండటంతో బతుకు కోసం ఆ దేశాలకు తరలి వెళ్లడానికి యువత పోటీపడుతున్నారు. ఇప్పటికీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ తదితర రాష్ట్రాలకు చెందిన వేలాది మంది కార్మికులు గల్ఫ్, తదితర దేశాలలో పనిచేస్తూ తమ కుటుంబాలకు వేలకోట్ల రూపాయలు పంపుతున్నారు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలులేకే యువత విదేశాల బాటపడుతున్నారు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక కన్సల్టెన్సీలకు వేలకొద్దీ డబ్బు చెల్లించి మన యువత విదేశాలకు తరలి వెళుతున్నారు. ధనదాహంతో కొన్ని కన్సల్టెన్సీలు అవకాశాలులేని దేశాలకు కూడా యువతను పంపడం, అక్కడికి చేరాక వారు అష్టకష్టాలు పడటం తెలిసిందే. కెనడా, అమెరికా వంటి దేశాలకు వెళ్లిన




వారికి సైతం తగిన ఉద్యోగాలు లభించక అర్థాకలితో అలమటిస్తూ అప్పుల పాలై మళ్లీ స్వస్థలాలకు తిరిగి వస్తున్న వారు గణనీయంగా ఉన్నారు. 2022 అక్టోబరు 2023 సెప్టెంబర్ మధ్య అమెరికాలో అక్రమంగా ప్రవేశించిన 96,917మందిని గుర్తించి పట్టుకున్నట్లు అమెరికన్ కస్టమ్స్, సరిహద్దు భద్రతాదళం గణాంకాలు ఘోషిస్తున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు ప్రభుత్వాలు చెబుతున్నా ఇది ఉద్యోగ, ఉపాధి కల్పించలేని అభివృద్ధిగా మిగిలిపోతున్నది. 2024-25లో మనదేశం 7.3 శాతం అభివృద్ధి సాధించగలదని ఇటీవల తాత్కాలిక బడ్జెట్ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. కోట్లాది యువతకు, శ్రామికులకు ఉద్యోగ, జీవనోపాధి అవకాశాలు కల్పించలేనిదిగా నిలవనుంది. నిరుపేదలు ఏ పని దొరికితే, ఆ పనికి వెళుతూ జీవితాలు వెళ్లదీస్తున్నారు. చదువుకున్న నిరుద్యోగ యువత మాత్రం తమ అర్హతలకు అనుగుణమైన ఉద్యోగాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. పనిచేసే వయసుగల యువతకు తగిన ఉపాధి అవకాశాలు లభించకపోతే అదివారిలో నైరాశ్యానికి, అశాంతికి దారితీసే ప్రమాదముంది. భారత ప్రభుత్వం రెండేళ్ల క్రితం సైన్యంలో చేరదలచిన యువతకు అగ్నిపథ్‌పథకాన్ని ప్రకటించగావేలాది మంది యువత ముందుకొచ్చారు. మామూలు సైన్యంలో ఇచ్చే జీతభత్యాలు, పింఛను వీరికిరావు. అగ్నిపథ్‌లో శిక్షణ పొందినవారు ఐదేళ్ల తర్వాత పరిశ్రమల వారికి రక్షకులుగా పనిచేయాల్సి ఉంటుంది. రైల్వే ఉద్యోగాల కోసం యువత ఎగబడడంతో అది హింసాకాండకు దారితీసింది. ఆరేళ్ల క్రితం 35వేల ఉద్యోగాలకోసం ప్రకటన రాగా కోటి మంది దరఖాస్తు చేశారు. నియామకాల్లో అవినీతి జరిగి ఆందోళనలకు దారితీసింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 368 బంట్రోతు ఉద్యోగాలకు ప్రకటన చేయగా పిహెచ్‌డిలు, పోస్టు గ్రాడ్యుయేట్లు సహా 23లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఇదే పరిస్థితి. దేశంలో మొత్తం నిరుద్యోగిత రేటు 6.6 శాతం. నగరాలు, పట్టణాలలో 15-19 ఏళ్ల ఉద్యోగార్థుల రేటు అంతకు మూడు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు 2023 జులై సెప్టెంబర్ గణాంకాలు ఘోషిస్తున్నాయి. నిరుద్యోగ సైన్యం నానాటికీ పెరిగిపోతుండడం అనేకసమస్యలకు దారితీస్తున్నది. ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించినా కొన్ని అసంఘటిత రంగంలో పట్టణాలు, నగరాల్లో అసంఘటిత రంగంలో రోజువారీ కూలీ పనులే ఎక్కువ, మహిళలు అధికం. 2019-20లో 22 శాతంగా ఉన్న ఈ పనులు 2022-23లో 24 శాతానికి పెరిగినట్లు పరిశీలనలో తేలింది. భారత ప్రభుత్వంలో మంజూరైన పోస్టులు 40లక్షలు కాగా, ప్రస్తుతం 30 లక్షల ఉద్యోగులే పనిచేస్తున్నారు. సివిల్ సర్వీసులలో 1,365 ఐఎఎస్, 703 ఐపిఎస్, 1042 ఇండియన్ ఫారెస్ట్ పోస్టులు, ఐఆర్‌ఎస్ పోస్టులు 301 ఖాళీగా ఉన్నాయి. హోంశాఖలో 1,14,245, సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్, ఢిల్లీ పోలీసు శాఖలలో గ్రూప్ ఎ పోస్టులు 3,075, గ్రూప్ బి పోస్టులు 15,861 పోస్టులు, గ్రూప్ సిలో 95,309 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రైల్వేలో 2.63 లక్షల పోస్టులు ఖాళీగా ఉండగా, ఇటీవల పలు దఫాలుగా 1.39 లక్షల పోస్టులు భర్తీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 8 లక్షల ఉద్యోగులు ఉన్నారు. వారిలో 5.6 లక్షల రెగ్యులర్, 1.3 లక్షల మంది గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేస్తున్నారు. రెండు లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ కార్పొరేషన్లు, ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తున్నారు. బీహార్, రాజస్థాన్, జార్ఖండ్, ఢిల్లీ రాష్ట్రాలలో నిరుద్యోగులు అధికం. కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలు ఖాళీలు భర్తీ చేస్తే నిరుద్యోగులకు కొంతైనా ఊరట కలుగుతుంది. నైపుణ్యశిక్షణ ఇచ్చి ప్రైవేట్ రంగంలో ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తే మరికొన్ని వేల మందికి ఉపాధి లభిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా సత్వర చర్యలు చేపట్టాలి. ●

# మూడు పార్టీల పొత్తుతో చరిత్ర పునరావృతం!

తిప్పినేని రామదాసప్ప నాయుడు

ఆంధ్రప్రదేశ్ 2014 చరిత్ర పునరావృతమవుతున్నది. ఆ ఎన్నికలలో బిజెపి, జనసేన, టిడిపి, కలిసి ఒక కూటమిగా ఏర్పడి పోటీ చేశాయి. ఆ కూటమి వై.యస్.ఆర్.సి.పిని ఓడించి అప్పుడు అధికారంలోకి వచ్చింది. ఆ ఎన్నికలలో జనసేన పార్టీ తరపున ఎవరినీ పోటీకి దింపలేదు. ఆపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ టిడిపి, బిజెపి అభ్యర్థులు గెలవడానికి పూర్తిగా మద్దతు ఇచ్చి మనస్ఫూర్తిగా ప్రచారం చేశారు. కాలక్రమేణా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకపోవడమేగాక విడిపోయిన రాష్ట్రానికి అభివృద్ధి కోసం నిధులు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని టిడిపి, యన్.డి.ఏ కూటమి నుంచి వైదొలగింది. అదే సమయంలో రాజధాని భూముల విషయంలో ఇతరాత్ర కొన్ని అంశాలలో టిడిపికి, జనసేనకు అభిప్రాయ బేధాలు వచ్చాయి. నాలుగుసంవత్సరాలు కలిసి పనిచేసిన మూడుపార్టీలు 2018లో విడిపోయాయి. ప్రత్యేకహోదా విషయంలో కేంద్రం మొండిచెయ్యి చూపినందుకు అటు బిజెపి మీద, రాష్ట్రంలో తెలుగు తమ్ముళ్ల అనుసరిస్తున్న అవినీతి కార్యక్రమాలకు విసుగు చెందిన పవన్‌కళ్యాణ్ రెండు పార్టీలను ఉతికేశాడు. సిపిఐ, సిపిఐ(యం) పార్టీలను ఇతర కొన్ని సంస్థలను కూడకట్టుకొని జనసేన పార్టీ 2019 ఎన్నికలలో పోటీ చేసింది. ఓట్లను చీల్చింది, సీట్లను రాబట్టుకోలేకపోయింది. ఒక ఎమ్మెల్యే సీటును మాత్రమే దక్కించుకోగలిగింది. అనేక అంశాలు కలిసి రావడం




తో 2019 ఎన్నికలలో వై.యస్.ఆర్.సి.పి ఘనవిజయం సాధించింది. అయితే రాష్ట్రప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుగా తయారైంది. వైయస్‌ఆర్‌సిపి పాలకులు ఆర్థికంగా పాతుకుపోవడంతో ప్రభుత్వ వ్యతిరేకఓట్లు చీలిపోకూడదు అని మొదట పవన్‌కళ్యాణ్ భావించారు. విజ్ఞతతో వ్యవహరించి సాధ్యాసాధ్యాలను గుర్తించి బలమైన క్యాడర్ పార్టీ అయిన టిడిపితో పొత్తు కోసం ముందుకు వచ్చారు. వైయస్‌ఆర్‌సిపి ప్రభుత్వం వచ్చిన యేడాది కాలానికే జనసేన బిజెపితోపొత్తు పెట్టుకొని ముందుకుసాగింది. బలవంతుడైనటువంటి వై.యస్. జగన్మోహన్ రెడ్డిని దించడానికి టిడిపి జనసేన, బిజెపిలు పొత్తు పెట్టుకోవాలంటూ అనేకసార్లు పవన్ కళ్యాణ్ జాతీయస్థాయి బిజెపి పెద్దలకు చెబుతూ వచ్చారు. కేంద్రప్రభుత్వ పెద్దలు కూడా తమ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ద్వారా నివేదికలు తెప్పించుకొని జగన్‌కు పడిపోయిన గ్రాఫ్‌ను గుర్తించారు. మళ్లీ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధాని అయ్యే సూచనలు కన్పిస్తుండడంతో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కూడా దూరదృష్టితో భవిష్యత్ అవసరాల కోసం బిజెపితో పొత్తుకు సైఅన్నారు. మొత్తంమీద ఈ మూడు పార్టీల కలయిక ద్వారా మళ్లీ ఈ 2024లో నాటి2014 చరిత్ర పునరావృతం కాబోతున్న మాటవాస్తవం. ఎపి ప్రజలచూపు మార్పు వైపు అనేవిధంగా పరిస్థితులు మారినందున నేటి అరాచక పాలన, అవినీతి పాలన, విధ్వంసాల పాలనకు ప్రజలు స్వస్తి చెబుతూ ప్రజాపాలన కోసం 'సిద్ధం' అయ్యారు. ●

# వినియోగదారుల హక్కుల సాధనలో ఆధునిక పరిజ్ఞానం

మోటె చిరంజీవి

మనం కొనే చాలా వస్తువులకు రసీదులు ఉండవు. ఒకవేళ ఉన్నా మనం వాటిని అలా చూసి ఇలా పడేస్తాం. అయితే ఈ చిన్న కాగితం ముక్క చాలా పవర్‌ఫుల్ అన్న విషయం చాలా మందికి తెలియదు. ఓ వినియోగదారులుగా మీ హక్కులను రక్షించే శక్తి ఈ రసీదులకు ఉంటుంది. వస్తువులను కొని ఇంటికెళ్లి చూసుకునే సరికి అది నకిలీది అని తెలినా ఏమీచేయలేని పరిస్థితి. మనలో చాలా మంది సాధారణంగా డబ్బు ఇచ్చిపొందే సేవ లేదా వస్తువులో ఎలాంటి లోపంలేకుండా పొందే హక్కు వినియోగదారులకు ఉంటుంది. ఈ మధ్య ఆన్లైన్‌లో షాపింగ్ ఎక్కువైపోయింది. బుక్ చేసినటువంటి ఆర్డర్ ఇంటికి వచ్చినప్పుడు మనం అందుబాటులో ఉండొచ్చు. ఉండకపోవచ్చు. దాన్ని మన పక్కింటి వారికి ఇవ్వమని చెప్తాము. అలా కూడా కొంత ఇబ్బంది జరుగుతుంది. వినియోగదారులకు వారికి ఉన్న హక్కులపై అవగాహన చాలా తక్కువ. మార్కెట్ విస్తరణ పెరిగింది. దాదాపు అన్ని నిత్యావసర వస్తువులను, సేవను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో మోసాలు జరిగిన సందర్భాల్లో వినియోగదారులు న్యాయపోరాటం చేసి తమ హక్కులను కాపాడుకోవాలి. ఇది జరగాలంటే అసలు వాళ్ల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి. అమ్మకందారుల నుంచి ఏదైనా వస్తువు కొన్నప్పుడు అది నాసిరకం అని తేలితే వారిపై న్యాయపోరాటం చేయడమే వినియోగదారులకు ఉన్నహక్కు. ఈ పోరాటంలోఅమ్మకందారుడు లేదా ఉత్పత్తిదారుడి నుంచి నష్ట పరిహారం పొందే హక్కు ఉంటుంది. దాని కంటే ముందు కొనే వస్తువుల్లో లేదా సేవల్లో నాణ్యత, స్వచ్ఛత, ధర వంటివి ఎలా ఉండాలనే సమాచారాన్ని వినియోగదారులు ముందుగా తెలుసుకోవాలి. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 15న నిర్వహించబడుతుంది. వినియోగదారులకు వస్తువుల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణాలకు సంబంధించిన సమాచారాన్ని అందించడం కోసం ఈ దినోత్సవం జరపబడుతుంది. 1962మార్చి 15 అమెరికా దిగువ సభలో వినియోగదారు హక్కుల బిల్లును ప్రతిపాదించగా అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్‌ఎఫ్ కెనడి అమెరికా ప్రజలకు మొదటిసారిగా నాలుగు వినియోగదారుల హక్కులు ప్రకటించారు. 1982లో అంతర్జాతీయ వినియోగదారుల సంఘం ప్రాంతీయ సంచాలకుడైన అన్వర్ ఫజల్ మార్చి 15తేదీని ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా జరుపుకోవాలని తీర్మానించగా, ప్రపంచవ్యాప్తంగా 1983 మార్చి 15నుండి ఈ దినోత్సవం నిర్వహించబడుతుంది. 1989 మార్చి 15న భారత ప్రభుత్వం వినియోగదారుల దినోత్సవాన్ని ప్రకటించింది. వినియోగదారులు వారి అవసరాలకోసం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వారి మేధస్సు అనేది ప్రతి సంవత్సరం మార్చి 15న జరుపుకునే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో వ్యక్తపరుస్తారు. 2024 థీమ్ కృత్రిమ మేధస్సు ఎక్కువగా ఉత్పత్తులు, సేవలను రూపొందిస్తున్నందున, వినియోగదారు హక్కులను గౌరవించే నైతికత కోసం ఈ థీమ్‌ను ఉపయోగిస్తారు. వినియోగదారుల రక్షణ కోసం కృత్రిమ మేధస్సును ఏ విధంగా ఉపయోగించాలి అనే అంశాన్ని ఈ సంవత్సరంలో తీసు



కొని, వినియోగదారుల కోసం న్యాయమైన, బాధ్యతాయుతమైన మేధస్సుతో పనిచేయాలనే థీమ్‌ను 2024 వినియోగదారుల దినోత్సవం సందర్భంగా తీసుకోవడం జరిగింది. వినియోగదారుల హక్కులు, వినియోగదారుల రక్షణ, సాధికారతపై ప్రపంచ అవగాహన పెంచుతుంది. 100కి పైగా దేశాలలో 200 మంది వినియోగదారులు న్యాయవాద సభ్యులతో, ఈ ప్రపంచ సహకార దినోత్సవాన్ని సమన్వయం చేసుకోవడంలో కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ పని చేస్తుంది. గత సంవత్సరం, క్లీన్ ఎనర్జీకి పరివర్తనలో వినియోగదారులను రక్షించడానికి, ఎనర్జీలీడర్‌లను ఒకచోట చేర్చారు. 2022లో, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది వినియోగదారులకు సరసమైన డిజిటల్ ఫైనాన్స్‌కోసం పిలుపు నిచ్చింది. ఈ సంవత్సరం, కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ ప్రపంచ వినియోగదారుల హక్కులదినోత్సవం 2024కి థీమ్‌గా'వినియోగదారుల కోసం సరసమైన, బాధ్యతాయుతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని ఎంపిక చేసింది. ఉత్పాదక ఏఐలో పురోగతి డిజిటల్ ప్రపంచాన్ని తుఫానుగా తీసుకుంది. పని చేసే విధానం, కమ్యూనికేట్ చేయడం, సమాచారాన్ని సేకరించడం, మరెన్నో విషయాలలో ప్రజల జీవితాలపై అపారమైన ప్రభావం చూపేలా సాంకేతికత సెట్ చేయబడింది. ఇది వినియోగదారుల భద్రత, డిజిటల్ ఫెయిర్‌నెస్‌పై కూడా తీవ్రమైన ప్రభావాలను కలిగి ఉంటుంది. తప్పుడు సమాచారం, గోప్యతా ఉల్లంఘనలు, వివక్షతతో కూడిన పద్ధతులు ఆందోళనలు, అలాగే ఏఐ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌లు తప్పుడు సమాచారాన్ని ఎలా వ్యాప్తిచేయగలవు, వాటిని నివారించడానికి ఏం చేయాలి అనే విషయాన్ని తెలుసుకోవచ్చు. న్యాయమైన, బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సుకోసం, ఇతర సమస్యలను పరిష్కరించడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ప్రతి సంవత్సరం మార్చి 15న జరుపుకునే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంఅంతిమ లక్ష్యం వినియోగదారులకు సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడానికి, అవసరమైన మొత్తం సమాచారాన్ని కలిగి ఉండేలా చూడడం. ఈ రోజు చరిత్ర ఆసక్తికరమైనది. కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ ఏటా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏర్పాటు చేసి నిర్వహిస్తుంది. కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ అనేది 1960లో స్థాపించబడిన వినియోగదారుల సంస్థల ప్రపంచ సమాఖ్య, ఈ సంస్థ వినియోగదారుల కోసం స్వతంత్ర, ప్రభావవంతమైన వాయిస్‌గా స్థాపించబడింది. వినియోగదారుల అనుభవాలను అర్థం చేసుకోవడానికి సోషల్ మీడియా ప్రచారం ద్వారా జనరేటివ్ ఏఐ చాట్‌బాట్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలి. వినియోగదారుల విశ్వాసానికి పునాదిని నిర్మించాలి. హానికరమైన పద్ధతులను తగ్గించడానికి, విధానపరమైన నిర్ణయాలు ఎక్కడ అవసరమో గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలి. వస్తువు ఉపయోగించడానికి తగ్గట్టుగా లేకపోయినా, ఆస్తి, ప్రాణనష్టం కలిగించే విధంగా ఉన్నా ఆ వస్తువు అమ్మినవారిపై ఫిర్యాదు చేసి తమహక్కు కాపాడుకోవడమే వినియోగదారుల హక్కుల్లో ఉండే మొదటి అంశం. వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాన్ని 1986లో భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా అది 1987డిసెంబర్‌లో దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. వినియోగదారులు ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదుచేసే అవకాశాన్ని కల్పించారు. ఫిర్యాదును 48గంటల్లో స్వీకరించి వాటిని నెలరోజుల్లో పరిష్కరించే విధంగా సూచనలు చేశారు. వీలైతే ఫాస్ట్‌ట్రాక్ ప్రాతిపదికన ఫిర్యాదులనుపరిష్కరించే కీలకసంస్కరణలు సూచించారు. వస్తువు ఉత్పత్తి చేసే కంపెనీలు, వాటిపై జవాబుదారీతనం ఉండే విధంగా చట్టంలో అనేకఅంశాలనుజోడించారు. వినియోగదారులకు ఉండే హక్కులు, వాటిని పరిష్కరించుకునే మార్గాలను స్పష్టంగా పేర్కొన్నారు. వస్తువు కొన్నచోటే కేసు వేయాల్సిన అవసరం లేకుండా ఎక్కడైనా వేసే అవకాశం కల్పించారు. ఇలా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వినియోగదారుల హక్కులను సాధించే దిశగా డిజిటల్ వ్యవస్థ, సోషల్ మీడియా, కొత్త కొత్త సాఫ్ట్‌వేర్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వీటి ద్వారానే వినియోగదారుల కేసులను త్వరగాపరిష్కరించడం జరుగుతుంది. ●

# పార్లమెంటులో రైతుల వాణిగా
# ఇండియా కూటమి సర్కార్!



## నాసిక్‌లో రైతులతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**నాసిక్, మార్చి 14:** ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రైతువాణిగా నిలుస్తుందని రైతాంగపరిరక్షణకు విధివిధానాలను రూపొంది స్తుందని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. నాసిక్‌లోని చంద్‌వాడ్‌లో రైతుర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్సీపీ శరద్‌పవార్; అధినేత శరద్‌ఫవార్; శివసేన యుబిటి ఎంపి సంజయ్ రౌత్‌లతో కలిసి భారత్ జోడోన్యాయ్‌యాత్రలో భాగంగా ఆయన ర్యాలీలో మాట్లాడారు. ఇండియా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుల వాణిగానే నిలుస్తుందని, వారి ఆకాంక్షల సాధనకు కృషిచేస్తుందని, రైతులకు రుణమాఫీ అమలుచేస్తామని, పంటలబీమా పథకం పునర్‌వ్యవస్థీకరిస్తామని రైతులకు గిట్టుబాటుధరలు అందించేందుకుగాను ఎగుమతి దిగుమతి విధానాలను కూడా రూపకల్పనచేస్తామ న్నారు. జిఎస్టీనుంచి వ్యవసాయాన్ని మినహా యిస్తామని, ఒకే పన్ను వ్యవస్థపై పనిచేస్తామని అన్నారు. వాయనాడు ఎంపి కూడా అయిన రాహుల్ మాట్లాడుతూ కనీసమద్ధతు ధరలకు చట్టబద్ధత కల్పిస్తామని, స్వామినాధన్ కమిటీ నివేదికలు అమలుచేస్తామన్నారు. దేశంలోని 70శాతం జనాభాకు ఉన్న సంపదతో సరిసమా నంగా కేవలం 20నుంచి 25 మంది సంపన్నుల మధ్యనే ఉన్నదన్నారు. పారిశ్రామికవేత్తలకు నరేంద్రమోడీ ప్రభుత్వం 16 లక్షలకోట్లు రుణాలను రద్దుచేసిందన్నారు. ఈ రద్దుచేసిన రుణాలమొత్తం మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి 24 ఏళ్లపాటు ఖర్చుచేయ వచ్చని, 35 వేల కోట్లు ఇందుకు సంబంధించి ప్రతి ఏటా ఖర్చుచేస్తున్నామని అంతకంటే ఎక్కువ మొత్తాన్ని పారిశ్రామికవేత్తలకు రదు చేసిందంటే ఎంఎన్‌రేగాకు ఈమొత్తం 24 ఏళ్ల పాటు వెచ్చించవచ్చని అన్నారు. గత యుపిఎ ప్రభుత్వం 70వేల కోట్ల రైతు రుణాలను రద్దుచేసిందని గుర్తుచేసారు. సంపన్నుల రుణాలను రద్దుచేస్తుంటే రైతుల రుణాలు కూడా రద్దుచేసి లబ్ధిచేకూర్చాలని కోరారు. అగ్నివీర్‌ల నియామకం లోపభూయిష్టంగా ఉందని, పింఛన్, మార్టిర్‌డమ్ హోదా అంటే అమర వీరుల హోదాను తొలగించడం అన్యాయమని, కేవలం ఆరునెలలపాటే వారికి శిక్షణ ఇవ్వడం లోపభూయిష్టంగా ఉందన్నారు. జవాన్‌లను కిసాన్‌లను పరిరక్షించకపోతే ఏదేశం అయినా ప్రగతిసాధించలేదని అందుకే జైజవాన్; జైకిసాన్ నినాదంతో ముందుకువెళ్లాలని అన్నారు.



## వ్యతిరేకతవల్లనే అభ్యర్థులను మార్చిన బిజెపి!

**న్యూఢిల్లీ, మార్చి 14:** దేశరాజధానిలో పోటీచేసే అభ్యర్థుల జాబితాలను రెండుసార్లు మార్చి మరీ జాగ్రత్తలు తీసుకున్నదంటే బిజెపిపట్ల వ్యతిరేకత ఎక్కువ ఉన్నట్లుగా హైకమాండ్ గుర్తించింది. అందుకోసమే అభ్యర్థులను ఆచితూచి ఎంపిక చేస్తోంది. ఏడుస్థానాల్లో ప్రతి స్థానంపైనా ప్రత్యేక శ్రద్ధను చూపించింది. 2014లో ఢిల్లీలో మొత్తం ఏడుస్థానాలను బిజెపి గెలిచింది. 2019లో కూడా అదే జెండాను ఎగురవేసింది. గెలుపు తప్పదని భావిస్తున్నా ఈసారి ఏడు స్థానాల్లో ఆరు సిట్టింగ్ అభ్యర్థులను మార్చేసింది.

ఇక గాయకుడుగా రాజకీయాల్లోకి వచ్చిన మనోజ్ తివారి ఒక్కడినే కొనసాగించింది. టికెట్లు నిరాకరించినవారిలో హర్ష వర్ధన్, మీనాక్షిలేఖి, రమేష్ బిదూరి, పర్వేష్ సాహిబ్‌సింగ్ వర్మలున్నారు. వీరంతా రెండు పర్యాయాలు ఎంపిలుగా గెలిచినవారే. మరొకరు క్రికెట్‌నుంచి రాజకీయాల్లోకి వచ్చిన గౌతమ్‌గంభీర్, గాయకుడు హంస్‌రాజ్ హాన్స్ ఇద్దరినీ కూడా డ్రాప్ చేసారు. అభ్యర్థుల ఎంపిక కేవలం గెలుపు అవకాశాల ఆధారంగా మాత్రమే జరిగిందని చెపుతు న్నారు. వీరిలో బిదూరి, వర్మలు వివాదాస్పద వ్యాఖ్యలుచేయడంతో పార్టీకి ఇబ్బందులు ఎదుర య్యాయి. ఇక గంభీర్ అయితే ఎన్నికల రాజకీ యాలనుంచి తననుమినహాయించాలని స్వయంగా కోరాడు. గంభీర్ వెనువెంటనే కేంద్రమాజీ మంత్రి హర్షవర్ధన్ కూడా అదేబాటలో నడిచారు. ఈసారి సుష్మస్వరాజ్ కుమార్తె బాన్సురి స్వరాజ్, యోగేంద్ర చందోలియా, హర్ష్‌మల్హోత్రా, ఢిల్లీ అసెంబ్లీ ప్రతిపక్ష నేత రామ్‌వీర్ సింగ్‌బిదూరి, వాణిజ్యసంఘాల నాయకుడు ప్రవీణ్ ఖండేల్వాల్, కమల్‌జీత్ షెరావత్‌లున్నారు. వీరిలో బాన్సురి స్వరాజ్ మినహా ఇతరులంతా సంస్థాగతంగా పార్టీ రాజకీయాల్లో పెరిగినవారే.

ఇక భోజ్‌పురి చిత్రసీమలో వెలుగు వెలిగిన గాయకుడు నటుడు తివారి సమాజ్‌వాదిపార్టీనుంచి ప్రారంభించి బిజెపిలోచేరారు. ఈశాన్యఢిల్లీనుంచి రెండుపర్యా యాలు ఎన్నికయ్యారు. ఢిల్లీ బిజెపికి అధ్యక్షుడుగా కూడా కొనసాగారు. పూర్వాంచల్ ప్రాంతంనుంచి వచ్చిన వలస నాయకుడుగా చెపుతారు. ఉత్తర యుపి, పశ్చిమ బీహార్ ప్రాంతాన్ని పూర్వాంచల్‌గా పిలుస్తారు. ఇక బిజెపి సంగతి అలా ఉంచితే సీట్ల వాటాపంపకాల్లో ఇండియా కూటమి కాంగ్రెస్, ఆప్‌ల మధ్య ఖరార యింది. కాంగ్రెస్ మూడుస్థా నాలు, ఆప్ నాలుగు స్థానాల్లో పోటీచేస్తుంది. గత ఎన్నికల్లో ఆప్‌కు 18శాతం, కాంగ్రెస్‌కు 22శాతం ఓట్లు వచ్చాయి. బిజెపికి 57శాతం ఓట్లు వచ్చాయి. 2014లో ఆప్‌కు 33శాతం ఓటుషేర్‌వస్తే కాంగ్రెస్‌కు కేవలం 15శాతం మాత్రమే వచ్చింది.



## బీహార్‌లో బిజెపి ఆధిక్యత

### అత్యధికంగా 17 ఎంపి స్థానాల్లో పోటీ

**పాట్నా, మార్చి 14:** బీహార్‌లో బిజెపి డామినేషన్ కనిపిస్తున్నది. మొత్తం 40 ఎంపి స్థానాలకుగాను అత్యధికంగా 17 ఎంపి స్థానాల్లో బిజెపి పోటీ చేయనున్నది. తిరిగి ఎన్డీయే కూటమిలో చేరిన సిఎం నితీష్ కుమార్‌కు చెందిన జెడి గతంలో 17 స్థానాల్లో పోటీ చేయగా ఈసారి 16 స్థానాల్లో పోటీకి పరిమితమైంది. లోక్‌జనశక్తి పార్టీకి చెందిన చిరాగ్ పాశ్వాన్‌కు అయిదు సీట్లు, ఉపేంద్ర కుష్వాహా, జితన్‌రామ్ మాంఝీకి చెందిన పార్టీ లకు ఒక్కో సీటు కేటాయించారు. కాగా ఎల్జేపి నేత చిరాగ్ పాశ్వాన్, బిజెపి మధ్య సుదీర్ఘ ప్రతిష్టం భనకు దారితీసింది. బిజెపి తొలుత ఎల్జేపికి ఆరు సీట్లు కేటాయిస్తామని చెప్పింది. అయితే ప్రతిపక్ష కూటమి ఇండియా ఎల్జేపికి ఎనిమిది సీట్లు ఆఫర్ చేసింది. 2019లో బీహార్‌లో ఆపార్టీ గెలిచిన ఆరు స్థానాలతో పాటు పొరుగున ఉన్న ఉత్తరప్రదేశ్ మరో రెండు స్థానాలు కేటాయిస్తామని హామీ ఇచ్చింది. మరోవైపు బిజెపికి బద్ధుడైన చిరాగ్ పాశ్వాన్ చివరకు అయిదు స్థానాలతో సరిపెట్టుకు న్నాడు. బాబాయ్ పశుపతి పరాస్‌కు తన కోటా నుంచి సీటు ఇవ్వబోనని ఆయనతో సమావేశం తర్వాత వెల్లడించారు.

## బీహార్‌లో 11 లోక్‌సభ స్థానాలకు మజ్లిస్ పోటీ!



### పార్టీ రాష్ట్ర చీఫ్ అఖ్తరుల్ ఇమాన్

**కిషన్‌గంజ్(బీహార్), మార్చి 14:** లోక్‌సభ ఎన్నికల్లో మజ్లిస్‌పార్టీ బీహార్‌లోని 11 లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తుందని ఆపార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ప్రకటించారు. దర్భంగా, భాగల్పూర్, కారా కత్, బుక్సర్; గయ, ముజఫరాపూర్, ఉజియార్ పూర్‌లతోపాటు సీమాంచల్‌లోని నాలుగుస్థానాలు పూర్ణియా, కటిహార్, అరారియా, కిషన్‌గంజ్ స్థానాల్లో పోటీచేస్తామని వెల్లడించారు. బీహార్‌లోని మొత్తం 40 స్థానాల్లో తమ పార్టీ 11 లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తుందని ఆపార్టీ రాష్ట్రచీఫ్ అక్తరుల్ ఇమాన్ చెప్పారు. తమపార్టీ పోటీచేసేస్థానాల్లో ముస్లిం ఓటుబ్యాంకు పుష్కలంగా ఉందన్నారు. మీడియాతో మాట్లాడుతూ మొత్తం 11 స్థానాలకు తమ అభ్యర్థులను పోటీకి దించుతున్నట్లు ఇమాన్ చెప్పారు. కిషన్‌గంజ్‌నుంచి పార్టీ తన అభ్యర్థి త్వాన్ని ఖరారుచేసిందని, ఇతర స్థానాల అభ్యర్థు లను కూడా సత్వరమే ప్రకటిస్తామని చెప్పారు. తమ పార్టీ కేవలం ముస్లింలకు మాత్రమే ప్రాతి నిధ్యం వహిస్తుందన్న వాదనను ఆయన కొట్టివే సారు. మా ఎన్నికల రాజకీయాలు కేవలం ముస్లిం లకే పరిమితం కాలేదని, ముస్లిం ఓటుబ్యాంకు ఉన్న బీహార్ ప్రాంతంపైనే కాదని అన్నారు. వెనుకబాటుతనం, పేదరికం, నిరక్షరాస్యత వంటి వాటిపై తమ పార్టీ పోరాడుతోందని ఇవి ఎక్కడ ఉన్నా తమ పార్టీ వారి శ్రేయస్సుకు కృషిచేస్తుం దన్నారు. 2020 అసెంబ్లీఎన్నికల్లో మజ్లిస్ పార్టీ ఐదు అసెంబ్లీ స్థానాలు గెలిచింది. ఆ తర్వాత నలు గురు ఎమ్మెల్యేలు ఆర్జేడీతో కలిసి వెళ్లిపోయారు. పార్టీకి సీమాంచల్‌లో మంచి పట్టు ఉందని మొత్తం 24 అసెంబ్లీ, నాలుగు పార్లమెంటరీ స్థానాలు న్నాయని ఇమాన్ గుర్తుచేసారు. పూర్ణియా, కిషన్ గంజ్, అరారియా స్థానాలు గెలిచింది. అరారియా జిల్లాలో జోకిహాట్‌స్థానం గెలిచింది. ఇటీవలే పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎంపి అసదుద్దీన్ ఒవైసీ సీమాంచల్ పర్యటనలో కొన్ని ర్యాలీల్లో ప్రసంగిం చారని, అప్పుడే కిషన్‌గంజ్‌కు తన అభ్యర్థిత్వం ప్రకటించారని ఇమాన్ తెలిపారు.

## పళనిస్వామిపై స్టాలిన్ పరువునష్టం దావా




### డ్రగ్స్ కేసులో ఆరోపణలు

**చైన్నై,మార్చి 14:** మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామిపై సిఎం స్టాలిన్ పరువు నష్టం దావా వేశారు.ఇటీవల భారీ మాదక ద్రవ్యాల రాకెట్ బయటపడిన సంగతి తెలిసిందే.దీనిలో సినీ నిర్మాత డీఎంకే బహిష్కృత నేత జాఫర్ సాధిక్ పేరు వెలుగులోకి రావడం తమిళనాడు రాజకీ యాల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ నేప థ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై అన్నా డిఎంకె, బిజెపి నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.ఈ కేసులో తనకు సంబంధాలున్నాయంటూ విపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. అన్నాడిఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి పళని స్వామి, బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు అన్నామలైపై పరువు నష్టం దావా వేశారు.రాజకీయ శత్రుత్వంతో ముఖ్యమంత్రి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఆరోపణలు చేశారంటూ ఆ దావాలో పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ పోలీసులు,ఎన్‌సిబి సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ ద్వారా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నెట్‌వర్క్‌ను అధికారులు ఛేదించిన సంగతి తెలిసిందే ఈ నెట్‌వర్క్ భారత్ సహా మలేసియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలకు విస్తరించినట్లు విచారణ తేలింది.ఈ వ్యవహారంలో తమిళ సినీ పరిశ్రమకు చెందిన నిర్మాత జాఫర్ సాధిక్ కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. సాధిక్..డీఎంకే పార్టీ ఎన్‌ఆర్‌ఐ విభాగానికి చెందిన ఆఫీస్ బేరర్ ఇటీవల బయటపడిన భారీ డ్రగ్ రాకెట్‌లో కీలకపాత్ర పోషించినట్లు అధికారులు గుర్తించారు. అతడు క్రమశిక్షణను ఉల్లంఘించి చెడ్డ పేరు తీసుకొచ్చినట్లు డిఎంకే పేర్కొంది. జాఫర్‌ను ప్రాథమిక సభ్యత్వంతోపాటు ఎన్‌ఆర్‌ఐ విభాగం పదవి నుంచి తొలగించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి దురైమురుగన్ ప్రకటించారు.

## 18 ఒటిటిలపై కేంద్రం నిషేధం




**న్యూఢిల్లీ, మార్చి 14:** అశ్లీల కంటెంట్‌ను ప్రసారం చేస్తున్న ఆన్‌లైన్ వేదికలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వాటి ప్రసారాల్లో మార్పు రాకపోవడంతో 18 ఒటిటి ప్లాట్‌ఫామ్‌లు, 19 వెబ్‌సైట్‌లు, 10 యాప్‌లు, 57 సోషల్ మీడియా ఖాతాలను తొలగించినట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ గురువారం ఒకప్రకటన విడుదల చేసింది. తొలగించిన యాప్‌లలో ఏడు గూగుల్ ప్లేస్టోర్‌లోవి కాగా, మూడు ఆపిల్ యాప్‌స్టోర్‌లోనివిగా గుర్తించారు. సోషల్ మీడియా ఖాతాల్లో ఫేస్‌బుక్‌లో 12, ఇన్‌స్టాగ్రామ్‌లో 17, ఎక్స్‌లో 16, యూట్యూబ్‌లో 12 ఉన్నట్లు తెలిపింది.

రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ దేశీయంగా ఉన్న 18 ఒటిటి వేదికలు అసభ్యకర కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నాయని, వాటిపై చర్యలు ఉంటాయని ప్రకటించారు. తొలగించిన ఒటిటిలకు కోటికిపైగా డౌన్‌లోడ్స్ ఉన్నట్లు తెలిపారు. ఇవి సోషల్ మీడియా ద్వారా అశ్లీల కంటెంట్‌కు సంబంధించిన ట్రైలర్, దృశ్యాలు, వెబ్‌లింక్‌లను ప్రచారం చేస్తున్నాయని వెల్లడించారు. ప్రతి ఒటిటి ప్లాట్‌ఫామ్‌కు 32 లక్షల వీక్షణలు ఉన్నట్లు తెలిపారు. భారత్‌లో ఒటిటి పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఇందులో భాగంగా వెబ్‌సిరీస్‌లకు ఒటిటి అవార్డులను ప్రవేశ పెట్టామన్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాటిపై తప్పక చర్యలుంటాయని ప్రకటనలో పేర్కొన్నారు.



## స్వయంగా యుద్ధ ట్యాంకు నడిపిన కిమ్

**సియోల్, మార్చి 14:** ఉత్తరకొరియా ఈ మధ్య కాలంలో నిరంతర యుద్ధ సన్నద్ధత, ఆయుధాల ప్రయోగ పరీక్షలతో వార్తల్లో నిలుస్తోంది. అగ్రరాజ్యం అమెరికా, పొరుగుదేశం దక్షిణ కొరియాకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేస్తోంది. స్వయంగా ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఎప్పటికప్పుడు సైనిక సన్నద్ధతను పర్యవేక్షిస్తున్నారు. తాజాగా ఆయన సొంతంగా ఓ యుద్ధ ట్యాంకును నడిపినట్లు ఆ దేశ అధికారిక మీడియా వెల్లడించింది. వాటికి సంబంధించిన ఫోటోలను విడుదల చేసింది.

సైనిక స్ఫూర్తి నింపేందుకు స్వయంగా కిమ్ రంగంలోకి దిగినట్లు కూడా పేర్కొంది. ఇటీవల అభివృద్ధి చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ట్యాంకుల పనితీరును సైనికులతో ఆయన పర్యవేక్షించినట్లు తెలిపింది. అమెరికా, దక్షిణ కొరియా వార్షిక సైనిక విన్యాసాలు గురువారంతో ముగిసాయి. వీటిని ఉత్తర కొరియా తమపై ఆక్రమణకు సన్నాహకంగా అనుమాని స్తోంది. ఈ నేపథ్యంలో ప్రతిస్పందనగా ట్యాంకు లతో తమ పాటవాన్ని ప్రదర్శిస్తోంది. భారీ యుద్ధ ట్యాంకులతో చేసిన విన్యాసాల్లో ఉత్తర కొరియా సైన్యం అత్యంత కఠిన పరిస్థితుల్లో శత్రువులను ఎదుర్కోవడానికి సిద్ధమైనట్లు కూడా వెల్లడించింది. డమ్మీ లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేసినట్లు చెప్పింది.

## పదేళ్ల క్రితం మలేసియా విమానం అదృశ్యం



### పైలట్ ఆత్మహత్య స్కెచ్!

**కౌలాలంపూర్, మార్చి 14:** మలేసియా ఎయిర్‌లైన్స్ విమానం ఎంహెచ్ 370 అదృశ్యమై పదేళ్లు అవుతోంది. ఇప్పటికీ ఈ విమానం మిస్సింగ్ ఓ మిస్టరీగా మిగిలింది. దీనికి సంబంధించి పలు కథనాలు వార్తల రూపంలో తెరపైకి వస్తూనే ఉన్నాయి. మార్చి 8, 2014 మలేసియాలోని కౌలాలంపూర్ నుంచి చైనాలోని బీజింగ్‌కు వెళ్తున్న మలేషియా ఎయిర్‌లైన్స్ విమానం ఎంహెచ్ 370 అదృశ్యమైంది. ఈ విమానాన్ని గుర్తించడానికి అనేక అంతర్జాతీయ ప్రయత్నాలు చేసినప్పటికీ, విమానం విడిభాగాలుగానీ, దాని అదృశ్యానికి సంబంధించిన కచ్చితమైన వివరాలు గానీ గుర్తించలేకపోయారు. ప్రమాద సమయంలో ఈ విమానంలో 239 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ విమానం కౌలాలం పూర్‌లో టేకాఫ్ అయ్యాక 39 నిమిషాల తర్వాత ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో సిగ్నల్ కోల్పోయి అదృశ్యం అయింది. ఈ విమానం అదృశ్యంపై పరిశోధన చేసిన బృందంలోని సభ్యుడైన బ్రిటన్ ఏవియేషన్ నిపుణుడు, పైలట్ సైమన్ హార్డీ తాజాగా కీలక విషయాలు వెల్లడించారు. దీనిపై పరిశోధన చేసిన హార్డీ.. ఈ విమాన అదృశ్యం సదరు పైలట్ జహారీ అహ్మద్ షా ఆత్మహత్య చేసుకోవా లనే పథకంలో భాగంగానే జరిగినట్లు వెల్లడించారు.

ఎంహెచ్ 370 విమానం పైలట్ జహారీ అహ్మద్ షా.. తోటి ప్రయాణికులను తన ఆత్మహత్య పథకంలో భాగంగా విమానం అదృశ్యం చేసినట్లు సైమన్ హార్డీ తెలిపారు. ప్రమాద సమయంలో దక్షిణ హిందూ సముద్రంలో గేల్విన్క్ ఫ్రాక్చర్ జోన్‌లో విమానం అదృశ్యం అయ్యేలా పైలట్ భావించినట్టు తన పరిశోధనలో తేలిందని పేర్కొన్నారు. విమానం అదృశ్యం విషయంలో ఎఫ్‌బిఐ పరిశోధనలో కూడా దాదాపు దగ్గరగా ఉన్న ఇటువంటి ఒక ముగింపు వచ్చినట్లు నివేదికలు ఉన్నాయని తెలిపారు. విమాన అదృశ్యానికి సంబంధించిన దర్యాప్తు 2017లో ముగిసింది. అయితే గతంలో హార్డీకి తన పరిశోధనను రుజువు చేసుకోవడానికి సమయం లేదని తెలిపారు. గతంలో ఎంహెచ్ 370 విమానం సముద్రంలో భూకంపాలు సంభవించే ప్రాంతంలో అదృశ్యంఅయినట్లు నమ్మినట్లు తెలిపారు.

## ఆర్మీ మేజర్, 16 మంది జవాన్లపై దాడి

### ధాబా యజమాని, మరో ముగ్గురు అరెస్ట్

**చండీగఢ్, మార్చి 14:** ఆర్మీ మేజర్, 16 మంది జవాన్లపై సుమారు 35 మంది దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు దాబా యజమానితో సహా నలుగురిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం వెతుకు తున్నారు. పంజాబ్‌లోని రోపార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లడఖ్ స్కౌట్స్‌కు చెందిన మేజర్ సచిన్‌సింగ్ కుంతల్, 16 మంది సైనికులు లాహౌల్‌లో జరిగిన స్నో మారథాన్‌లో పాల్గొని విజయం సాధించారు. అనంతరం తిరిగి వస్తున్న వారు సోమవారం రాత్రి మనాలి, రోపర్ రహదారి లోని భరత్‌ఘడ్ సమీపంలో రోడ్డుపక్కన ఉన్న ఆల్‌ఫైన్ దాబా వద్ద ఫుడ్ కోసం ఆగారు. కాగా, తిన్న తరువాత యుపిఐ ద్వారా బిల్లు చెల్లిస్తామని ఆర్మీ మేజర్, జవాన్లు తెలిపారు. అయితే క్యాష్ కావాలని దాబా యజమాని డిమాండ్ చేశారు. ఆర్మీ మేజర్ ఆన్‌లైన్‌లో బిల్లు చెల్లించడంతో దాబా యజమాని వాగ్వాదానికి దిగాడు. ఈ నేపథ్యంలో దాబాకు చెందిన సుమారు 35 మంది వ్యక్తులు, ఆర్మీమేజర్, జవాన్లపై దాడి చేశారు.

ముఖంపై పంచ్‌లు ఇవ్వడంతోపాటుకర్రలు, ఇనుప రాడ్లతో వారిని కొట్టారు. అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. మరోవైపు ఈ దాడిలో ఆర్మీమేజర్ తీవ్రంగా గాయపడిన సొమ్మసిల్లి పడిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆర్మీమేజర్, సైనికులను ఆసుపత్రికి తరలించారు. దాబా యజమాని, మేనేజర్‌తో సహా నలుగురిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం పోలీసులు వెతుకుతున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆసుపత్రిలో చేరిన మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్

**ముంబై, మార్చి 13:**జ్వరం ఛాతీలో ఇన్ఫెక్షన్‌తో మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు.మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ఆసుపత్రిలో చేరారు. పుణేలోని భారతీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు, వైద్యుల బృందం ఆమె ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భారత రాష్ట్రపతిగా పనిచేసిన తొలి మహిళగా ప్రతిభ చరిత్ర సృష్టించారు.2007 నుంచి 2012 వరకు పదవిలో ఉన్నారు.

## లోక్‌సభ ఎన్నికల బరిలో మైసూర్ మహారాజు



### సిట్టింగ్ ఎంపికి బిజెపి షాక్

**బెంగళూరు, మార్చి 14:** త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు 72 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను బిజెపి విడుదల చేసింది. తొలి జాబితాలో దేశవ్యాప్తంగా 195 స్థానాలకు అభ్యర్థుల పేర్లను ఖరారు చేయగా, నేటి జాబితాలో పలువురు ప్రముఖులకు స్థానం కల్పించింది. ఇక ఈ జాబితాలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఆరు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటిం చింది. రెండు లిస్ట్‌లు కలిపి ఇప్పటి వరకు మొత్తం 267 స్థానాలకు అభ్యర్థులను కాషాయ పార్టీ ప్రకటించింది. ఇక తాజా లిస్ట్‌లో కర్ణాటకలోని మైసూర్ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపి ప్రతాప్‌సింహాకు బిజెపి షాక్ ఇచ్చింది. మైసూర్ రాజ వంశీయుడు యదువీర్ కృష్ణదత్త చామరాజను బరిలోకి దింపింది. గతేడాది పార్ల మెంట్‌లో జరిగిన భద్రతా వైఫల్యం వివాదంలో మైసూర్ ఎంపి ప్రతాప్‌సింహ కేంద్రబిందువుగా ఉండటమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. డిసెంబర్‌లో శీతాకాల సమావేశాలు జరుగుతుండగా లోక్‌సభ సందర్శకుల గ్యాలరీ నుంచి ఇద్దరు ఆగంతకులు సభలోకి దూకిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టియర్‌గ్యాస్‌ను ప్రయోగించారు. అయితే సత్వరమే స్పందించిన ఎంపిలు వాళ్లను నిలువరించి భద్రతా సిబ్బందికి అప్పగించారు. ఈ కేసులో నిందితులిద్దరూ మైసూర్ ఎంపి ప్రతాప్‌సింహాద్వారానే విజిటర్స్ పాస్‌లు పొందినట్లు అధికారులు గుర్తించారు. పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన ఘటనపై ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. దీనిపై సభలో ప్రధాని నరేంద్రమోడీ ప్రకటన చేయాలని, ప్రతాప్‌సింహాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ వివాదం నేపథ్యంలోనే బిజెపి ప్రతాప్‌సింహాకు టికెట్ నిరాకరించినట్లు సమాచారం. ఇక లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ తనకు టికెట్ ఇవ్వకుంటే తన మద్దతుదారులు, అభిమానులు ఎలాంటి నిరసనలు చేపట్టరాదని మైసూర్ ఎంపి కోరారు. తన రాజకీయ ప్రయాణానికి ప్రధాని మోడీయే కారణమని, ఆయనకు రుణపడిఉంటానన్నారు. మోడీ కోసం అందరం కలిసి పనిచేద్దామని పిలుపు నిచ్చారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. అంతేగాక బిజెపి రెండో అభ్యర్థుల జాబితాను ప్రకటించిన వెంటనే మైసూర్ రాజ వంశాన్ని సింహా అభినందిం చారు. మహారాజా యదువీర్‌కు అభినందనలు తెలిపారు.

## బీహార్‌లో ఐదుసీట్లలో ఎల్జేపీ పోటీ

### తండ్రిస్థానం హాజీపూర్‌నుంచే చిరాగ్‌పాశ్వాన్



**న్యూఢిల్లీ, మార్చి 14:** బీహార్ లోక్‌సభ స్థానాల్లో బిజెపి ఎట్టకేలకు చిరాగ్‌పాశ్వాన్‌కే మొగ్గుచూపిం చింది. తన సమీపబంధువు పశుపతి పరాస్‌పై తన తండ్రి ప్రాతినిధ్యం వహిస్తున్న హాజీపూర్‌స్థానం నుంచే చిరాగ్‌పాశ్వాన్‌ను పోటీకి దించుతోంది. ఎన్డీయేపై అలిగి వెళ్లిన చిరాగ్ మళ్లీ కూటమిలోకి రావడంపై స్వాగతించిన బిజెపి చిరాగ్ ప్రాధాన్య తలను గుర్తించింది. బీహార్‌లో చిరాగ్‌పాశ్వాన్ లోక్‌జనశక్తిపార్టీకి ఐదు సీట్లు కావాలని తన తండ్రి రామ్‌విలాస్ పాశ్వాన్ ఏడుసార్లు ప్రాతినిధ్యం వహించిన హాజీపూర్ స్థానంకూడా తమకే కావాలనికోరారు. గత ఎన్నికల్లో చిరాగ్ బంధువు పశుపతిపరాస్ ఈస్థానంనుంచి గెలిచారు. ఇక ఉపేంద్ర కుష్వాహా, జితన్‌రామ్ మాంఝిలు ఒక్కొక్కస్థానం నుంచి పోటీచేస్తారు. చిరాగ్ పాశ్వాన్‌పై ధ్వజమెత్తిన పశుపతి పరాస్ బిజెపి మిత్రపక్షంగా మారినసంగతి తెలిసిందే.

ప్రతిపక్షంలోని ఆర్జేడీ తమకు ఎనిమిదిస్థానాలు ఇస్తామని చెప్పినా బిజెపితో చేసుకున్న ఒప్పందం, తన తండ్రి కాలంనుంచి ఉన్న అనుబంధం కారణంగా ఐదుసీట్లకే పరిమితం అయినట్లు చిరాగ్ చెప్పారు. బీహార్‌లో ఓట్లు చీలిక మొత్తం నితీష్ కుమార్ జెడియు, లాలూప్రసాద్ ఆర్జేడీ, బిజెపిల మధ్యనే ఉంటుందని అంచనా. పాశ్వాన్ ఓట్లు ఆరుశాతం వరకూ ఉండవచ్చని చిరాగ్ తండ్రి రామ్‌విలాస్‌పాశ్వాన్ ఈ కులం ఓట్లలో మంచి పలుకుబడి ఉన్ననేతగా ఎదిగారు. తన తండ్రి ఓటు బ్యాంకుకు చిరాగ్ అసలైన వారసుడిగా బిజెపి గుర్తిస్తోంది. అయితే నితీష్‌కుమార్‌తో ఉన్న విభేదాలు అలాగే కొనసాగుతున్నాయి. జనవరిలో ఎన్డీయేలో చేరినతర్వాత ఇప్పటివరకూ చిరాగ్ నితీష్‌ను కలవలేదు.ఇవన్నీ పక్కనపెడితే బిజెపి కూడా చిరాగ్‌పాశ్వాన్‌వైపే మొగ్గుచూపించింది.

# అర్హులైన పేదలకు కేంద్ర పథకాలు అందాలి

## పార్టీ కార్యకర్తలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచన



బోరబండ సైట్-3లో మహిళలకు గ్యాస్‌స్టవ్‌లను అందజేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), మార్చి 14, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రతి కార్యకర్త అర్హులైన పేదవాళ్లకు అందేలా చూడాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం సికిందరాబాద్ పార్లమెంటు పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్రం మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడుగడుగున మహిళలు కేంద్రమంత్రికి హారతులతో స్వాగతం పలికారు. ఎప్పటికపుడు ప్రజా అవసరాలను తెలుసుకుని అవసరమయ్యే విధంగా నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరుగు తుందన్నారు. నియోజకవర్గం పరిధిలోని శ్రీనగర్‌కాలనీలో శాలివాహననగర్ పార్కులో ఓపెన్ జిమ్‌ను, యూసుఫ్‌గూడ గణపతి కాంప్లెక్స్ దగ్గర ప్రగతినగర్ పార్కులో ఓపెన్ జిమ్‌ను, వెంగళరావునగర్ కల్లుకాంపోండ్ గల్లిలో పవర్ బోర్‌వెల్‌ను, లక్ష్మీనగర్ హనుమాన్ దేవా లయం సమీపంలో పవర్ బోర్‌వేర్‌ను, ఎర్రగడ్డ జనప్రియ గ్రౌండ్ దగ్గర పవర్ బోర్‌వెల్‌ను, కళ్యాణ్‌నగర్ పార్కులో ఓపెన్ జిమ్‌ను బోరబండ సైట్-3లోని బ్రాహ్మణవాడిలో పవర్ బోర్‌వెల్‌ను, రహ్మత్‌నగర్ డివిజన్ అబీబ్ ఫాతిమా నగర్‌లో పవర్‌బోర్‌వెల్‌ను ప్రారం భించారు. అదేవిధంగా మహిళలకు గ్యాస్‌స్టవ్‌లను అందజేశారు. దేశప్రజలంతా మరోసారి నరేంద్ర మోడీ ప్రధానిగా కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ కుంభాల గంగరాజు, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే లంకల దీపక్‌రెడ్డి, అట్లూరి రామకృష్ణ, కొత్త వెంకటేష్, షర్మిల జాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఇంటర్ పరీక్షలు

## 9 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు

## రేపటి నుంచి ప్రారంభం కానున్న మూల్యాంకనం

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత నెల ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు గురువారంతో ముగిశాయి. నేటి(శుక్రవారం) నుంచి 19 వరకు బ్రిడ్జి కోర్సులకు సంబంధించిన పరీక్షలు జరగనున్నాయి. ఇంటర్ ప్రధాన పరీక్షలు ముగియడంతో రేపటి(శనివారం) నుంచి ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. గురువారం జరిగిన సెకండియర్ పరీక్షల్లో 9 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. ఇంటర్ పరీక్షలు మొదలై 12 రోజులు అవుతున్నాయి. 12వ రోజుతో ఇంటర్ ప్రధాన పరీక్షలు ముగిశాయి. గురువారం కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలు జరిగాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరం కెమిస్ట్రీ పేపర్-2, కామర్స్ పేపర్-2 పరీక్షలు జరిగాయి. 9 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాగా.. వాటిలో వికారా బాద్‌లో 8 కేసులు నమోదు కాగా.. మహబూబాబాద్‌లో ఒక కేసు నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా తెలిపారు. చివరి రోజు పరీక్షలకు 96.6 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో జరిగిన పరీక్షలకు 4,44,812 మంది విద్యార్థులు రిజి స్టర్ చేసుకోగా వారిలో 4,29,276 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 96.6 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా .. 15,536 మంది గైర్హాజరు అయ్యారు. జవాబు పత్రాలకు సంబంధించిన మూల్యాంకనాన్ని రేపటి(శనివారం) నుంచి ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో కొత్తగా భద్రాది కొత్తగూడెం జిల్లాలోనూ మూల్యాంకన కేంద్రం ప్రారంభం కానుండగా.. దాంతో కలిపి మొత్తం 16 కేంద్రాల్లో మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. ఇప్పటికే సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభమై కొనసాగుతోంది. ఎక్కువ జవాబు పత్రాలు ఉన సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం ఈ నెల 4 నుంచే ప్రారంభమైంది. రాష్ట్రంలోని 14 కేంద్రాల్లో సంస్కృతం మూల్యాంకనం ప్రారంభం అయింది. సంస్కృతం జవాబు పత్రాలు రాష్ట్రంలో సుమారు 7.60 లక్షల వరకు ఉన్నట్టు అధికారులు తెలిపారు. వాటికి సంబంధించిన మూల్యాంకనానికి సమయం పడుతుంది కాబట్టి వాటి మూల్యాంకనాన్ని ప్రతి ఏడాది ముందుగానే ప్రారంభిస్తున్నట్టుగానే..ఈ ఏడాది కూడా ఇప్పటికే సంస్కృతం జవాబుపత్రాల మూల్యాంకనం ప్రారంభించారు. ఈ నెల 14తో ఇంటర్ వార్షిక పరీక్షల ప్రధాన పరీక్షలు ముగియనున్న నేపథ్యంలో .. ఈ నెల 16 నుంచి విడతల వారీగా లాంగ్వేజెస్, సబ్జెక్టుల మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు. మొత్తం 4 విడతల్లో మూల్యాంకనాన్ని కొనసాగిస్తారు.

# ప్రత్యామ్నాయ ఆదాయమార్గాల అన్వేషణలో టిఎస్ఆర్టీసి

## లాజిస్టిక్స్ మోడల్ కౌంటర్లు ఏర్పాటు మొదటగా హైదరాబాద్‌లో

## రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ఏర్పాటు చేస్తాం: ఎండి సజ్జనార్

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త :** ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను పెంచుకునే చర్యలకు టీఎస ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా వినియోగదారులకు వేగవంతమైన సేవలు అందించేందుకు లాజిస్టిక్స్ మోడల్ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నది. దీంతో వినియోగదారుల పార్సిళ్లను ఇంటి వద్దనే పికప్ చేసుకోవడంతో పాటు ఇంటి వద్దనే డెలివరీ చేయనున్నారు. ముందుగా హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ మోడల్ కౌంటర్‌ను సంస్థ ఎండి విసి సజ్జనార్ గురువారం ప్రారంభించారు. కొత్తగా ఏర్పాటు చేసిన కౌంటర్‌లో పార్శిల్‌ను బుకింగ్ చేసి రశీదును వినియోగదారునికి ఆయన అందజేశారు. అనంతరం లాజిస్టిక్స్ విభాగంలో కొత్త లోగో బ్రోచర్‌ను ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాటు చేశారు. పార్సిళ్ల హో పికప్, డెలివరీల కోసం వినియోగించే కొత్త వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సజ్జన్నార్ మాట్లాడుతూ టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం తెలంగాణలో అతి వేగంగా పార్సిళ్లను డెలివరీ చేసే వ్యవస్థ అని పేర్కొన్నారు. ప్రతీ రోజు సగటున 15 వేల పార్సిళ్లను బట్వాడా చేస్తున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 60 లక్షల పార్సిళ్లను ఆర్టీసీ బస్సుల్లో రవాణా చేశామని పేర్కొన్నారు. ఆ పార్సిళ్ల రవాణా వల్ల ఆర్టీసీకి సుమారు రూ.120 కోట్ల మేర రెవెన్యూ వచ్చిందని వెల్లడించారు. సంస్థకు టికెట్ ఆదాయం 97 శాతం వస్తుండగా, టికెటేతర ఆదాయం 3 శాతమే వస్తోంది. ప్రత్యామ్నాయ ఆదాయాన్ని పెంచుకోవాలని నిర్ణయించిన సంస్థ ప్రైవేట్ మార్కెట్‌కు దీటుగా లాజిస్టిక్స్ విభాగాన్ని బలోపేతం చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో మోడల్ కౌంటర్‌ను ప్రారంభించామనీ, త్వరలోనే ఇలాంటి కౌంటర్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. లాజిస్టిక్స్ విస్తరణ, పెట్రోల్ బంకుల ఏర్పాటుతో పాటు జీవా వాటర్ బాటిల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అంతేకాకుండా సంస్థకు అధిక ఆదాయం వచ్చేలా బస్ స్టేషన్లలో స్టాళ్లను సైతం ఆర్టీసీ నిర్మిస్తోందని ఈ సందర్భంగా టీఎస్ఆర్టీసీ ఎండి వీసీ సజ్జన్నార్ వెల్లడించారు.



గురువారం దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ సర్వీసును ప్రారంభిస్తున్న సంస్థ ఎండి విసి సజ్జనార్

# యాదగిరిగుట్ట ఇన్‌చార్జి ఇఒ రామకృష్ణరావుపై బదలీ వేటు


బదలీ అయిన ఇఒ

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ ఇన్‌చార్జి ఇఒ రామకృష్ణరావుపై బదలీవేటు పడింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ నెల 11న యాదాద్రి ఆలయాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సందర్శించారు. ప్రభుత్వ అధికార పర్యటన నేపథ్యంలో దేవదాయశాఖ చేసిన ఏర్పాట్లలో ప్రోటోకాల్ వివాదానికి దారితీసింది. ఉపముఖ్యమంత్రికి ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని ప్రచారం జరిగిన దృష్ట్యా ప్రస్తుతం ఇన్‌చార్జి ఇఒ రామకృష్ణారావును అక్కడి నుంచి బదలీ చేశారు. నూతన ఇఒగా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావును నియమించింది.

# దిగుబడులు పెంచేందుకు ఇక్రిశాట్ కృషి

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** వ్యవసాయంలో పంటల దిగుబడులు పెంచేందుకు ఇక్రిశాట్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వేరుశెనగ సాగులో ఫంగల్ సమస్యలకు చెక్ పెట్టాలని నిర్ణయించింది. తద్వారా దిగుబడులను పెంచేందుకు చర్యలు ప్రారంభించింది. దేశంలోని వివిధ శీతోష్ణ, భూసార పరిస్థితులను ఆధారంగా చేసుకుని అఫ్లోటాక్సిన్ (ఆస్పిరిజెల్లా)ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తోంది. అఫ్లోటాక్సిన్ క్యాన్సర్‌కు దారితీస్తుందని పరిశోధనలు స్పష్టం చేస్తుండటంతో ఆ ఫంగస్ సోకిన వేరుశెనగ వినియోగాన్ని ఇప్పటికే కొన్ని దేశాలు పూర్తిగా నిషేధించగా, మరికొన్ని దేశాలు కఠిన మైన నిబంధనలు అమలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆస్పిరిజెల్లాను నియంత్రించగలిగితే వేరుశెనగ దిగుబడితో పాటు, రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా దృష్టి సారించినట్ల ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు వెల్లడించారు.

# సాయుధ పోరాటవీరుల చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** పేద ప్రజలకు లక్షల ఎకరాల భూములు పంపిణీ చియించిన ఘనత తెలంగాణ సాయుద పోరాట వీరులదని సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం సాయుద పోరాట అమర వీరుల 76వ వర్థంతి సందర్బంగా హుస్నాబాద్‌లో అణభేరి ప్రభాకర్‌రావు విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలసి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో అమరులైన అమరవీరుల సమాదుల వద్ద నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీరుల చరిత్రను ప్రభుత్వం పాఠ్య పుస్తకాలలో చేర్చాలని, హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై అమర వీరుల స్థూపాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపి ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సిఎఎ జివోను తెరపైకి తీసుకొచ్చిందని, ఆ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎడల వనేష్, కొమ్ముల భాస్కర్, అందె అశోక్, జేరిపోతుల జనార్ధన్, బెక్కంటి సంపత్, కనుకుంట్ల శంకర్, జనగామ రాజ్‌కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

# అనుమానాస్పదస్థితిలో విద్యార్థిని ఆత్మహత్య

## ప్రేమ వ్యవహారమే అంటూ అనుమానం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మార్చి 14, ప్రభాత వార్త:** అనుమానాస్పదస్థితిలో విద్యార్థి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ వెంక టేశ్వర్లు ప్రకారం.. ములుగు జిల్లా వెంకటాపురం మం డలం అలుబాకకు చెందిన సుంకర సాహితి ఉన్నత చదువుల కోసం నగరానికి వచ్చి చైతన్యపురి లోని ఓ ప్రైవేటు ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటుంది. హాస్టల్లో ఉంటే ఎంబిఎ చదువుతున్న విద్యార్థిని సాహితీ గురువారం తను ఉంటున్న మహాలక్ష్మి హాస్టల్లో అనుమానస్పర స్థితిలో ఫ్యానుకు ఉరివేసుకొని కనిపించింది. ఈ విషయమై మృతురాలి బంధువులు ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకొని సాహితీ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు అన్నికోణాల్లో విచారం చేపడుతున్నామని తెలిపారు. మృతురాలి ఫోన్ వాట్సాప్ చాటింగ్ పరిశీలిస్తున్నామని ఇతర అంశాలపై కూడా విచారణ జరుగుతున్నామని పేర్కొన్నారు. కాగా ఓ రాజకీయ నాయకుడి కొడుకుతో ప్రేమ వ్యవహారం కారణంగానే సాహితి మరణించి ఉంటుందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగి స్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.


సాహితి (ఫైల్)

# రెడ్డి కార్పొరేషన్ చరిత్రాత్మక నిర్ణయం

## రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి

**హుస్నాబాద్, మార్చి14, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని రెడ్డి సంక్షేమశాఖ సంఘం అధ్యక్షులు మర్యాల కమలాకర్‌రెడ్డి అన్నారు. గురువారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి మండలి ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్పోరేషన్ ఏర్పాటు చేసేందుకు మద్దతు తెలిపిన రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి, హుస్నాబాద్ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్‌ను హుస్నాబాద్‌లోని ఆయన నివాసంలో కలసి శాలువాతో సత్కరించారు. మంత్రిని సత్కరించిన వారిలో సంఘం కార్యదర్శి ముప్పిడి రాజిరెడ్డి, కోశాధికారి మల్లారెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### బిసిల పక్షపాతిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చినట్లుగానే సంక్షేమపథకాల అమలుతో పాటు బిసి వర్గాల పక్షపాతిగా నిలిచాడని బిసి సంక్షేమసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల అయిలేష్‌యాదవ్ కొనియాడారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న బిసిల కులాలకు కార్పోరేషన్‌లు ఏర్పాటు నిర్ణయాన్ని వారు స్వాగతించారు.

# ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

## జస్టిస్ చంద్రకుమార్ డిమాండ్

**హైదరాబాద్, మార్చి 14,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో, ఉద్యమకారులపై పెట్టిన కేసులు, కెసిఆర్ పదేళ్లపాలనలో ప్రజలపై పెట్టన తప్పుడు కేసులను ఉప సంహ రించుకోవాలని హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో లౌకిక ప్రజాస్వామ్య ఐక్యకార్యాచరణ కమిటీ -తెలంగాణ ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి జస్టిస్ చంద్రకుమార్‌తోపాటు, రిటైర్డ్ ఐఎఎస్ అకునూరి మురళి, నైనాల గోవర్ధన్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా జస్టిస్‌చంద్రకుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యే రాష్ట్ర ఉద్యమంలో మొదటి మలిదశ పోరాటాల్లో వందలమంది త్యాగాలు, బలిదానాలతో సాగిందన్నారు. కొన్ని వందల మంది విద్యార్థులు ,పోరాటయోధులు ఈఉద్యమంలో అమరులయ్యారన్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఆఅమరుల కుటుంబాల్లో ఎలాంటి వెలుగులు కనిపించడం లేదన్నారు. త్యాగాల చరిత్రపై అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లలో ఉద్యమకాలం నాటి కేసుల్ని రద్దుచేయకపోవడమే కాకుండా ప్రశ్నించిన వారిపై అనేక అక్రమ కేసులు బనాయించిందన్నారు. కావున అనేక వందల మంది సామాజిక ఉద్యమకారులతో సహకారంతో అధికారంలోకి వచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, ఉద్యమకారులకు మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ఆధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి తెలంగాణ ఉద్యమకారులు పృధ్వీరాజ్, సిపిఎంఎల్ నేత గోవర్ధన్, జర్నలిసున్ట రఘు, విఠల్, కరుణాకర్ దేశాయ్, సోగర బేగం, శ్రావ్యా తదితరులు పాల్గొన్నారు.




# 20, 21న తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారాల ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 14 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయో వివిధరంగాల్లో విశేషకృషిచేసిన 46మంది ప్రముఖులకు కీర్తి పురస్కారాలతో సత్కరిస్తున్న విషయం విదితమే. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన నిపుణుల సంఘం ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రముఖులను పురస్కారాల గ్రహీతలుగా ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గురువారం తెలిపారు. పురస్కారాలకు ఎంపికైన వారిలో పి.శ్రీహరిదాసు-ఆధ్యాత్మిక సాహిత్యం; ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి- ప్రాచీన సాహిత్యం; దాట్ల దేవదానంరాజు-సృజనాత్మక సాహిత్యం; జాలాది రత్నసుధీర్-కాల్పనిక సాహిత్యం; డా. జి.వి.రత్నాకర్-అనువాద సాహిత్యం; డా. గుర్రం సీతారాములు-అనువాదం; షేక్ మహబూబ్‌జాన్-బాలసాహిత్యం; నామని సుజనాదేవి-ఉత్తమ రచయిత్రి; రంగరాజు పద్మజ-ఉత్తమ రచయిత్రి; డా. పెరుగు రామకృష్ణ-వచన కవిత; మేడిచర్ల ప్రభాకర్‌రావు-పద్యరచన; డా. కె.బాలస్వామి-పద్యరచన; చొప్పదండి సుధాకర్-కథ; డా. కె.శ్రీదేవి- నవల; దురికి మోహనరావు-హాస్యరచన; దాస్యం సేనాధిపతి-వివిధ ప్రక్రియలు; ఆకెళ్ళ శివప్రసాద్-ఉత్తమ నాటకరచయిత; మోహన్ సేనాపతి-ఉత్తమ నటుడు; లలితారాజ్-ఉత్తమనటి; గరికపాటి కాళిదాస్-నాటకరంగం; డా. పాటిబండ్ల రామమోహనరావు-జనరంజక విజ్ఞానం; డా. సి.శ్రీనివాసరాజు-పరిశోధన; ఆచార్య ఎం.గోనానాయక్-భాష; ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు- సాహిత్య విమర్శ; డా. జి.రఘురామశర్మ- అవధానం; కొల్లాపురం విమల-మహిళాభ్యుదయం; కొడాలి వెంకటేశ్వరరావు- లలితసంగీతం; ప్రసన్నకుమారి-శాస్త్రీయ సంగీత విద్యాంసురాలు; ఎం.భిక్షునాయక్-జానపద గాయకుడు; ఎస్.కె.బాబుజి-జానపద కళలు; కల్వకోట వెంకట సంతోష్‌బాబు-జీవితచరిత్ర; డా. బుర్ర మధుసూదనరెడ్డి- పత్రికా రచన; డా. ఆర్.ఎల్.వి. రమేష్-ఆంధ్రనాట్యం; డా. ఎస్.పి.భారతి- కూచిపూడి నృత్యం; జి.వి.ఎన్.రాజు-వ్యక్తిత్వ వికాసం; షరీఫ్‌గోరా- హేతువాద ప్రచారంలో కృషి; డా. చేగొని రవికుమార్- గ్రంథాలయ సమాచార విజ్ఞానం; అనుముల శ్రీనివాస్-గ్రంథాలయకర్త; మాడిశెట్టి గోపాల్-సాంస్కృతికసంస్థ నిర్వహణ; బి.వి.సత్యనగేష్-ఇంద్రజాలం; మృత్యుంజయ-కార్టూనిస్ట్; డా. నూనె వెంకటయ్య-జ్యోతిషం; సి.రామనాథశర్మ-ఉత్తమ ప్రధానోపాధ్యాయులు; గౌరివేముల-చిత్రలేఖనం మహిళ; తగుళ్ళ గోపాల్-వచన కవిత, యువకవి; ఎన్.వి.రఘువీర్ ప్రతాప్-తెలుగు గజల్‌లకు నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో మార్చి 20, 21వ తేదీల్లో మధ్యాహ్నం 2.30గంటల నుండి జరిగే ప్రత్యేక ఉత్సవంలో కీర్తి పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 5,116 రూపాయల నగదు, శాలువతో ఘనంటా సత్కరించడం జరుగుతుందని రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ తెలిపారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా

# మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలి

## బిసి విద్యార్థుల మహాదీక్షలో ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్


విద్యార్థులతో కలిసి దీక్షలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య, వేముల రామకృష్ణ, తదితరులు

**హైదరాబాద్, మార్చి 14,ప్రభాతవార్త:** పెరిగిన ధరలకు అనుగుణంగా రాష్ట్రంలోని 8లక్షలమంది ఎస్సీ,ఎస్టీ,బిసి, గురుకుల పాఠశాలలు, కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్‌ఛార్జీలు , 16లక్షలమంది కాలేజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పెంచాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం విద్యానగర్‌లో బిసివిద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన మహాధీక్ష కు కృష్ణయ్య హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఆరేళ్ల క్రితం ఆనాటి అధరల ప్రకారం నిర్ణయించిన మెస్‌ఛార్జీలు స్కాలర్‌షిప్‌లు కొనసాగిస్తున్నారని ఇటీవల, నిత్యావసర వస్తువులు ధరలు, నూనెలు, పప్పులు, కూరగాయల ధరలు రెండింతలు పెరగడంతో హాస్టల్ మెను పాటించడానికి డబ్బులు సరిపోవడం లేదన్నారు. దీంతో విద్యార్థులు గుడ్లు, పండ్లు తగ్గించడంతోపాటు. నాసీరకం ఆహారం పెడుతున్నారన్నారు. హోటల్‌లో ఒకపూట భోజనానికి 80నుంచి 120వరకు వసూలు చేస్తున్నప్పుడు హాస్టల్ విద్యార్థులకు ఒకపూటకు రూ.10ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. భావిభారత పౌరులకు రూ.10తో నాసిరకం భోజనం పెడితే ఎలా అభివృద్ధి చెందుతారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించి విద్యార్థులకు మెస్‌ఛార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సుధాకర్, నందగోపాల్, చంద్రశేఖర్‌గౌడ్, నర్సింహ్మాగౌడ్, జి.కృష్ణయాదవ్, రాందేవ్ మోదీ, హరీష్, నిఖిల్, ప్రవళిక, ఉమా, రిసీతా, ఘూన్స్రశ్రీ, స్వాతి, యామిని తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

## మహాధర్నాలో సంయుక్త కిసాన్ మోర్చా నేతలు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 14, ప్రభాతవార్త:** రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందని సంయుక్త కిసాన్ మోర్చా నేతలు అన్నారు. గురువారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో కిసాన్ మోర్చా కన్వీనర్ టి.సాగర్ అధ్యక్షతన మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్ర పాలకులకు వ్యతిరేకంగా చేస్తున్న రైతు ఉద్యమాన్ని అణచటానికి కేంద్ర పాలకులు అవలంభిస్తున్న పాశవిక చర్యలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా మహాధర్నాలు చేపట్టటం జరుగుతోందని తెలిపారు. పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని, 29 ముఖ్యమైన కార్మిక చట్టాలను ద్దు చేసి తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 200 పని రోజులు పెంచాలని, రోజుకు 600 వేతనం ఇవ్వాలని, 57 సంవత్సరాలు నిండిన రైతులలకు నెలకు పది వేలు పెన్షన్ ఇవ్వాలని, రైతు ఉద్యమంలో చనిపోయిన 750 మంది రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని, లఖింపూర్ ఖేరి దుస్సంఘటనకు బాధ్యులైన కేంద్ర మంత్రిని కఠినంగా శిక్షించాలని, యువరైతు శుభకరణ్ మరణానికి కారకులైన హోంమంత్రి అమిత్‌షా, హరియాణా ముఖ్యమంత్రి ఎం.ఎల్ కట్టార్‌లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పశ్య పద్మ మాట్లాడుతూ కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించటానికి ప్రజలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాధర్నాలో కిసాన్‌మోర్చా కన్వీనర్ రాయల చంద్రశేఖర్, భిక్షపతి, మండల వెన్న, జక్కుల వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు బి.వెంకట్, కే.కాంతయ్య, వెంకట్రామ్, కార్మిక సంఘం నాయకులు భూపాల్, సూర్యం, ఎం.శ్రీనివాస్, జనార్దన్, మహిళా సంఘం నాయకులు ఝాన్సీ, అరుణ, అనూరాధ, లిజి, సంధ్య, సజయ, దేవి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.


సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో పాల్గొన్న నేతలు

## ప్రజల మనోభావాల మేరకే టిజిగా మార్పు

### నేటి నుంచి కొత్త రిజిస్ట్రేషన్లు: రవాణా శాఖ మంత్రి పొన్నం

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల మనోభావాల మేరకే వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లపై టీఎస్‌ను టీజీగా మారుస్తున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. శుక్రవారం నుంచి వాహనాల రిజిస్ట్రేషన్ అన్నీ ఇకపై టీజీగా వస్తాయని ప్రకటించారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు, మనోభావాలను అణచివేసిందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అంతా టీజీగా రాసుకున్నాం అందుకు అనుగుణంగా శాసనసభ ఆమోదంతో టీఎస్‌ను టీజీగా మార్చాలని కేంద్రానికి పంపించాం. అందుకు ఆమోదం లభించింది. గత ప్రభుత్వం మాదిరిగా జీవోలను రహస్యంగా ఉంచాలను కోవడం లేదని స్పష్టం చేశారు. ఈ మధ్య జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఎక్కువగా ప్రయాణం చేసే డ్రైవర్లకు మరోసారి ఫిట్‌నెస్ టెస్టులు చేస్తామని మంత్రి తెలిపారు.

# రుణాలు ఇవ్వడం సామాజిక బాధ్యత

## రైతుల పట్ల నిర్లక్ష్యం, అసహనం వద్దు

### బ్యాంకర్ల సమావేశంలో ఆర్థిక మంత్రి భట్టి



**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రుణాలు ఇవ్వడం సామాజిక బాధ్యతగా గుర్తెరగాలని బ్యాంకర్లకు ఆర్థిక శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క హితవు పలికారు. రుణాలిచ్చే విషయంలో రైతుల పట్ల నిర్లక్ష్యం, అసహనం ప్రదర్శిస్తే వారు ప్రైవేటుకు అప్పులు తెచ్చి రుణ భారం పెరిగి ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందన్నారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రైతుల పట్ల మానవీయ కోణంలో వ్యవహరించాలని స్పష్టం చేశారు. వ్యవసాయం ప్రభుత్వ ప్రాధాన్యత అని, దీంతోపాటు, అనుబంధ రంగాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. గత పాలనలో పలువురు రైతులకు రుణాలు ఇవ్వలేదని, వారికి తాజాగా మంజూరు చేయాలన్నారు. ఈమధ్య రైతుల బకాయిలను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేయాలని కోరారు. రైతులు, నిరుద్యోగులకు రుణాల మంజూరులో అప్పులు తనఖా పెట్టుకోవడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా బ్యాంకులు వారికి అధిక రుణాలు ఇవ్వాలని చెప్పారు. వచ్చే ఐదేళ్లలో డ్వాక్రా సంఘాలకు లక్ష కోట్ల రూపాయలను వడ్డీ లేకుండా రుణాలు ఇప్పించాలని నిర్ణయించామని, అందుకు సహకరించాలని సూచించారు.

పథకాలకు సహకరించండి: వ్యవసాయ మంత్రి తుమ్మల ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ముందుకు తీసుకెళ్లేందుకు బ్యాంకర్లు సహకరించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా వ్యవహరించాలన్నారు. తాకట్టు పెట్టుకుని రైతులకు ట్రాక్టర్లు ఇస్తూ, వాటిని వెల్లించుకుంటే ఆ భూమిపైకి వస్తున్న బ్యాంకులు ఏ గ్యారంటీ లేకుండా వేల కోట్ల రూపాయలను ఇస్తూ, వాటిని రికవరీ కూడా చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో పాడి పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చే రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలన్నారు. పామాయిల్ పంటను అన్ని జిల్లాలకు విస్తరింప చేశామని చెప్పారు. బ్యాంకింగ్ వ్యవస్థ కలుషితం కాకుండా నిజాయితీగా ఉండాలని తెలిపారు. అనంతరం పట్టు గూళ్ల రైతులకు ప్రోత్సాహకం కింద 1,83,41,000 రూపాయల చెక్కును అంద చేశారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎస్‌ఎల్‌బీసీ కన్వీనర్ మిత్ర, ఎస్‌బిఐ సీజీఎం రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎంసి అధినేత్రి మమతాబెనర్జీ తలకు తీవ్రగాయం



**కోల్‌కతా, మార్చి 14:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తీవ్ర గాయాలయ్యాయి. ఆమె తలకు బలమైన గాయం తగిలిందని పార్టీ సోషల్‌మీడియా ఖాతా ఎక్స్ లో పోస్టుచేసింది. ఆసుపత్రి బెడ్‌పై ఉన్న మమతా బెనర్జీ ఫోటోలను పార్టీ పోస్టుచేసింది. నుదుటిపై బలంగా గాయం తగిలినట్లుగా ఫోటోల్లో ఉంది. అదేగాయంనుంచి ధారగా రక్తం కారుతున్న ఫోటోలు కూడా టిఎంసి పోస్టుచేసింది. ముఖంపై రక్తం పాకిన ఆనవాళ్లున్నాయి. ఆమె ఇంట్లో పడిపోవడంతో బలమైన గాయం అయిందని పార్టీ నాయకులు చెపుతున్నారు. వెంటనే ఆమెను కోల్‌కత్తాలోని ఎస్‌ఎస్‌కెఎం ఆసుపత్రిలో చేర్పించామని, గాయానికి కుట్లువేసారని అన్నారు. మమతా బెనర్జీ సత్వరమే కోలుకోవాలని పార్టీ కార్యకర్తలు, నాయకులు దేవాలయాల్లోప్రార్థనలు నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్ మాట్లాడుతూ మా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. మంచి ఆరోగ్యంతో ఆమె తిరిగిప్రజలమధ్యకు వస్తారని ఆయన ఆకాంక్షించారు. ఇదిలా ఉండగా భారత ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ధంకర్ కూడా మమతా బెనర్జీకి గాయాలయ్యాయన్న వార్తలు తెలుసుకుని ఆమె ఆరోగ్యంపై ఆరాతీసారు. సత్వరమే కోలుకోవాలని ఆభగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన సందేశం ఇచ్చారు.

## గ్రూప్-1 పోస్టుల దరఖాస్తు గడువు పెంపు

### రేపటి వరకు అవకాశమిచ్చిన టిఎస్‌పిఎస్‌సి

### ఇప్పటివరకు 2.80 లక్షల దరఖాస్తులు

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రూప్-1 పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచుతూ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్ణయం తీసుకుంది. గురువారం(మార్చి 14) వరకు ఉన్న గడువును కాస్త ఈ నెల 16 వరకు రెండు రోజులపాటు పొడగిస్తున్నట్టు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ గురువారం ఒక ప్రటకనలో తెలిపారు. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ ఫిబ్రవరి 19న నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. గతంలో 560 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం 2022లో జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 4/2022ను రద్దు చేసి.. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం కొత్తగా నోటిఫికేషన్ నంబర్ 2/2024ను జారీ చేసిన సంగతి తెలిసిందే. కొత్తగా 563 గ్రూప్-1 పోస్టులకు కొత్త నోటిఫికేషన్‌ను జారీ చేసి.. కొత్త నోటిఫికేషన్‌కి సంబందించి దరఖాస్తులను ఫిబ్రవరి 23 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. దరఖాస్తులను మార్చి 14 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారని ప్రకటించారు. అయితే అభ్యర్థుల నుంచి విజ్ఞప్తులు రావడంతో దరఖాస్తు గడువును మరో రెండు రోజులు అంటే 16వ తేది వరకు స్వీకరించనున్నట్టు కమిషన్ గురువారం జారీ చేసిన ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రిలిమినరీ పరీక్షను ఆబ్జెక్టివ్ టైప్‌లో జూన్ 9న నిర్వహించాలని.. అలాగే మెయిన్స్ పరీక్షలను అక్టోబర్ 21 నుంచి నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## మానవజాతి మనుగడకు

## మీడియా రంగం తగిన ప్రాధాన్యత కల్పించాలి

### మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 14, ప్రభాతవార్త:** మానవజాతి మనుగడకు ముఖ్య కారణమైన వాతావరణంలో మార్పులు, ప్రకృతి వైపరీత్యాల కథనాలకు మీడియా రంగం తగు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు చెప్పారు. ప్రస్తుతం మీడియా సమకాలీన రాజకీయాలు, వ్యాపార సంబంధమైన అంశాలకు తప్ప ఎంతో కీలకమైన వాతావరణ మార్పులపై వచ్చే కథనాలకు తగినంత ప్రాధాన్యత ఇవ్వడం లేదని వక్తలు విచారం వ్యక్తం చేశారు. యునైటేడ్ స్టేట్స్ కాన్సులేట్ జనరల్ సహకారంతో టియుడబ్ల్యూజె, వ్యూస్ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వాతావరణ మార్పులు అనే అంశంపై రెండు రోజులపాటు జరిగే వర్క్‌షాప్ గురువారం నాడిక్కడ ప్రారంభమైంది. ఈ సందర్భంగా తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లనే ప్రకృతి వైపరీత్యాల రూపంలో సమాజం మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, ఎంతో కీలకమైన వాతావరణ మార్పులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మీడియాపై ఉందన్నారు. ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్ మాట్లా డుతూ జర్నలిస్టులు సమాజంలో రాబోయే విపత్తులు, ప్రమాదాలపై అవగాహన పెంపొం దించుకోవాలన్నారు. సమావేశంలో టియు డబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్‌అలీ, జర్నలిస్టులు ఉమాసుధీర్, పద్మావతి, భీమా రావు, బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

## హాలీవుడ్ తరహాలో తెలుగు సినిపరిశ్రమ అభివృద్ధికి చేయూత

### కె.రాఘవేందర్‌రావుకు మంత్రి కోమటిరెడ్డి హామీ

**హైదరాబాద్, మార్చి 14,ప్రభాతవార్త:** హాలీవుడ్ తరహాలో తెలుగు సినిపరిశ్రమ అభివృద్ధి చెందానికి తెలంగాణ ప్రభుత్వం వసతులు కల్పించి చేయూత ఇస్తుందని సినిమాటోగ్రఫీ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి హామి ఇచ్చారు. గురువారం సిని దర్శకుడు కె.రాఘవేందర్‌రావు మర్యాదపూర్వకంగా రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దర్శకుడితో మాట్లాడుతూ చిత్ర పరిశ్రమ కళాకారులు, ఇతర సాంకేతిక రంగాల కార్మికుల సంక్షేమానికి త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేసి కార్యచరణ ప్రణాళిక కూడా రూపొందిస్తామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో వాస్తవికతకు దగ్గర ఉండే, వక్రీకరణ సినిమాలు తీయాలిన ప్రజలలో శాస్త్రీయ దృకపథం పెరిగేలా సిన్మాలు రావాలని సూచించారు. రాఘవేందర్‌రావు ఈ సందర్బంగా మాట్లాడుతూ కొమటిరెడ్డి వెంకటరెడ్డిగారు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని చెప్పారు. కళాకారులకు అవార్డులు ఇవ్వాలనే నిర్ణయం కళల ప్రోత్సహకం ఉత్ప్రేరకం అవుతుందని తెలిపారు. గతంలో సినిమాటోగ్రఫీ మంత్రి ఏదో ఫంక్షన్‌లో కలిసేవారమని ఇప్పుడు ఆయన నివాసంలో సామాన్య కళకారుడు సినిమా సాంకేతికనిపుణుడు కూడా వచ్చి తమ సమస్యలు వివరించుకొనే ప్రజాస్వామిక వాతావర్ణం కొమటిరెడ్డి వెంకటరెడ్డి కల్పించారని ఇది సహృద్భావ వాతావర్ణం తీసుకొచ్చే విధంగాఉందని ముఖ్యంగా పేద కళాకరులకు ఆత్మస్థైర్యం కలిగించే రీతిలో ఉందని ఆయన చెప్పారు. సిన్మా ఇండస్ట్రీ సమస్యలు నాకంటే ఎక్కువగా మంత్రి నాతో ప్రస్తావించడంతో కొమటిరెడ్డిహయంలో సినిమా ఇండస్ట్రీకి మంచి రోజులు వస్తాయని ఆశకలుగుతోందని ఆయన అన్నారు.

## కురుమల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎంఎల్‌సి యెగ్గె మల్లేశం




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఎంఎల్‌సి యెగ్గె మల్లేశం కురుమ, ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ తదితరులు

**హైదరాబాద్, మార్చి 14,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 40లక్షలకుపైగా జనాభా కలిగిన కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, ఎంఎల్‌సి యెగ్గె మల్లేశం కురుమ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కురుమ సంఘం జనరల్ సెక్రటరీ బండారు నారాయణ కురుమతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా యెగ్గెమల్లేశం మాట్లాడుతూ రాష్ట్రంలో గొల్లకురుమలు ఒక్కటేనన్న ప్రచారంతో కురుమలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇద్దరికీ ఒకేకార్పొరేషన్ ఏర్పాటు చేస్తే తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కురుమలు బిసి -బికులవృత్తిసంఖ్య11లో ఉంటారని బీరప్పస్వామి కులదైవంగా పూజిస్తారన్నారు. అలాగే యాదవులు బిసిబి కులవృత్తిసంఖ్య 33లో ఉంటారని వారు శ్రీకృష్ణుడిని పూజిస్తారన్నారు. ముఖ్యంగా యాదవుల వృత్తి పాడిపరిశ్రమ కాబట్టి వారు రాజకీయంగా, ఆర్థికంగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది ఉన్నారని..కురుమలు గొర్రెలను కాస్తూ విద్యా, ఉద్యోగ , రాజకీయంగా సామాజికంగా అన్నిరంగాల్లో చాలా వెనకబడి ఉన్నారన్నారు. కావున కురుమల ఆర్థిక అభివృద్ధిపై దృష్టిపెట్టి యాదవ కురుమ కార్పొరేషన్‌నుంచి కురుమలను విడదీసి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం నేతలు బి.నగేష్, నర్సింహ్మా, టి.అరుణ్‌కుమార్, విజయ్, రాఘవేంద్ర, భూమన్న, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు

### చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 14 ప్రభాతవార్త:** ఉద్యమకారుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని చెన్నూరు శాసనసభ్యుడు వివేక్ వెంకటస్వామి అన్నారు. తాము ఎంపీలుగా ఉన్నప్పుడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని చెప్పామని, అత్మహత్యలు చేసుకున్న 300మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష చొప్పున ఆర్థిక సహాయం చేశామన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ సిఎం రేవంత్‌రరెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సభకు ముఖ్యఅతిథిగా వివేక్‌వెంకటస్వామి హాజరై ప్రసంగించారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఉద్యమకారులకు దక్కాల్సిన గౌరవం దక్కలేదని, మాజీ సిఎం కెసిఆర్ ఉద్యమకారులను మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణలో ఉద్యమకారుల సంక్షేమబోర్డు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యమకారులకు 200 గజాల భూమి, ఉద్యమకారులకు 2 ఎకరాల్లో భవనం, పెన్షన్, బస్‌పాస్ ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని, సిఎం వద్ద ప్రస్తావిస్తానన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ మద్దతు పలుకుతారని ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమా శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ఉద్యమకారుల కోసం 250 గజాల ఇంటి స్థలం హామీని ఆరు గ్యారెంటీల్లో ఇవ్వడం జరిగిందని, హామీ ప్రకారం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## రాహుల్ ప్రధాని లక్ష్యంగా ఆదివాసీ సదస్సులు

### 16నుంచి 25 వరకు లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశాలు

**హైదరాబాద్, మార్చి 14,ప్రభాతవార్త:** భారతదేశ సమగ్రత పరిక్షణకు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలనే లక్ష్యంతో ఆదివాసి సన్నాహక సదస్సులను నిర్వహించడానికి కాంగ్రెస్ ఆదివాసి తెలంగాణ రాష్ట్ర కమిటి కసరత్తును ప్రారంభించింది.దేశంలో నానాటికి విచ్ఛినకర శక్తులు విజృంభించడంతో సామాజిక న్యాయం అన్ని వర్గాలకు దూరం అవుతుందని గిరిజన ఆదివాసి అస్థిత్వం ప్రమాకరంగా మారిందని ఓటు వేసే విషయంలో చైతన్యంగా ఆలోచించి వేయాలని తెలియజెప్పడానికి 17లోక్‌సభ నియోజకవర్గాలలో దశలవారిగా సదస్సులు నిర్వహించబోతున్నారు. ఈనెల 16నుంచి 25వరకు లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశాలు జరుపుతారు.

## రఘువీర్‌ను భారీమెజార్టీతో గెలిపించుకొందాం

### జానారెడ్డిని కలిసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, మార్చి 14,ప్రభావార్త:** నల్లగొండ ఎంపిగా కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొందామని ఆర్‌అండ్‌బి సినిమాటో గ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.గురువారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఆర్‌అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంకు మర్యాదపూర్వకంగా వెళ్ళి కలిశారు. ఈ సందర్భంగా జానారెడ్డి తన కుమారుడిని కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశిస్సులు ఉండాలని కోరారు. కొమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి తీసుకొని రావడానికి తెలంగాణ ప్రజలు సమాయత్తమైనారని నల్లగొండలో కూడా రఘువీర్ అత్యధిక భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన చెప్పారు. రఘువీర్‌కు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని కొమటిరెడ్డి తెలిపారు.

# లాభాల బాటలో ఆర్టీసి



మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

## మూడు నెలల్లో 14 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం

### ఆధునాతన బస్టాండ్లుగా మంథని, మహాదేవపూర్, కాళేశ్వరం: మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ఆర్టీసీని నష్టాల్లో ముంచి కార్మికు లను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసిం దని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడునెలలల్లోనే ఆర్టీసీ పూర్తిస్థాయిలో లాబాల బాటలోకి వచ్చిందని అదేవిధంగా 3నెలల్లో 14కోట్ల మంది మహిళలకు ఆర్టీసీలోఉచిత రవాణ సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం అర్ధరాత్రి మంథని బస్టాండ్‌లో నూతనంగా మంథని నుండి హైదరాబాద్ దిల్‌షుక్‌నగర్ రాజధాని బస్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మంథని బస్‌డిపోకు రాజధాని బస్‌సౌకర్యం కల్పించాలని కోరిన వెంటనే రవాణ మంత్రి పొన్నం ప్రభాకర్ బస్‌ను కేటాయించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆయన అన్నారు. తాము ఇచ్చిన ఆరుగ్యారెంటీ పథకాల్లో బాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9న మహిళల కోసం ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు. అదేవిధంగా మూడు నెలల్లోనే 14కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా చేశారని ఆయన అన్నారు. అదేవిధంగా ఆర్టీసీలో ఆక్యుపెక్చర్ పెంచటం జరిగిందన్నారు. మంథని నియోజకవర్గంలోని మంథని, మహాదేవపూర్, కాటారం బస్‌స్టేషన్లను ఆధునతాన బస్‌స్టేషన్లుగా మార్చనున్నామని దీని కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేసేవిధంగా కృషిచేస్తామన్నారు. మంథని బస్‌స్టేషన్, బస్‌డిపో ప్రాంగణం అందంగా ఉండేవిధంగా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

### విద్యకు సర్కారు అధిక ప్రాధాన్యం: మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** పార్టీలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తున్నానని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గ్రామాల్లో తాగుఈనటికి ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందుకు నిధులు మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. గురువారం సైదాపూర్ మండలం వెన్కపల్లి గ్రామంలో మండలానికి సంబంధించి దాదాపు రూ.1కోటితో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి శంకుస్థాపన చేశారు. అమ్మన గుర్తి గ్రామంలో రూ.2కోట్లతో చేపట్టనున్న 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అంతకుముందు వెన్కపల్లిలో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి కోసం ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం దాదాపు మూడున్నర కోట్లు మంజూరు చేయించానని పేర్కొన్నారు. రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా చూస్తానని తెలిపారు.

# టెట్‌తో మూడు లక్షల మంది నిరుద్యోగులకు లబ్ధి

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, మార్చి 14,ప్రభావార్త:** ప్రజలు నిరుద్యోగుల గుండెచప్పుడు కాంగ్రెస్ వింటుందని టెట్ నోటిఫికేషన్‌తో మరో మారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుజువు చేశారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టెట్ కారణంగా మూడులక్షల నిరుద్యోగ ఉపాధ్యాయులకు లబ్ది కలుగుతుందని ఆయన తెలపిపారు. డిఎస్‌సి కంటే ముందు టెట్ నిర్వహించేలా రేవంత్‌రెడ్డి జీవో ఇవ్వడం హర్షణీయం అని అన్నారు.నిరుద్యోగలు పక్షాన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఐదేళ్లలో కాంగ్రెస్ యువతకు ఉపాధి కల్పిస్తుందని ఆయన తెలిపారు.

## హత్య చేసిన వ్యక్తికి జీవితఖైదు

**చిన్నశంకరంపేట,మార్చి 14,ప్రభాతవార్త:** వృద్ధురాలిని హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు శిక్షణ జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద విధించినట్లు జిల్లా ఎస్పీ బాలస్వామి గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు గత సంవత్సరం 2023 జనవరి 28న మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలంలోని చందంపేట గ్రామానికి చెందిన ఎల్లమ్మ (75)ను అదే గ్రామానికి చెందిన మేకల సిద్దిరాములు విచక్షణ రహితంగా కొట్టి ఉరివేసి ఆమెను హతమార్చి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు తిసుకొని పరారయ్యాడు. అప్పటి రామాయంపేట సిఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌ఐ సుభాష్‌గౌడ్‌లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఎల్లమ్మ తన కుమారుడు నాగయ్య వద్ద ఉంటుంది. నాగయ్యకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో తల్లిని ఇంటి వద్దనే ఉంచి ఆసుపత్రికి వెళ్లాడు. ఆసుపత్రి నుంచి వచ్చాక తల్లి కనిపించకపోవడంతో చుట్టూ పరిసరాలలో వెతికినా ఆచూకీ లభించలేదు. ఇంతలో గ్రామ విఆర్‌ఏలు నాగయ్యకు చరవాణిలో సంప్రదించి మేకల సిద్దిరాములు అతని పాడుబడ్డ ఇంటి నుండి కర్రతో బయటకు వస్తుండగా మమ్మల్ని చూసి పారిపోయాడని, వెంటనే పాడుబడ్డ ఇంటికి రావాలని వారు అతనికి సూచించారు. అక్కడకు వెళ్లి చూడగా సిద్దిరాములు ఎల్లమ్మను విచక్షణా రహితంగా కొట్టి ఉరి వేసి ఆమెను హతమార్చి పరారయ్యాడు. పోలీసులు చాకచక్యంగా నిందితుడిని పట్టుకొని విచారించి రిమాండ్‌కు తరలించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద గురువారం జీవిత ఖైదుతో పాటు రూ.15వేల జరిమాన విదించారు. కేసును పరిష్కరించడానికి కృషి చేసిన విచారణ అధికారులు ఫజిల్ అహ్మద్, సిఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌ఐలు సుభాష్‌గౌడ్, నారాయణగౌడ్, మల్లారెడ్డి, సిబ్బంది రవిందర్‌గౌడ్, చంద్రంలను ఎస్పీ అభినందించారు.

# ఆరు గ్యారంటీలకే దిక్కులేదు

## మహిళలకు లక్ష ఇస్తామనడం హాస్యాస్పదం

### ప్రజాహిత యాత్రలో బండి సంజయ్‌కుమార్

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 14, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలకే ఇక్కడ దిక్కు లేదని మహిళా పేరిట లక్షా రూపాయలు ఇస్తామనడం హాస్యాస్పదమని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. ప్రజాహిత యాత్రలో బాగంగా గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి మండలం బూరుగుపల్లి గ్రామంలో బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలోని ప్రతి మహిళా పేరిట లక్ష రూపాయల చొప్పున బ్యాంకులో జమ చేస్తామని ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హామీలివ్వడం పెద్ద జోక్‌గా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు సచ్చేది లేదని తెలిసి అడ్డగోలుగా హామీలు గుప్పిస్తున్నారని విమర్శించారు. ఉద్యోగాల సంగతి తరువాత చూద్దామని దమ్ముంటే కాంగ్రెస్ పార్టీలోని పదవుల్లో 50 శాతం మహిళలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో సగం మంది మహిళలకు టికెట్లు ఇవ్వాలని ఇది మీ చేతుల్లో ఉన్నదే కదా అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలకే రాష్ట్రంలో దిక్కు లేదని మహలక్ష్మీ పథకంలో ఒక్కో మహిళకు 2500 ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పారంటూ మండిపడ్డారు. మోసపూరిత హామీలకు ప్రజలు మోసపోవద్దని బండి సంజయ్ కోరారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే నరేంద్రమోడి మంత్రివర్గంలో మంత్రి కావడం ఖాయమని బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి ఎన్ రఘునందన్‌రావు అన్నారు.



ప్రజాహిత యాత్రలో బండి సంజయ్, రఘునందన్

# అభివృద్ధి దిశలో భారత్ పయనం

### మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి దిశలో పయనిస్తుందని మాజీ ఎంపి కొండావిశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. చరిత్రను చూస్తే గొప్ప దేశాల నిర్మాణం పురోగమణం, శ్రేయస్సువైపు నడిపించే పునాది స్తంబాలపైనే ఆధారపడి ఉంటుందన్నారు.

భారతదేశం, బిజెపి, ప్రధానమంత్రి నరేంద్రమోడిల దూరదృష్టితో కూడిన నాయకత్వం ఈ పరివర్తన ప్రయాణానికి నిదర్శనం అన్నారు. భవిష్యత్తు అభివృద్ధి మార్గంలో స్థిరంగా ఉందన్నారు.

# డిఎస్సీ-2008 మెరిట్ అభ్యర్థుల ఉద్యోగాలపై సబ్ కమిటీలో నిర్ణయం

### ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించనున్న సబ్ కమిటీ

### ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ప్రభుత్వానికి నివేదిక

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో 2008లో నిర్వహించిన డీఎస్‌సీలో మెరిట్ జాబితాలో ఎంపికైన బీఈడీ అభ్యర్థులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు ఎలా ఇవ్వాలనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సబ్‌కమిటీలో నిర్ణయం తీసుకో నుంది. ఇందుకు సంబంధించి హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను అమలు చేయాలని ఆదేశించిన నేపథ్యంలో .. మెరిట్ అభ్యర్థులకు ఎలా ఉద్యోగాలను ఇవ్వాలనే అంశంపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించిన వివరాలను, ఇతర అంశాలను పాఠశాల విద్య కమిషనర్ నుంచి సేకరించాలని సబ్ కమిటీ నిర్ణయించింది. పూర్తి వివరాలను పాఠశాల విద్య కమిషనర్ కేబినెట్ సబ్‌కమిటీకి అందించి పూర్తి సహాయ సహకారం అందించాలని ప్రభుత్వం పాఠశాల విద్య కమిషనర్‌ను ఆదేశించింది. డీఎస్‌సీ-2008 మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వడంపై కేబినెట్ సబ్‌కమిటీ తన ప్రతిపాదనలను ప్రభుత్వానికి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఇవ్వనున్నట్టు ప్రకటించింది.

తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మిషన్ భగీరథ ఇంట్రా డివిజన్ కార్యాలయం-భువనగిరి
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
టెండర్ ప్రకటన నం: 02/T2/MB డివిజన్ భువనగిరి/2023-24 తేది: 13.03.2024
క్ర.సం.1, 2, 3ల టెండర్ ప్రకటన నం. & తేది: ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన నం. 02/T2/MB డివిజన్, భువనగిరి/2023-24, తేది: 13.03.2024. పనిపేరు: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు (V&M)కు, అదే జిల్లా అదే మండలంలోని కోటమర్తి (V) అదే జిల్లా మోత్కూరు (M) దత్తప్పగూడెం (V)కు మూడింటికీ సుమారు అంచనా ధర రూ.లక్షలతో 6.50, 6.50, 6.00 నీటి సరఫరా ఏర్పాటు. టెండర్ డాక్యుమెంట్లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌లో మూడింటికీ అందుబాటు తేదీలు : 18.03.2024 నుండి 23.03.2024 మ.3.00గం. వరకు. టెండర్ తెరచు తేదీ మూడింటికీ 23.03.2024 సా.4.00గం. సంప్రదించవలసిన నం: EE 9100120915 మూడు పనులకు అదే. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in వద్ద.
DIPR.No.3009-DP/CL/Advt/1/2023-24 తేది: 14.03.2024 సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

## కమల్‌హాసన్ నిర్మాణంలో శ్రుతిహాసన్ సంగీతం... 'ఇనిమెల్' మ్యూజిక్ వీడియో

ఉలగనాయగన్ కమల్‌హాసన్ తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానున్న మ్యూజిక్ వీడియో ఇనిమెల్‌తో లోకేష్ కనగరాజ్‌ను నటుడిగా పరిచయం చేస్తున్నారు. ఆర్‌కెఎఫ్ఐ బ్యానర్‌పై కమల్‌హాసన్, ఆర్.మహేంద్రన్ సంయుక్తంగా ఈ మ్యూజిక్ వీడియోను నిర్మిస్తున్నారు.. మ్యూజిక్ వీడియో ఇనిమెల్‌ను వెరీ టాలెంటెడ్ శ్రుతిహాసన్ స్వరపరచి, కాన్సెప్ట్ చేశారు.. ఈ వీడియోలో





లోకేష్ కనగరాజ్‌తో పాటు ఆమె కన్పించనున్నారు. కమల్‌హాసన్ ఇనిమెల్‌కు లిరిక్ రైటర్‌గా కూడ వ్యవహరించారు.. కమల్‌హాసన్, లోకేష్ కనగరాజ్ గతంలో విక్రమ్ అనే సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ అందించారు.. ద్వారకేష్ ప్రభాకర్ దర్శకత్వం వహించిన ఈ మ్యూజిక్ వీడియో కోసం వారు మళ్లీ చేతులు కలిపారు.. ఇనిమెల్ మ్యూజిక్ వీడియో త్వరలో విడుదల కానుంది.

## ఘనంగా హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ సహస్య నిశ్చితార్థం

హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ రహస్య నిశ్చితార్థం ఘనంగా జరిగింది.. హైదరాబాద్ గండిపేట్‌లోని ఓ రిసార్ట్స్‌లో మిత్రులు, కుటుంబ పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.. కిరణ్ అబ్బవరం, రహస్య నిశ్చితార్థం ఫోటోస్‌తో కూడి పోస్టులు సోషల్‌మీడియాలో సందడి చేస్తున్నాయి.. ఈ కొత్త జంటకు సెలబ్రిటీలు, నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు..



మేడ్‌ఫర్ ఈచ్ అదర్ అంటూ విషెస్ చెబుతున్నారు. ఆగస్టులో కిరణ్ అబ్బవరం, రహస్య పెళ్లికి ముహూర్తం పెట్టుకున్నారు. పెళ్లి తేదీని త్వరలో ప్రకటించనున్నారు. కిరణ్ అబ్బవరం, రహస్య కలిసి రాజావారు రాణిగారు.. అనే సినిమాలో నటించారు. ఈసినిమా మంచి సక్సెస్ అందుకుంది.. ఈసినిమా షూటింగ్ టైమ్ నుంచే కిరణ్ అబ్బవరం, రహస్య ప్రేమలో ఉనానరు. ఇపుడు పెద్దల సమక్షంలో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టబోతున్నారు.

## గతచరిత్రను నేటి తరానికి చెప్పాలనే 'రజాకార్' చేశాం: నిర్మాత గూడూరు నారాయణరెడ్డి

బాబీ సింహా, వేదిక, అనుష్యత్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేవ్‌పాండే నటించిన చిత్రం రజాకార్.. సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మించారు. ఈచిత్రం ఈనెల 15న విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి, చిత్ర దర్శకుడు యాటా సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు. చిత్ర నిర్మాత గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ, గతంలో జరిగిన చరిరతను నేటి తరానికి చెకప్పటానికే రజాకార్ సినిమా చేశామన్నారు. మన పోరాట యోధుల గురించి ఎందుకు రాబోయే తరాలకు చెప్పకూడదని అడుగుతున్నానని అన్నారు. మంచి ఉద్దేశ్యంతోనే సినిమాను నిర్మించినట్టు తెలిపారు. కార్యక్రమంలో వేదిక, హీరో బాబీ, ప్రసాద్ దేవినేని, ఇంద్రజ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అంజిరెడ్డి, ఆర్ నారాయణమూర్తి పాల్గొన్నారు.







## 'అనన్య' ప్రీరిలీజ్ వేడుక

జయరామన్, చందన , తోషి అలహరి, ప్రజు గౌతమ్, అరవింద్, సుమన్ ముఖ్యతారాగణంగా జప్రసాద్ రాజు బొమ్మిడి దర్శకత్వంలో శ్రీ సిద్ధి ధాత్రి మూవీ క్రియేషన్స్ పతాకం ప్రారంభ చిత్రంగా జంధ్యాల ఉమా నాగశివ గంగాధర శర్మ నిర్మించిన విభిన్న కథా చిత్రం అనన్య... హారర్ నేపథ్యంలో కుటుంబ ప్రేమ కథా చిత్రంగా రూపొందిన ఈచిత్రం సెన్సార్‌తో పాటు అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 22న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుకను హైదరాబాద్ ఫిల్మ్‌ఛాంబర్‌లో నిర్వహించారు. ఈ వేడుకలో ఈచిత్రంలో కీలకపాత్ర పోషించిన ప్రముఖ నటుడు సుమన్, సందీప్ మాధవ్, నిర్మాతల మండలి ప్రధాన కారయదర్శి తుమ్మల ప్రసన్న కుమార్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్య నారాయణ, సాయి వెంకట్, విశ్రాంత న్యాయమూర్తి మాల్యాద్రి శ్రీనివాస్ బోగిరెడ్డి, యువ దర్శకుడు అఫ్జల్‌తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. గంగాధర శర్మ మాట్లాడుతూ, ఈచిత్రం అన్నివర్గాలకు కచ్చితంగా ఆకట్టుకుంటుందని అన్నారు.. ప్రేక్షకుల అభిమానం తప్పక చూరగొంటుందని దర్శకుడు ప్రసాద్‌రాజు అన్నారు..



## నవీన్ చంద్ర 'ఇన్‌స్పెక్టర్ రిషి'

హీరో, విలన్, నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్..ఇలా పాత్ర ఏదైనా నటుడుగా నవీన్‌చంద్ర మెప్పిస్తారు.. సినిమాలోపాటు వెబ్‌సిరీస్‌ల్లోనూ ఆయన పేరు తెచ్చుకుంటున్నారు. తెలుగులో మంచి గుర్తింపు అందుకున్న నవీన్ చంద్ర,.. ఇటీవల జిగర్తాండ డబుల్‌క్స్ఎల్ సినిమాతో తమిళ ప్రేక్షకులకు దగ్గరయ్యారు. దీంతో నేరుగా ఆయన లీడ్‌రోల్‌లో కోలీవుడ్‌లో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు రూపొందుతున్నాయి.. ఈ క్రమంలో వస్తున్న ఆసక్తికర వెబ్‌సిరీస్ ఇన్‌స్పెక్టర్ రిషి,. అమెజాన్ తమిళ్ ఒరిజినల్స్‌గా ఈసిరీస్ ఈనెల 29 నుంచి స్ట్రీమింగ్‌కు రాబోతోంది.. హారర్ క్రైమ్ కథతో ఇన్‌స్పెక్టర్ రిషి వెబ్‌సిరీస్‌ను రూపొందించారు.. డైరెక్టర్ నందిని జెఎస్ , మేక్ బిలీవ్ ప్రొడక్షన్స్ పై సుఖ్‌దేవ్ లాహిరి నిర్మించారు.. ఎలాంటి క్లూ లేకుండా జరుగుతున్న హత్యలను ఇన్వెస్టిగేషన్ చేసే పవర్‌ఫుల్ పోలీసు అధికారిగా నవీన్‌చంద్ర ఈ వెబ్‌సిరీస్‌లో టైటిల్ రోల్ పోషిస్తున్నారు.. కన్నారవి, సునైన, మాలిని జీవరత్నం, శ్రీకాంత్ దయాల్, కుమార్‌వేల్ కీలకపాత్రల్లో నటించారు.



## 'యమధీర' టీజర్ లాంచ్

కన్నడ హీరో కోమల్ కుమార్ హీరోగా, ఇండియన్ క్రికెటర్ శ్రీకాంత్ నెగిటివ్ రోల్‌ప్లే చేస్తూ మన ముందుకు రానున్న చిత్రం యమధీర.. శ్రీమందిరం ప్రొడక్షన్ల్లోఓ వేదాల శ్రీనివాస్ తొలి చిత్రంగా వస్తున్న ఈసినిమా యమధీర... ఈసినిమాలో నాగబాబు, ఆలీ, సత్యప్రకాష్, మధుసూదన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.. సినిమా టీజర్‌ను ప్రముఖ నటుడు, ప్రొడ్యూసర్ అశోక్ కుమార్ విడుదల చేశారు.. నిర్మాత వేదాల మాట్లాడుతూ, ఇది తన మొదటి చిత్రమని, ప్రేక్షకులు తమని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నానని అన్నారు.. సిని మాలపై మోజుతో శ్రీమందిరం ప్రొడక్షన్స్‌ను స్టార్ట్‌చేసినట్టు తెలిపారు.. త్వరలో ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుందని తెలిపారు.. అశోక్‌కుమార్ మాట్లా డుతూ, తన స్నేహితుడు వేదాల శ్రీనివాస్ నూతన ప్రొడక్షన్స్‌ను స్టార్ట్‌చేసి తొలి చిత్రం చేయటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రం మంచి విజయం అందుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.




## ద్విభాషా చిత్రంగా 'గుడ్ బ్యాడ్ అగ్లీ'

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థల్లో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ స్టార్ హీరో అజిత్‌కుమార్‌తో కొత్త ప్రాజెక్టును ప్రటించింది.. గుడ్ బ్యాడ్ అగ్లీ అనే టైటిల్‌తో రూపొందే ఈ తెలుగు, తమిళ ద్విభాషా చిత్రానికి అదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహించారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. మూత్రీ మేకర్స్ నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, అజిత్‌కుమార్‌తో కలిసి పనిచేయటం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. దర్శకుడు స్క్రిప్టు, కథనం అద్భుతంగా ఉన్నాయన్నారు.. అభిమానులు, సినిమా ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా





ఉంటుందన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ, అజిత్‌కుమార్ సార్‌తో జతకట్టటం ఆనందంగా ఉందన్నారు.. దర్శకుని ప్రతిభ అతని గత చిత్రాల్లో కన్పిస్తుందన్నారు. ఈకొత్త చిత్రం నెక్స్ట్‌లెవల్‌లో ఉండబోతుందని తెలిపారు. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి జీవితంలోనూ, కెరీర్‌లోనూ అమూల్యమైన క్షణాలు ఉంటాయని, ఇది నాజీవితంలో అద్భుతమైన క్షణం అని అన్నారు. ఈచిత్రం చిత్రీకరణ జూన్‌లో ప్రారంభం కానుంది.. 2025 సంక్రాంతికి విడుదల కానుంది.

## ఆర్కే సాగర్ 'ది 100' ఫస్ట్‌లుక్

ది 100 చిత్రం మంచి సందేశంతో చాలా అద్భుతంగా ఉందని సినిమా చూసిన తర్వాత పోలీసు అధికారి అంటే సాగర్‌లా ఫిట్‌గా హుందాగా ఉండన్పించిందని, ఈచిత్రం తప్పకుండా విజయం సాధించాలని కోరుకుంటున్నానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు అన్నారు.. ది100 చిత్రం ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్ లాంచ్ ఈవెంట్‌లో వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఆర్కే సాగర్, రాఘవ్ ఓంకార్ శశిదర్ దర్శకత్వంలో ది 100 అనే కొత్త చిత్రంతో రాబోతున్నారు.. క్రియా ఫిల్మ్స్ కార్ప్, ధమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రమేష్ కరుటూరి, వెంకీ పూశడపు, జె.తారక్‌రామ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఈసినిమా ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను మాజీ రాష్ట్ర పతి వెంకయ్యనాయుడు చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు.. ఫస్ట్‌లుక్‌లో ఆర్కేసాగర్ విక్రాంత్ ఐపిఎస్‌గా పరిచయం అయ్యారు.. ఖాకీదుస్తులు ధరించి, చేతిలో తుపాకీతో కన్పించారు.. మిషా నారంగ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ధన్య బాలకృష్ణ కీలకపాత్రలో కన్పించనుంది.. హర్షవర్ధన్ సంగీతం అందిస్తున్నారు. కార్యక్రమంలో హీరో ఆర్కే సాగర్, దర్శకుడు రాఘవ్ ఓంకార్ శశిధర్, నిర్మాత రమేష్ కరుటూరి తదితరులు మాట్లాడారు.




## 'భరతనాట్యం' రిలీజ్ డేట్

సూర్యతేజ ఏలే డెబ్యూ మూవీ భరత నాట్యం.. దొరసాని ఫేమ్ కేవీఆర్ మహేంద్ర దర్శకత్వంలో పిఆర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై పాయల్ సరాఫ్ నిర్మించారు.. మీనాక్షి గోస్వామి హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రంలో వైవా హర్ష, హర్షవర్ధన్, అజయ్ ఘోష్, సలీం ఫేకు, టెంపర్ వంశీ తదితరులు నటిస్తున్నారు.. లీడ్‌పెయిర్‌పై చిత్రీకరించిన రొమాంటిక్ నంబర్ చేసావు..ఏదో మాయ..ను విడుదల చేశారు.. అంతేకాకుండా విడుదల తేదీని ప్రకటిం చారు.. ఏప్రిల్ 5న వేసవిలో భరతనాట్యం ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది.. తన కథలో హీరోలా జీవితంలో చాలా సమస్యలను ఎదురొకనే ఔత్సాహిక ఫిల్మ్ మేకర్‌గా ఇందులో సూర్యతేజ కన్పించబోతున్నారు.. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు..



**సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బాపటేల్ హీరోహీరోయిన్లుగా లక్ష్మీనారాయణ పొత్తూరు సమర్పణలో సాయితేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నవీన్‌రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పోతూరు నిర్మించిన చిత్రం వెయ్ దరువెయ్... మార్చి 15న విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో హీరో సాయిరామ్ శంకర్ మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే..**

దర్శక నిర్మాతలు కలిసి ఈసినిమా చేయాలనుకున్నారు. స్క్రిప్టు అంతా రెడీ అయ్యింది.. నేను కూడా సినిమా చేయాలనుకుంటున్నాను... అపుడు కార్తీక్ అనే కామన్ ఫ్రెండ్ మమ్మల్ని కలిశాడు.. అలా సినిమా ట్రాక్ ఎక్కింది. వెయ్ దరువెయ్.. అనేది కమర్షియల్ టైటిల్ అయిన్పపటికీ దానికి జస్టిఫికేషన్ ఉంటుంది. అలాగే హీరో క్యారెక్టర్ జోవియల్‌గా ఉంటుంది.. సమాజంలో ఓ సమస్యపై హీరో చేసే

### 80శాతం కామెడీ

చిన్నపాటి పోరాటమే ఈచిత్రం.. బంపర్ ఆఫర్ మూవీ నా బాడీ లాంగ్వేజ్‌కి తగ్గట్టు ఉండే చిత్రం.. ఆ తర్వాత ఈ కథ నాకు అలా అన్పించింది.. కామెడీ నాకు బాగా ఇష్టం.. ఈచిత్రం విషయానికొస్తే ఇందులో 80శాతం కామెడీ ఉంటుంది. నేను వరుస చిత్రాలు చేస్తున్నాను.. అయితే అవన్నీ రిలీజ్‌కు సిద్ధమవుతున్నాయి.. మార్చి 15న వెయ్ దరువెయ్ రిలీజ్ అయితే వచ్చే నెలలో కొ పథకం ప్రకారం మే నెలలో రీసౌండ్ రిలీజ్ అవుతుంది. ఈ మూడు సినిమాలు చేయటానికి ఐదేళ్ల సమయం పట్టింది... అందుకు కారణం మధ్యలో కోవిడ్ చాలా బాగా డిస్ట్రబ్ చేసేసింది.. అలా కొన్ని పరిస్థితుల్లో కాస్త గ్యాప్ కన్పిస్తుంది.. వెయ్‌దరువెయ్ మూవీని 35 రోజుల్లో పూర్తిచేశాం.. అందుకు కారణం దర్శకుడు నవీన్‌రెడ్డి, నిర్మాత దేవరాజ్ పోతూరుగారి ప్లానింగ్, ఇందులో నాలుగు పాటలు, ఫైట్స్ ఉన్నప్పటికీ అంత త్వరగా పూర్తి చేయటానికి వారు ముందు చేసుకునన ప్రీప్రొడక్షన్స్ వర్క్‌తో పాటు అందరూ ఇచ్చిన సపోర్ట్ అనేచెప్పాలి. ఆడియెన్స్‌ను సినిమా ఎంగేజ్ చేస్తే చాలు.. సినిమా సక్సెస్‌ను వాళ్లు డిసైడ్ చేస్తారు.. ఫార్మాట్‌లతో వాళ్లకు సంబంధం ఉండదు. నాతోపాటు చాలా మంది స్టార్ యాక్టర్స్ నటించారు.. సత్యం రాజేష్, సునీల్, చమ్మక్ చంద్ర, థర్టీ ఇయర్స్ పృధ్వీ , పోసాని తిదతరులు నటనతో మెప్పిస్తారన్నారు.



## ఎస్టీ, ఎస్సీ పాడి రైతులకు రాయితీతో గడ్డి కటింగ్ యంత్రాలు

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పాడి రైతులకు సబ్సిడీపై గడ్డి కటింగ్ యంత్రాలను సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు పశు సంవర్ధక అధికారులు గురువారం వాటి వివరాలను తెలిపారు. ఎస్టీ, ఎస్సీ వర్గాల్లోని పాడి పెంపకం చేపట్టిన రైతులకు 20 శాతం రాయితీతో గడ్డిని కత్తిరించే యంత్రాలను వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉంచారు. 3 హెచ్‌పీ సామర్థ్యంతో 3 బ్లేడ్లతో పనిచేసే ఈ యంత్రం ధర 48 వేల రూపాయలు కాగా, ఇందులో సబ్సిడీ కింద 20 శాతం పోను మిగిలిన 38 వేల రూపాయలను భరించాల్సి ఉంటుందన్నారు. ప్రధానంగా పశువుల పెంపకం ప్రధాన ఆదాయ వనరుగా కలిగిన ఆయా వర్గాల రైతులకు వృధా మేతను పూర్తిగా అరికట్టడానికి ఈ యంత్రాలు ఎంతో ఉపయోగకరమని చెబుతున్నారు. పశువులు తినడానికి కూడా అనువుగా ఉండేలా మేతను కత్తిరిస్తుందని చెప్పారు.

# ఆర్థిక స్వావలంబనకు కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు అనివార్యం

### కమ్మలకు రేవంత్ న్యాయం చేస్తారని నమ్మకం ఉంది

### రేణుకాచౌదరి నివాసంలో కమ్మ సంఘం ప్రతినిధుల సమావేశం

### సిఎం రేవంత్‌కు మాజీమంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు లేఖ

**హైదరాబాద్,మార్చి14,ప్రభాతవార్త:** కమ్మ సామాజిక వర్గంలో ఆర్థికంగా బలహీనంగా ఉన్నవారు అనేకమంది ఉన్నారని మంచి చదువులు కూడా చెప్పించుకోలేక పోతున్నారని ఆర్థికస్వావలంభన కోసం కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు అనివార్యమని రాజ్యసభ సభ్యురాలు రేణుకచౌదరి అన్నారు.గురువారం రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి నివాసంలో కమ్మ సంఘం ప్రతినిధులు సమావేశమైనారు. కమ్మవారిలో కూడా రైతులు,రైతు కూలీలు ఉన్నారని ఆమె తెలిపారు. కమ్మ రైతులు,రైతుకూలీల ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా దయనీయంగా ఉందని కరువు వంటి ప్రకృతి వైపరిత్యాల వల్ల ఎక్కువగా నష్టపోయేది కమ్మసామాజిక వర్గమేనని అందుకే కమ్మ ఆర్థిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వంను రేణుక కోరారు. కులాలన్నింటిని కలుపుకుపోయేది కమ్మ సామాజిక వర్గం మాత్రమేనని చిన్నతనం నుంచి కులమత బేధాలు లేకుండా పెరిగామని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమ్మ సామాజిక వర్గానికి తగు న్యాయం చేస్తారనే విశ్వాసంతో ఉన్నాని అన్నారు. ఎక్కడో మిస్ కమ్యూనికేషన్ అయింది. కాంగ్రెస్ పార్టీ సెక్యూలర్‌పార్టీ అందరికీ న్యాయం చేస్తుంది. మన అనే వాళ్ళు ఉండటం చాలా ముఖ్యం మిమ్మల్నిచూసి నేను గర్వపడుతున్నాను,మన సామాజిక వర్గం అన్యాయమవుతుందనే అనుమానం నివృత్తి చేయాలని మీలో విశ్వాసనం పాదుకొల్పే చర్యలు చేపట్టాలని రేవంత్ దృష్టికి తీసుకెళుతానని ఆమె హామి ఇచ్చారు. రేవంత్ న్యాయం చేస్తారు అనిగట్టిగా ధీమాను వ్యక్తం చేశారు. తెలుగు జాతికి గుర్తింపు తెచ్చింది నందమూరి తారకరామారావు అని రేణుకచౌదరి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కమ్మద్వేషి రాష్ట్రం ఏలుతూ పక్కన వారితో కమ్మలను తిట్టించే పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందారు. పౌరుషం పట్టుదల ఉన్న కులం తమదని కమ్మపేరు చెప్పుకోలేని పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో ఉందని ఆవేదన చెందారు. కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు విషయంలో మీ అందరిని ముఖ్యమంత్రి వద్దకు తీసుకొనిపోతానని ఆమె హామి ఇచ్చారు.

కమ్మ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

**సిఎం రేవంత్‌కు మాజీ మంత్రి మండవ లేఖ**

కమ్మ సామాజిక వర్గం అగ్రవర్ణ కులమైనప్పటికి వ్యవసాయ రంగం కుంటుబడటంతో మెజార్టీ ఆసామాజిక వర్గం ప్రజలు పేదరికంలో బ్రతుకున్నారని వారి సంక్షేమం అభివృద్ధికి"కమ్మ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజి మంత్రి మాండవ వెంకటేశ్వరావు లేఖ రాశారు. సమాజంలో ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన కులాల సంక్షేమం కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలనే మీ నిర్ణయం అభినందనీయమని మాండవ హర్షం వ్యక్తంచేశారు.



అంతర్జాతీయ ఉమెన్స్ డే పురస్కారం, నగదు ప్రోత్సాహన్ని అందిస్తున్న సీతక్క, కరుణ, శైలజ, మామిడి హరికృష్ణ, కాంతివెస్లీ తదితరులు

## లింగవివక్ష లేకుండా పెంచితేనే పిల్లలు ఉన్నతస్థాయికి

### స్త్రీ శిశిసంక్షేమ, గిరిజన, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మార్చి 14, ప్రభాతవార్త :** తల్లిదండ్రులు చిన్ననాటి నుండే తమ పిల్లలను లింగవివక్ష చూపకుంటా బాలబాలికలను సమానంగా పెంచితేనే వారు భవిష్యత్తులో అత్యున్నతస్థాయికి చేరుకుంటారని తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశిసంక్షేమ, గిరిజన, పంచాయతీరాజ్‌శాఖల మంత్రి ధనసరి అనుసూయ సీతక్క అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా శిసుసంక్షేమ, సీనియర్ సిటిజన్స్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గురువారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా సీతక్కతోపాటు మహిళా శిశుసంక్షేమశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, డైరెక్టర్ కాంతి వెస్లీ, దివ్యాంగుల, జెడి లక్ష్మీదేవి, వయోధికులశాఖ డైరెక్టర్ శైలజ, నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతరెడ్డి, కార్పొరేటర్ విజయరెడ్డి, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ డైరెక్టర్ డా. మామిడి హరికృష్ణ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి ప్రసంగించారు. నేటి సమాజంలో మహిళల్లో చాలామంది రక్తహీనతతో బాధపడుతున్నారని, పౌష్టికాహారలోపం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. తమ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుండి అంగన్వాడీలలో పిల్లలకు నర్సరీ తరగతులను కూడా ప్రారంభిస్తామని తెలిపారు. నగరంలో వలస కూలీలు నివసించే ప్రాంతాలలో అంగన్వాడీ మొబైల్ క్యాంటీన్లను ఏర్పాటుచేసి వారి పిల్లలకూ పౌష్టికాహారం అందిస్తామని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినులకు శానిటరీ న్యాప్కిన్స్ కిట్లను అందజేస్తామని తెలిపారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం 90 రోజుల్లో సంక్షేమ పథకాలతో ముందుకు వెళుతోందని, రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలను అమలుచేసి ప్రజలకు చేరువవుతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలు తానిపాటి చకిత, కె.లోకేశ్వరి, డా. ముక్తేవి భారతి, డి.వీణావాణి, సురయ్య జబీన్, డా. బి.సరోజన, బి.కేశవరావు, జి.సరోజ, జె.నిశత్, ఎ.జయలక్ష్మి, డి.భాగ్య, ప్రొఫెసర్ అరుణభిక్షు, సునీలప్రకాష్, బండి రాములమ్మ, జార్జ్ నీల, మట్టాడి సారవ్వ, సి.హెచ్.పుష్ప, లుక్మ కమ్యూనిటీ కిచెన్-సాఫ ఎన్‌జిఓ, సౌత్ సెంట్రల్ రైల్వే ఉమెన్ ఆర్‌పిఎఫ్ శక్తి టీమ్‌లను ఘనంగా సత్కరించి అంతర్జాతీయ ఉమెన్స్‌డే అవార్డులతోపాటు జ్ఞాపిక, ఒక్కొక్కరికి లక్షరూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. ఈ సందర్భంగా డప్పు కళాకారిణి దరువుకు దివ్యాంగురాలైన భాగ్య అనే విద్యార్థినితో కలిసి మంత్రి సీతక్క నృత్యం చేసి అందరినీ మంత్రముగ్ధులను చేశారు.

# 34 మందితో టిడిపి రెండో జాబితా

### 27 మంది పురుషులు, ఏడుగురు మహిళలకు స్థానం

## అభ్యర్థుల ఎంపికలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం: చంద్రబాబు



**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసే అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల రెండో జాబితాను గురువారం పార్టీ విడుదలచేసింది..మొత్తం 34 మంది అభ్యర్థులు ఈ జాబితాలో ఉన్నారు. ఇందులో 27 మంది పురుషులు, ఏడుగురు మహిళలకు స్థానం కల్పించారు. పిహెచ్‌డి చేసిన ఒకరికి చోటు కేటాయించారు..అంతేకాకుండా 11 మంది పీజీ చేసినవారు, 9మంది గ్రాడ్యుయేట్లు ఉండగా, ఇంటర్ పూర్తిచేసిన 8 మంది, టెన్త్‌పూర్తి చేసిన అయిదుగురు ఉన్నారు.

**అభ్యర్థుల ఎంపికలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత: చంద్రబాబు**

ఈసందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబు గురు వారం ట్వీట్ చేశారు.. టిడిపి అభ్యర్థుల మొదటి జాబితాను ఇప్పటికే ప్రజలముందు ఉంచటం జరిగిందని, తాజాగా మరో 34 మంది అభ్యర్థు లతో కూడిన రెండో జాబితాను మీముందుకు తెచ్చామని తెలిపారు.. అభ్యర్థుల ఎంపికలోఎప్పటి లాగే, ఈ జాబితాలోకూడా ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చామని వెల్లడించారు.. టిడిపి అభ్యర్థులందరినీ ఆశీర్వదించి గెలిపించాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు. ఇదిలా ఉండగా, రానున్న ఎన్నికల్లో టిడిపి-జనసేన-బిజెపి పొత్తు విదితమే.. అయితే ఈ మూడు పార్టీల కూటమికి సంబంధించి సీట్ల సర్దుబాటు తర్వాత టిడిపి 144 అసెంబ్లీ స్థానాల్లో పోటీచేయబోతోంది.

**టిడిపి రెండో జాబితా ఇదే:**

| అసెంబ్లీ నియోజకవర్గం | అభ్యర్థి పేరు |
|---|---|
| 1. నరసన్నపేట | బొగ్గు రమణమూర్తి |
| 2. గాజువాక | పల్లా శ్రీనివాసరావు |
| 3. చోడవరం | కెఎస్ఎన్ఎస్ రాజు |
| 4. మాడుగుల | పైలా ప్రసాద్ |
| 5. ప్రత్తిపాడు (కాకినాడ పార్లమెంట్) | వరుపుల సత్యప్రభ |
| 6. రామచంద్రపురం | వాసంశెట్టి సుభాష్ |
| 7. రాజమండ్రి రూరల్ | గోరంట్ల బుచ్చయ్య చౌదరి |
| 8. రంపచోడవరం (ఎస్టీ) | మిర్యాల శిరీష |
| 9. కొవ్వూరు(ఎస్సీ) | ముప్పిడి వెంకటేశ్వరరావు |
| 10. దెందులూరు | చింతమనేని ప్రభాకర్ |
| 11. గోపాలపురం(ఎస్సీ) | మద్దిపాటి వెంకటరాజు |
| 12. పెదకూరపాడు(నరసరావుపేట పార్లమెంట్) | భాష్యం ప్రవీణ్ |
| 13. గుంటూరు పశ్చిమ | పిడుగురాళ్ల మాధవి |
| 14. గుంటూరు తూర్పు | మహమ్మద్ నశీర్ |
| 15. గురజాల | యరపతినేని శ్రీనివాసరావు |
| 16. కందుకూరు | ఇటూరి నాగేశ్వరరావు |
| 17. మార్కాపురం | కందుల నారాయణరెడ్డి |
| 18. గిద్దలూరు | అశోక్‌రెడ్డి |
| 19. ఆత్మకూరు | ఆనం రాంనారాయణరెడ్డి |
| 20. కొవ్వూరు | వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి |
| 21. వెంకటగిరి | కురగొండ్ల లక్ష్మీప్రియ |
| 22. కమలాపురం | పుత్తా చైతన్యరెడ్డి |
| 23. ప్రొద్దుటూరు | వరదరాజులరెడ్డి |
| 24. నందికొట్కూరు (ఎస్సీ) | గీత్తా జయసూర్య |
| 25. ఎమ్మిగనూరు | జయనాగేశ్వరరెడ్డి |
| 26. మంత్రాలయం | రాఘవేంద్రరెడ్డి |
| 27. పుట్టపర్తి | సింధూరారెడ్డి |
| 28. కదిరి | కందికుంట యశోదాదేవి |
| 29. మదనపల్లి | షాజహాన్ బాషా |
| 30. పుంగనూరు | చల్లా రామచంద్రారెడ్డి (బాబు) |
| 31. చంద్రగిరి | పులివర్తి వెంకట మణిప్రసాద్(నాని) |
| 32. శ్రీకాళహస్తి | బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి |
| 33. సత్యవేడు(ఎస్సీ) | కోనేటి ఆదిమూలం |
| 34. పూతలపట్టు(ఎస్సీ) | డాక్టర్ కలికిరి మురళీమోహన్ |

# పౌరసత్వ సవరణ చట్టం-2019 మత రాజకీయాలమయం

### రాష్ట్ర వామపక్షాల సమావేశం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 14, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టం-2019(సీసీఏ) మత రాజకీయ దురుద్దేశాలతో కూడుకుని ఉందని, ఇందుకు నిరసిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర వామపక్ష పార్టీల సమావేశం నిర్ణయించింది. ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర నాయకులు చాడా వెంకటరెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రవామపక్ష పార్టీల సమావేశం జరిగింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలకు ముందే ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని, బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక, మతోన్మాద, కార్పొరేట్ విధానాలతో పాటు, సిఎఎ నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేయాలని నిర్ణయించింది. కేంద్రప్రభుత్వ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా మార్చి 22న బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సమావేశం నిర్ణయించింది. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశప్రజల సమస్యలను పక్కదోవ పట్టించడానికి మతోన్మాద విధానాలను ముందుకు తెస్తోందని, వ్యక్తి స్వేచ్ఛను భంగం కలిగిస్తోందని, దాడులకు పాల్పడుతోందని, ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లోని గవర్నర్ వ్యవస్థను తమ స్వార్థప్రయోజనాల కోసం వాడుకుంటూ ఆయా ప్రభుత్వాలను పడగొడుతోందని, ఈడీ, ఐటి దాడులు చేయించి ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని,ప్రభుత్వరంగ సంస్థలను నష్టాల్లో చూపుతూ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ దేశ సంపదను వారికి దోచి పెడుతోందని వ్యాఖ్యానించింది. కార్మికులకు వ్యతిరేకంగా లేబర్‌కోడ్‌లు తెచ్చిందని, నల్లచట్టాలను తెచ్చి రైతుల నడ్డివిరుస్తోందని, బిజెపి మతోన్మాద ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న ఈ సదస్సును ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎస్.వీరయ్య, డీజీ.నరసింహారావు, సిపిఐ రాష్ట్ర నాయకులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా నుంచి రమ, హన్మేష్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నుంచి గోవర్ధన్, ఎం.శ్రీనివాస్, ఎంసిపిఐ నుంచి జి.రవి, ఎస్‌యుఎస్ఐ(యు) నుంచి మురహరి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి నుంచి వేములపల్లి వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం పక్కనున్న స్టాళ్లను పరిశీలించిన సిఎం రేవంత్

### మహిళా సంఘాల ఉత్పత్తుల

### మార్కెటింగ్ కోసం స్టాళ్ల ఏర్పాటు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్ ,మార్చి 14:** మహిళా శక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం సాయంత్రం శిల్పారామం పక్కన నిరుపయోగంగా ఉన్న స్టాల్స్‌ను పరిశీలించారు. 2017 నుంచి నిరుపయోగంగా ఉన్న నైట్ బాజర్‌లోని 119 స్టాల్స్‌ను మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతుబజార్ తరహాలో స్వయం సహాయక మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేలా స్టాల్స్‌ను తీర్చి దిద్దాలని అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. పూర్తిగా మహిళలకు మాత్రమే స్టాల్స్‌ను కేటాయించాలని సిఎం స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో ఉత్తర్వులను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా ఉత్తర్వులను జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. అవసరమైతే మణిపూర్‌లోని మహిళలకు కేటాయించిన మార్కెట్‌ను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. మహిళా శక్తి పథకంలో భాగంగా కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సిఎం రేవంత్ స్పష్టం చేశారు.

# అభివృద్ధి అజెండాతో ఎన్నికలకు ప్రధాని మోడీ

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** తెలంగాణాకు బిజెపి ఏం చేసిందో ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రజల ముందు పెట్టబోతున్నారని ఎంపి డా.లక్ష్మణ్ పేర్కొన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ విపక్షాలు విభజన రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. అభివృద్ధి మీద, అవినీతి మీద చర్చలు, మైనార్టీ బుజ్జగింపు రాజకీయాలు విపక్షాలు చేస్తున్నాయన్నారు. చిన్నపాటి మరక లేకుండా మోడి పాలన చేస్తున్నారన్నారు.

మోడి 15 రోజులుగా లక్షల కోట్ల అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టారని అన్నారు. అభివృద్ధి ఎజెండాతో మోడి ఎన్నికలకు వెళ్తున్నారని అన్నారు. కానీ విపక్షాలు అభివృద్ధి అంశాలను చర్చలోకి రానివ్వకుండా చేస్తున్నారని దూయబట్టారు. కాంగ్రెస్ హయాంలో 12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని, వీటిపై చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. వీటిని చర్చించి ఎన్నికలకు పోయే దమ్ముందా? అంటూ ప్రశ్నించారు. సిఏఏపై కూడా తప్పుడున ప్రచారం చేశారన్నారు.

ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారన్నారు. విమోచన దినోత్సవం కూడా ఒక చరిత్ర, దీన్ని కూడా చూపు చూశారన్నారు. కానీ కేంద్రం అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, వీటిపై చర్చలకు పోయి ఎన్నికలకు రాకుండా తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. 15, 16, 18 తేదీలో ప్రధాని పర్యటన ఉంటుందని, మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, జగిత్యాలలో సభలు ఉంటాయన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం

### మంత్రి కొండా సురేఖకు నేతల కృతజ్ఞతలు

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కొత్తగా మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల మున్నూరు సంఘం నేతలు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు గురువారం సచివాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.కొండ దేవయ్య పటేల్, ఎడ్ల రవికుమార్ పటేల్ మంత్రి కొండాను కలిసి మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటులో తన వంతు పాత్ర పోషించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, మల్లన్నసాగర్ రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్వాసితులు మంత్రి సురేఖను కలిశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో తమ కుటుంబాలు వీధిన పడ్డాయనీ, ప్రభుత్వం స్పందించి హామీలు అమలయ్యేలా చూసి తమను ఆదుకోవాలని కోరారు. వారి సమస్యలను ఓపికతో విన్న మంత్రి సురేఖ సిద్దిపేట కలెక్టర్‌తో మాట్లాడి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

## జులై 17 నుంచి 31 వరకు డిఎస్‌సి పరీక్షలు

### దరఖాస్తు గడువు జూన్ 20 వరకు అవకాశం

### 11,062 పోస్టులతో ఫిబ్రవరి 29న డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి జారీ చేసిన డీఎస్‌సీ-2024 పరీక్షలను జులై 17 నుంచి 31 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి తేదిలను గురువారం పాఠశాల విద్య కమిషనర్ ప్రకటించారు. అలాగే ఇప్పటికే డీఎస్‌సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన నేపథ్యంలో దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. ఏప్రిల్ 3 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు నోటిఫికేషన్‌లో ప్రకటించగా.. ఇపుడు దరఖాస్తుల గడువును కాస్త జూన్ 20 వరకు పొడిగించారు.

ఫిబ్రవరి 29న పాత డీఎస్‌సీని రద్దు చేసి కొత్తగా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్య కమిషనర్ శ్రీదేవసేనతో కలిసి తన నివాసంలో నోటిఫికేషన్‌ను విడుదల చేశారు.

**11,062 పోస్టులకు మెగా డిఎస్‌సీ నోటిఫికేషన్**

రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ) నోటిఫికేషన్ నంబర్ 24/ఆర్‌సీ-1/టీఆర్‌టీ/డీఎస్‌సీ/2024ని జారీ చేశారు. పరీక్షను కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో నిర్వహించ నున్నారు. పరీక్షను పాత ఉమ్మడి 10 జిల్లా కేంద్రాలైన హైదరాబాద్, నల్గొండ, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, కరీంనగర్‌తోపాటు సంగారెడ్డి కేంద్రాల్లో పరీక్షను నిర్వహించనున్నారు.

## పిఠాపురం నుంచే అసెంబ్లీకి పవన్

- ఎంపిగా పోటీచేసే ఆలోచనలేదు
- పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో జనసేన అధినేత



**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** అసెంబ్లీకి పిఠాపురం నుంచి పోటీ చేస్తానని జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.పార్లమెంటుకు పోటీ చేయాలనే ఒత్తిడి తనపై ఉందన్నారు.ఎంఎల్ఎగానే పోటీ చేయాలన్నదే తన అభిమతం అన్నారు.ఎంపీగా పోటీ చేసే ఆలోచన ఇప్పటికైతే లేదన్నారు, ఎంపీకి పోటీ చేయడం తప్పని సరైతే త్వరలోనే ప్రకటిస్తాను. గురువారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పవన్ మాట్లా డుతూ మధ్య తరగతి వ్యక్తికి కోపం వచ్చి రాజకీయం చేస్తే ఎలా ఉంటుందని అనే భావనే తనతో జనసేన పార్టీని పెట్టించిందన్నారు.అధికారాన్ని దుర్వినియోగం చేసే వ్యక్తుల వల్ల తనలోని ఆలోచనలు మరింత బలపడ్డాయన్నారు. పొత్తుల వ్యవహారంలో మధ్యవర్తిత్వం వహిస్తే ఏమవుతుందో ఇప్పుడు అర్థమైంద న్నారు. బిజెపితో పొత్తుల సర్దుబాటు కారణంగా జనసేన కొంత నష్టపోయింద న్నారు. పెద్దమనస్సు చేసుకుంటే చిన్నపోవాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వాన్ని గద్దెదించాలనే ఆలోచన,లక్ష్యం ముందు బలవంతంగానే ఈ త్యాగం చేయాల్సి వచ్చిందన్నారు,

# హెచ్‌ఎండిఎపై ప్రభుత్వం కీలక నిర్ణయం

### ఆ కార్యాలయం పైగా ప్యాలెస్‌కు తరలింపు

### ఉత్తర్వులు జారీ చేసిన దానకిషోర్

### మూడు నెలల్లో తరలించేందుకు కసరత్తు

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండిఎ) హెచ్ఎండిఎకు సంబంధించిన కార్యాలన్ని ఒకే చోట ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు చర్యలు ప్రారంభించారు. మూడు, నాలుగు నెలల్లో అన్ని ఒకేచోటకు చేర్చేందుకు కసరత్తు ప్రారంభించారు. ఇప్పటికే కార్యాలయాన్ని ఒకే చోటకు తరలించాలని హెచ్ఎండిఎ ఎండి దానకిషోర్‌కు సిఎం ఆదేశాలు ఇచ్చారు. ఈమేరకు హెచ్ఎండిఎ కార్యాలయాన్ని బేగం పేటలోని పైగా ప్యాలెస్‌కు తరలిస్తున్నట్లు ఎండి పేర్కొన్నారు. ప్రస్తుతం హెచ్ఎండిఎ కార్యాలయాలు ఒకటి అమీర్‌పేటలోకి స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లో ఉండగా, మరొకటి ట్యాంక్‌బండ్ బుద్ధపూర్ణిమ ప్రాజెక్టులో, మూడవది నానక్‌రాంగూడాలోని గ్రోత్‌కారిడార్‌లో లిమిటెడ్, అర్బన్ ఫారెస్టు కార్యాయాలు ఉన్నాయి. వీటన్నింటిని బేగంపేటలోని పైగా ప్యాలెస్ తరలించనున్నారు. ప్రధానంగా హెచ్ఎండిఎ జలమండలి, ట్రాన్సిమిషన్ కార్పోరేషన్ టిఎస్ఐఐసి, టిఎస్ ఆర్‌టిసితో పాటు పలు సంస్థలను సమన్వయం చేస్తుంది. ఈ క్రమంలో వీటిన్ని సమన్వయం చేయడం ఇబ్బందికరంగా మారుతున్న నేపథ్యంలో ఒకేచోటకు కార్యాలయాన్ని చేరనున్నాయి.

**15 సంవత్సరాల క్రితం**

కాగా 15 సంవత్సరాల క్రితం పైగా ప్యాలెస్‌లో హెచ్ఎండిఎ కొనసాగింది. అయితే అప్పుడు హుడా కొనసాగింది. ఆ తరువాత అక్కడి నుంచి తార్నాకాలోని హుడా కాంప్లెక్స్‌కి, ఆ తరువాత అమీర్‌పేటలోని స్వర్ణజయంతికి మార్చారు. తిరిగి మళ్లీ పైకాగా ప్యాలెస్‌కు రావడం గమనార్హం. నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్యాలెస్ ఒక అద్భుతమైన కట్టడం. దాదాపు రూ.1500కోట్ల విలువగలిగిన ప్రభుత్వం ఆస్తి. అయితే మూడు, నాలుగు నెలల్లో తరలించే సన్నాహాలు చేస్తున్నారు. ఆగష్టులోపు అన్ని కార్యాలయాల తరలింపు పూర్తిచేసి, అన్ని కార్యకలాపాలు ఇక్కడి నుంచే జరపాలని ఆదేశాలు జారీ చేశారు. అమీర్ స్వర్ణజయంతి కాంపెక్స్, బుద్ధపూర్ణిమ, నానక్‌రాంగూడ కార్యాలయాలను లీజుకు ఇవ్వడమో, ఇతర శాఖలకు అప్పగించడమో చేయాలని సూచించారు.

పైగా ప్యాలెస్‌ను ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీ ఖాన్ దగ్గర పనిచేసి నవాబ్ వికారుల్ ఉమ్రా 1900 సంవత్సరంలో నిర్మించారు. అత్యాధునిక హంగులతో యూరోపియన్ శైలిలో నిర్మాణం చేపట్టారు. మూడు అంతస్తులలో ఉన్న భవనం హెచ్ఎండిఎ అన్ని విభాగాలు ఒకే చోట ఉండేలా ప్రణాళికలు చేస్తున్నారు. మొదటి ముఖ్యమంత్రి కార్యాలయం కోసం ప్రతిపాదించారు. అది అనుకూలంగా ఉండదని భావించారు. ప్రస్తుతం హెచ్ఎండిఎ కార్యాలయాన్నింటిని ఇక్కడికి తరలిస్తున్నారు.

# ఐపిఎల్ బరిలో ఆరెంజ్ ఆర్మీ




## కమిన్స్ కెప్టెన్సీలో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు తలరాత మారేనా?

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** మరో తొమ్మిది రోజుల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 ప్రారంభం కానుంది. ఇప్పటికే జట్లన్నీ తమ ఫ్రాంచైజీకి చెందిన కాంపౌండ్లకు చేరుకుని ప్రాక్టీస్ సెషన్లను ప్రారంభింప చేశాయి. అయితే ఈ ఐపీఎల్ బరిలో దిగే జట్లతో సన్ రైజర్స్ హైదరాబాద్ కూడా కొటి. పేరుకు తెలుగు జట్టే అయినా అంతా విదేశీ ఆటగాళ్లే ఎక్కువగా ఉంటారు. ఇప్పటి వరకూ కేవలం ఒక్కసారి మాత్రమే ఈ జట్టు ట్రోఫీని ముద్దాడింది. ఈ జట్టు తలరాత మారాలని ఎన్నో ఏళ్లుగా అభిమానులు ఆశిస్తున్నా ఊసూరుమనిపిస్తూనే ఉంది. అయితే తాజాగా సీజన్ కోసం కీలక మార్పులతో ఆరెంజ్ ఆర్మీ బరిలోకి దిగబోతోంది. కొత్త కెప్టెన్ ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ ప్యాట్ కమిన్స్ సారథ్యంలో టైటిలే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. గత కొన్ని సీజన్లుగా అభిమానులను తీవ్రంగా నిరాశపరుస్తున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపీఎల్ 2023లోనూ పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థాయిలో నిలిచిపోయింది. అంతకు ఉందు రెండు సీజన్లలో ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ పరిస్థితుల్లో మినీ వేలంలో ఆసిస్ స్టార్ ప్లేయర్ పాట్ కమిన్స్‌ను 20.50 కోట్ల రూపాయలు పెట్టి మరీ కొనుగోలు చేసి ఐపీఎల్ వేలం చరిత్రలోనే ఇది రెండో అత్యధిక కొనుగోలుగా నిలిచింది. దీంతో జట్టు సారధ్య బాధ్యతలను అతడికే అప్పగించింది. వన్డే వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాను విజేతగా నిలిపిన కమిన్స్ సన్‌రైజర్స్ తల రాతా కూడా మార్చుతాడని అంతా ఆశిస్తున్నారు. గతంలో డేవిడ్ వార్నర్ సారథ్యంలో 2016లో ఆరెంజ్ ఆర్మీ విజేతగా నిలిచింది. ఆ తర్వాత నుండి కెప్టెన్లు, జెర్సీలు మారాయే తప్ప జట్టుకు టైటిల్ మాత్రం రాలేదు. అయితే ప్రపంచ కప్‌లో తమ జట్టును విజేతగా నిలబెట్టిన కమిన్స్ ఆటతీరు టీ20ల్లో ఆశాజనకంగా లేదు. మరోవైపు ఈ కొత్త సీజన్ కోసం ఆరెంజ్ తమ జట్టు కూర్పును కూడా మార్చనుంది. ఓపెనర్‌గా ఆసిస్ స్టార్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ బరిలోకి దిగొచ్చు. అతడికి జోడీగా అభిషేక్ శర్మను పంపే చాన్స్ ఉంది. దేశవాళీ క్రికెట్‌లో అభిషేక్ శర్మ అద్భుతంగా రాణిస్తున్నాడు. కాబట్టి ఓపెనర్‌గా అతడి వైపే మొగ్గు చూపొచ్చని భావిస్తున్నారు. ఇక నెంబర్ 3వ స్థానం కోసం మయాంక్ అగర్వాల్, రాహుల్ త్రిపాఠీ మధ్య గట్టి పోటీ ఉంది. కానీ టీమ్ మేనేజ్‌మెంట్ మాత్రం త్రిపాఠీకి ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే దక్షిణాఫ్రికా హార్డ్ హిట్టర్ హెన్రిచ్ క్లాసెన్ నాలుగో స్థానంలో దిగే ఛాన్స్ ఉంది. ఐదో స్థానం కోసం షహబాజ్ అహ్మద్, వాషింగ్టన్ సుందర్, అబ్దుల్ సమద్ మధ్య పోటీ నెలకొంది. వీరిలో ఎవరిని సెలెక్ట్ చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. తర్వాత స్థానంలో పాట్ కమిన్స్ బ్యాటింగ్‌కు దిగొచ్చు. తదుపరి మార్కో జాన్సన్ లేదా శ్రీలంక ఆల్ రౌండర్ వనిందు హసరంగాలో ఒకరిని తీసుకునే వీలున్నట్లు తెలుస్తోంది.

# విదేశీ బోర్డులతో టైఅప్ కాకుండా నియంత్రణ




## 18న బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్ భేటీ

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** విదేశీ బోర్డులతో నేరుగా టైఅప్ కాకుండా రాష్ట్రాల క్రికెట్ సంఘాలను నిరోధించే దిశగా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు బిసిసిఐ సిద్ధమవుతోంది. శిక్షణా శిబిరాలు, పోటీలు నిర్వహించేందుకు విదేశీ బోర్డులను నేరుగా కాంటాక్ట్ అవ్వవద్దని స్పష్టం చేస్తోంది. వాటికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలూ తమ ద్వారానే జరగాలని బిసిసిఐ భావిస్తోంది. ఈ నెల 18వ తేదీన బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఇందులో విదేశీ బోర్డుల వ్యవహారంపై కీలక నిర్ణయం తీసుకోనుంది. ఢిల్లీ, పుదుచ్చేరితో సహా వివిధ రాష్ట్రాల క్రికెట్ సంఘాలు విదేశీ బోర్డులు, అసోసియేటెడ్ దేశాలతో చర్చలు జరిపింది. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్స్ క్రికెట్ అసోసియేషన్ నేపాల్ బోర్డుతో ఇప్పటికే ప్రతిపాదనలు కూడా స్వీకరించింది. ఇక క్రికెట్ సంబంధిత కార్యకలాపాల కోసం రాష్ట్ర యూనిట్లు తప్పనిసరిగా విదేశీ బోర్డులను భాగస్వామ్యం చేసుకోవచ్చని, అయితే ఈ వ్యవహారాలన్నీ మాతృ సంస్థ అయిన భారతన క్రికెట్ కంట్రోల్ బోర్డు ద్వారానే వాటి ప్రతిపాదనలు వెళ్లాలని స్పష్టం చేస్తోంది. కాగా వచ్చే టీ 20 ప్రపంచకప్ ముందు ఎక్స్‌పోజర్ ట్రిప్ కోసం నేపాల్ భాతర్‌కు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నేపాల్ క్రికెట్ అసోసియేషన్ అధికారులు గత నెలలో బిసిసిఐ కార్యదర్శి జైషాతో సమావేశం అయ్యారు. అలాగే బిసిసిఐ కూడా గతంలో అసోసియేట్ నేషన్స్‌కు సహాయం చేసింది. కరోనా సమయంలో అఫ్గానిస్తాన్, డెహ్రాడూన్, గ్రేటర్ నోయిడాలో శిక్షణ సదుపాయలను వాడుకున్నాయి.

## ఉమెన్ ప్రీమియర్‌లో లాస్ట్ బెర్త్ కోసం ముంబాయి, ఆర్సీబీ ఫైట్



### నేటి మ్యాచ్‌లో తేలనున్న ఫైనల్‌కు చేరే జట్టు!

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** మహిళా ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ముగింపు దశకు చేరుకుంది. మార్చి 15న జరిగే మ్యాచ్‌లో నెగ్గిన జట్టు ఫైనల్‌లో ఢిల్లీతో తలపడనుండగా, ఓడిన టీమ్ టోర్నీ నుండి నిష్క్రమిస్తుంది. నెగ్గిన జట్లు మార్చి 17న ఢిల్లీతో ఫైనల్‌లో తలపడాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 23న ప్రారంభమైన టోర్నీలో లీగ్ మ్యాచ్‌లు ముగిశాయి. ఆఖరు లీగ్ మ్యాచ్‌లో గుజరాత్‌పై ఢిల్లీ 7 వికెట్ల ఘన విజయం సాధించింది. దీంతో ఐదు జట్లతో ఆరంభమైన టోర్నీలో మూడు జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించగా, రెండు టీమ్‌లు ఇంటిబాట పట్టాయి. ఈ టోర్నమెంట్‌లో 8 మ్యాచ్‌ల్లో అత్యధికంగా 6 విజయాలు సాధించిన ఢిల్లీ క్యాపిటల్స్ నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్లింది. కాగా ఢిల్లీ వరుసగా రెండో సీజన్‌లోనూ ఫైనల్‌కు చేరడం విశేషం. ఇక పాయింట్ల టేబుల్‌లో వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచిన ముంబాయి ఇండియన్స్ (5 విజయాలు), రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు (4 విజయాలు) ఎనిమినేటర్ మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. అయితే రెండోసారి టైటిల్ నెగ్గి గిఫెండింగ్ ఛాంపియన్ హోదాను నిలబెట్టుకోవాలని ముంబాయి ఆశిస్తుండగా, ఎలాగైనా తొలిసారి కప్పును చేజిక్కించుకోవాలని ఢిల్లీ, బెంగుళూరు జట్లు పట్టుదలతో ఉన్నాయి. కాగా, ఇప్పటికే ఫైనల్ చేరిన ఢిల్లీ జట్టు టైటిల్‌కు ఒక్క అడుగు దూరంలో ఉండగా, ముంబాయి, బెంగుళూరు రెండు మ్యాచ్‌ల్లో తప్పక నెగ్గాల్సి ఉంది. కాగా ఈ టోర్నమెంట్‌లో పేవల ప్రదర్శన కనపర్చిన యూపీ వారియర్స్ (3 విజయాలు), గుజరాత్ జెయింట్స్ (2 విజయాలు) లీగ్ దశలోనే ఇంటిబాట పట్టాయి. ఇక ప్రస్తుత ఎడిషన్‌లో అత్యధిక పరుగుల జాబితాలో ఢిల్లీ కెప్టెన్ మెగ్ లానింగ్ టాప్‌లో ఉంది. లీగ్‌లో 8 మ్యాచ్‌లు ఆడిన లానింగ్ 308 పరుగులు చేసింది. ఈ జాబితాలో వరుసగా ఆల్ రౌండర్ దీప్తి శర్మ 295 పరుగులు, బెత్ మూనీ 285 పరుగులు, షఫాలీ వర్మ 265 పరుగులు, స్మృతి మంధాన 259 పరుగులతో టాప్ 5లో ఉన్నారు. మరోపక్క బౌలింగ్‌లో మారిజాన్ కాప్ 11 వికెట్లతో అగ్రస్థానంలో ఉంది.

## రంజీల్లో ముంబైదే టైటిల్


### నెరవేరిన ఎనిమిదేళ్ల కల




**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రంజీల్లో తిరుగులేని ముంబై మరోసారి చాంపియన్‌గా అవతరించింది. ఐదు రోజుల పాటు ఉత్కంఠ రేపిన రంజీ ఫైనల్లో ముంబై రఫ్ఫాడించింది. హోరాహోరీగా జరిగిన ఫైనల్లో 169 పరుగుల తేడాతో విదర్భను మట్టి కరిపించి 8 ఏండ్ల తర్వాత టైటిల్‌ను కైవసం చేసుకుంది. అక్షయ్ వద్కార్ 102 పరుగులతో సెంచరీ చేసి పోరాడినా తనుష్ కొటియాన్ దెబ్బతో విదర్భను కుప్పకూల్చాడు. దాంతో ముంబై ఖాతాలో 42వ రంజీ టైటిల్ వచ్చి చేరింది. సొంత ప్రేక్షకుల సమక్షంలో ముంబై సారథి అజింక్యా రహానే టైటిల్ అందుకున్నాడు. సెంచరీ హీరో ముషీర్ ఖాన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకోగా, తనుష్ కొటియాన్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుపొందాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఓపెనర్ పృథ్వీ షా 44 పరుగులు, శార్దూల్ ఠాకూర్ 75 పరుగుల హాఫ్ సెంచరీతో 224 రన్స్ కొట్టిన ముంబైని బౌలర్లు ఆదుకున్నారు. విదర్భను 105 పరుగులకే ఆలౌట్ చేసి అధిక్యం అందించారు. ఆ తర్వాత ముషీర్ ఖ్యాన్ 136 పరుగులు, శ్రేయస్ అయ్యర్ 95 పరుగులు, రహానే 73 పరుగుల అద్భుత పోరాటంతో విదర్భకు భారీ లక్ష్యాన్ని నిర్ధేశించింది. అనంతరం విదర్భ బ్యాటర్లు కూడా మేమేమీ తక్కువ కాదన్నట్లు దంచి కొట్టారు. ఓపెనర్లు అథర్వ తైడే 32 పరుగులు, ధ్రువ్ శోరే 28 పరుగులతో శుభారంభం ఇచ్చారు. నాలుగో రోజు అసమాన పోరాటంతో 5 వికెట్ల నష్టానికి రన్స్ చేసింది. ముంబైకి చెమటలు పట్టించిన బరోడా బ్యాటర్లు ఐదో రోజు నిలబడలేకపోయారు. అక్షయ్ వద్కర్ 102 పరులతో సెంచరీ చేయగా, హర్ష్ దుబే 65 పరుగులతో చెరేగినా, తర్వాత వచ్చిన వాళ్లు విఫలమయ్యారు. తనుష్ కొతియన్ దెబ్బకు విదర్భ 368 పరుగులకే కుప్పకూలింది. దాంతో 169 పరుగుల తేడాతో గెలపొందిన ముంబై ఎనిమిదేళ్ల తర్వాత చాంపియన్‌గా అవతరించింది.

## 7 నిమిషాల్లో ఉద్యోగాలు ఫట్!

**వాషింగ్టన్, మార్చి 14:** టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. గతేడాది ఆర్థిక మాంద్యం భయాలతో వేలాది మందిని తొలగించిన సంస్థలు, ఇప్పుడు కృత్రిమ మేధని అందిపుచ్చుకునేందుకు మళ్లీలేఆఫ్‌లు మొదలు పెట్టాయి. తాజాగా టెక్ దిగ్గజం ఐబిఎం తమ సంస్థలో కొంత మందికి ఉద్వాసన పలికింది. మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ డిపిజన్లలో లేఆఫ్‌లు ప్రకటించింది. అయితే కేవలం ఏడు నిమిషాల సమావేశంలో ఈ తొలగింపులపై ప్రకటన రావడంతో ఉద్యోగులు షాక్‌కు గురయ్యారు. ఐబిఎం చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ జనాథన్ అదాషేక్ ఇటీవల సమావేశం నిర్వహించి, మార్కెటింగ్, కమ్యూనికేషన్ విభాగాల్లో లేఆఫ్‌లు చేస్తున్నామని ప్రకటించినట్లు కంపెనీకి చెందిన విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఎంతమందిని తొలగిం చారన్న దానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. దీనిపై ఐబిఎం ఇంకా అధికారిక ప్రకటన ఇవ్వలేదు. కాగా రానున్న యేళ్లలో చాలా ఉద్యోగాల స్థానంలో కృత్రిమ మేధను భర్తీ చేయాలని నిర్ణయించుకున్నట్లు గతేడాది కంపెనీ సిఇఒ అరవింద్ కృష్ణ వెల్ల డించిన విషయం విదితమే. ఇందుకోసం కొత్త నియామకాలను నిలిపివేయనున్నట్లు తెలిపారు. 'రానున్న ఐదేళ్లలో కంపెనీలో దాదాపు 30 శాతం ఉద్యోగుల స్థానంలో ఏఐని తీసుకురానున్నాం. ఇందుకోసం మానవ వనరుల వంటి విభాగాల్లో నియామకాలను తగ్గించడం లేదా నిలిపివేయ డం చేస్తాం' అని ఆయన ప్రకటించారు. ఐబిఎం ఇప్పటికే గతేడాది పలు విభాగాల్లో వేలాది మందిని తొలగించింది. ఐబిఎం సహా పలు ప్రముఖ కంపెనీల్లో ఈ యేడాది కూడా లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. 2024లో ఇప్పటివరకు 200లకుపైగా సంస్థలు దాదాపు 50వేల ఉద్యోగాల కోతలు ప్రకటించినట్లు లేఆఫ్స్‌డాట్‌పై వెబ్‌సైట్ ద్వారా తెలుస్తోంది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, మార్చి 14:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం లాభాల్లో ముగి సాయి. వరుస నష్టాలు ఎదుర్కొం టున్న స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు కూడా రాణించాయి. అదానీ గ్రూప్ స్టాక్స్ కూడా గురువారం లాభపడ్డాయి. అదానీ ఎనర్జీ 10 శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 10శాతం, అదానీ టోటల్ గ్యాస్ 11 శాతం చొప్పున లాభపడ్డాయి. ఉదయం సెన్సెక్స్ 72,570.10 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై చివరికి 335.39 పాయింట్ల లాభంతో 73,097.28 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 148.95 పాయింట్లు పెరిగి 22,146.65 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 192 పాయింట్లు నష్టపోయింది. ఈ సమయంలో నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 930 పాయింట్లు పెరిగింది. ఇదే క్రమంలో స్మాల్‌క్యాప్ సూచి 493 పాయింట్ల వృద్ధిని నమోదు చేసింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.82గా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, ఇన్ఫోసిస్, భారతీఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంత ర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ 84.63 డాలర్ల వద్ద నిలవగా, బంగారం ఔన్స్ ధర 2,174 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. గోపాల్ స్నాక్స్ గురువారం 13శాతం డిస్కౌంట్‌తో ఎక్ఛేంజీల్లో లిస్టయ్యింది. ఇష్యూ ధర రూ.401 కాగా, రూ.351 వద్ద ఎన్ఎస్ఇలో, రూ.350 వద్ద బిఎస్ఇ లో లిస్టయ్యింది. తర్వాత కాస్త పుంజు కుని 365 రూపాయల వద్ద ముగిసిం ది. రూ.652 కోట్లు సమీకరించేందుకు ఐపిఒకు రాగా, 9.02 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది.

## శ్రీ కర్ణి ఫ్యాబ్‌కామ్ ఐపిఒ ఓకే

**ముంబై, మార్చి 14:** శ్రీ కర్ణి ఫ్యాబ్‌కామ్ ఐపిఒ స్టాక్ మార్కెట్లో అద్భుతమైన లిస్టింగ్‌ను నమోదు చేసింది. కంపెనీ 14.53 శాతం ప్రీమియం రేటుకు జాబితా చేయబడి ఇన్వెస్టర్లను సంతోషంలోకి నెట్టేసింది. ఎన్ఎస్ఇల ఎస్ఎంఇ కేటగిరీలో ఒక్కో షేరు ధర రూ.260 వద్ద జాబితా చేయబడింది. దీంతో సంస్థ షేరు 5శాతం పెరిగింది. మొత్తానికి కంపెనీ ఐపిఒపై బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు తొలిరోజు 20శాతానికిపైగా లాభాన్ని అందుకున్నారు. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ మార్చి 6 నుంచి మార్చి 13 వరకు తెరిచి ఉంది. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ప్రైస్‌బ్యాండ్ ధరను రూ.220 -రూ.227గా నిర్ణ యించిన విషయం విదితమే. ఇదే క్రమంలో లాట్ పరిమాణాన్ని 600 షేర్లుగా నిర్ణయించింది. ఎవరైనా ఇన్వెస్టర్ కనీస పెట్టుబడిగా రూ.1,36,200 ఇన్వెస్ట్ చేశారు. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.42.49 కోట్లను సమీకరించింది. ఇందుకోసం 18.72 లక్షల కోట్ల ఈక్విటీ షేర్లను జారీచేసింది.







Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.